ANDHRA JYOTI, Vijayawada. Regd, No, 375 ★★★ Telephone : 1343

చందారేట్లు

	సింగిల్ కాపీ	రోజువారీ
	రు. పై.	రు. పై.
సంవత్సరానికి	28 00	31 00
ఆరు మాసాలకు	14 00	15.50
మూడు మాసాలకు	7 00	7 90
ఒక మాసానికి	2 40	2.65

మేనేజర్, ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

శ్రీ అంబికా బ్రాండ్ శ్రేష్ఠమైన భూవేబిల్ కాఫీపౌడరునే వాడండి. పోస్టు నం 715
శ్రీ అంబికా కాఫీ & జనరల్ స్టోర్సు
గవర్నరుపేట బీసెంటురోడ్డు, విజయవాడ 2

సంపుటి 2 :: సంచిక 280 | విజయవాడ, ఏప్రిల్ 15, 1962 ఆదివారం | 8 పేజీలు :: 13 నయాపైసలు

రాష్ట్రపతి పదవికి రాధాకృష్ణన్ నామినేషన్ పత్రాల దాఖలు

శ్రీ నెహ్రూ, దేబర్, సంజీవరెడ్డి ప్రభృతులచే ఆయన పేరు ప్రతిపాదన

ప్రతిపాదకులలో మరి కొందరు ప్రముఖులు: మురార్జీ, కామరాజ్, బి.సి.రాయ్, థానుపిళ్లై

న్యూఢిల్లీ, ఏప్రిల్ 14—

ఇండియన్ యూనియన్ ప్రెసిడెంట్ పదవికి డాక్టర్ రాధాకృష్ణన్ నామినేషన్ పత్రాలను నేడు దాఖలు చేశారు

డాక్టర్ రాధాకృష్ణన్‌కు చెందిన నామినేషన్ పత్రాలలో మొదటిదానిని శ్రీ యు. ఎన్. ఢేబర్ ప్రెసిడెన్షియల్ ఎన్నికల అధికారి శ్రీ ఎం. ఎన్. కౌల్ ముందు దాఖలు చేశారు.

మొదటి నామినేషన్ పత్రంలో రాష్ట్రపతి పదవికి డాక్టర్ రాధాకృష్ణన్ పేరును శ్రీ దేబర్ ప్రతిపాదించగా శ్రీ హరేకృష్ణ మెహతాబ్ బలపరిచారు.

మిగిలిన ఏడు పత్రాలలోని ఒకదానిలో శ్రీ రాధాకృష్ణన్ పేరును ప్రధాని నెహ్రూ ప్రతిపాదించగా కేంద్ర మంత్రి మహమ్మద్ ఇబ్రహీం బలపరచారు.

మిగిలిన ఆరు పత్రాలలో డాక్టర్ రాధాకృష్ణన్ అభ్యర్థిత్వం ప్రతిపాదకుల బలపరచిన వర్గ వివరాలు: కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సీలం సంజీవరెడ్డి, ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సి. బి. గుప్తా; కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ మురార్జీ దేశాయ్, రవాణా కమ్యూనికేషన్ మంత్రి శ్రీ జగ్ జీవన్‌రామ్; మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్, పంజాబ్ మంత్రి సర్దార్ దర్బారా సింగ్; పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి డాక్టర్ బి. సి. రాయ్, రాజస్థాన్ ముఖ్యమంత్రి శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా; కేరళ ముఖ్యమంత్రి శ్రీ పట్టం థాను పిళ్లై, శ్రీ ఎ. ఎం. థామస్; శ్రీ ఆర్. శంకర్, మిస్. అళా మైత్రి.

మరొకదానిని శ్రీ ఎస్. కె. పాటిల్ ప్రతిపాదించగా శ్రీ ఆర్. ఎస్. దూగర్ బలపరచారు.

మూడవ దానిని శ్రీ సి. సుబ్రహ్మణ్యం ప్రతిపాదించగా శ్రీ విజయ వర్గీయ బలపరచారు.

అఫ్ఘనిస్తాన్ రాజధాని నగరమైన కాబూల్‌లో గృహనిర్మాణ పథకాల నిర్వహణలో పోల్చడానికి సంబంధించిన ఒప్పందంపై సోవియెట్ యూనియన్ సంతకాలు చేసినట్టు మాస్కో వార్త.

ఉపరాష్ట్రపతి పదవి: జకీర్‌హుస్సేన్ నామినేషన్ పత్రాలు

ఉపరాష్ట్రపతి పదవికి ప్రస్తుతం బీహార్ గవర్నర్‌గా వున్న డాక్టర్ జకీర్‌హుస్సేన్ నామినేషన్ పత్రాలు నేడు రిటర్నింగ్ అధికారి శ్రీ ఎస్. ఏన్. ముఖర్జీకి అందజేయబడ్డాయి.

డాక్టర్ హుస్సేన్ పేరును కేంద్ర హోం మంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి ప్రతిపాదించగా, పార్లమెంటు సభ్యుడు శ్రీజి రాజగోపాలన్ బలపరచారు.

డాక్టర్ జకీర్ హుస్సేన్ తరపున మరి మూడు నామినేషన్ పత్రాలు కూడా దాఖలైనవి.

వీటిలో ఒక దానిని శ్రీ సత్యనారాయణ సిన్హా ప్రతిపాదింతగా డాక్టర్ రామ సుభాగ్ సింగ్ బలపరచారు.

సరిహద్దు సమస్య

ఇండియా శాంతియుత పరిష్కారం కోరడంలేదట

—కొత్త లేఖలో చైనా ప్రభుత్వం ఆరోపణ

పెకింగ్, ఏప్రిల్ 13—

ఇండియా ప్రస్తుత వైఖరి సరిహద్దు సమస్య శాంతియుత పరిష్కారాన్ని పూర్తిగా తిరస్కరించడమేనని ఆరోపిస్తూ ఇండియాకు చైనా కొత్తగా వ్రాసిన లేఖను నేటి రాత్రి ఇక్కడ ప్రకటించారు.

కిందటి డిసెంబరు నుంచి భారత, చైనా ప్రభుత్వాల మధ్య జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాలను చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రకటించింది వాటిలో సరిహద్దు వివాదం గురించి, ఇండియా, టిబెట్‌ల మధ్య వాణిజ్యం, తదితర సంబంధాలపై కొత్త ఒప్పందాన్ని కుదుర్చుకొనడానికి సంబంధించిన ప్రతిపాదనల గురించి ఉభయ దేశాల మధ్య జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాలు కలవు.

చైనా విదేశాంగ మంత్రిత్వశాఖ సమాచార విభాగం ప్రతినిధి ఒకరు ప్రకటన చేస్తూ: ఇక్కడ మూడు వారాలుగా సమావేశమౌతున్న నేషనల్ పీపుల్స్ కాంగ్రెసులో పాల్గొంటున్న డిప్యూటీలకు చైనా - భారత సంబంధాలకు సంబంధించిన అధికార పత్రాలు ఎవీ పంపకం చేయబడలేదని తెలియజేశారు

ఆ ప్రకటనలో ఇంక ఇలా వున్నది:

"వివాదాస్పదమైన సరిహద్దు ప్రాంతం నుంచి చైనా సేనలను ఉపసంహరించుకోవాలని కోరుతూ మార్చి 13 వ తేదీన చైనాకు ఇండియా ఒక లేఖ వ్రాసింది, ఈ లేఖకు చైనా మార్చి 22 వ తేదీన సమాధానం వ్రాసింది.

"భారత ప్రభుత్వం అట్టి వైఖరిని అవలంబించడం అంటే రాయబారాలను పూర్తిగా తిరస్కరించడమే నని తన సమాధానంలో చైనా గట్టిగా పేర్కొన్నది. అంతే కాకుండా ఇండియా ఇప్పటి వైఖరి యథాతథ పరిస్థితి పరిరక్షణకు వ్యతిరేకమని, అందుచేత అది సరిహద్దు సమస్య శాంతియుత పరిష్కారాన్నే పూర్తిగా తిరస్కరించడమని కూడా ఆ సమాధానంలో పెకింగ్ తెలియజేసింది.

"జూన్‌తో గడువు పూర్తికానున్న 1954 ఒప్పందం స్థానే వాణిజ్యానికి, ఇతర సంబంధాలకు సంబంధించిన కొత్త ఒప్పందాన్ని కుదుర్చుకొనే నిమిత్తం చర్చలను ప్రతిపాదించింది చైనా పొరపాటు తీసుకొన్నది.

"అట్టి ఒప్పందాన్ని కుదుర్చుకొనడానికి ఉద్దేశించిన ప్రతిపాదనలను సరిహద్దు సమస్యతో ముడిపెట్టనక్కరలేదు

"ఇండియా తన సమాధానాలలో ఈ రెండు సమస్యలకు ముడిపెట్టింది చైనా మైత్రిపూర్వకమైన ప్రతిపాదనను ఇండియా తిరస్కరించింది

"చైనా మ్యాపులలో చూపబడిన ఉభయ దేశాలమధ్య సరిహద్దులకు చారిత్రక, వాస్తవిక ఆధారాలు కలవని చైనా నిరూపించింది

"భారతీయులు తమ వైఖరిని సమర్థించుకొనడానికి గతంలో చైనాపై బ్రిటిష్ దురాక్రమణను ప్రతిబింబించే భోగట్టాను ఉపయోగించారు.

"1961 నుంచి భారత సైనిక దళాలు చైనా భూభాగంలోకి చొచ్చుకొని పోయాయి అవి కొన్ని గస్తీకేంద్రాలనుకూడా నెలకొల్పాయి.

"అంతేకాదు. భారత విమానాలు చైనీస్ సరిహద్దు గస్తీ దళాలు నియమింపబడిన ప్రదేశాలపై మా సేనలు వున్న దరిదాపులలోనే బుద్ధిపూర్వకంగా గూఢచారి యాత్రలను, కవ్వింపు పర్యటనలను జరిపాయి"

చైనా విదేశ వ్యవహారాల మంత్రిత్వశాఖ నేడు ఎన్నెండు లేఖలను విడుదల చేసింది.

వాటిలో భారత విమానాలు చైనా గగన పరిధి అతిక్రమణలకు, భారత సేనలు చైనా భూ భాగాన్ని ఆక్రమించడాని, చైనీస్ విమానాలు భారత గగన పరిధి అతిక్రమణకు సంబంధించిన ఆరోపణలపై ఇండియాతో జరిపిన ఉత్తర ప్రత్యుత్తరాలు కలవు

భారత విమానాలు తరచుగా చైనా గగన పరిధిని అతిక్రమించేవని, అయితే చైనాపై కల్పించిన చర్యలనుగాని, ఉద్రిక్తతను పెంచడానికిగాని అవి ముందుగా సిద్ధీయించుకున్న కార్యక్రమం ప్రకారం జరపబడినవని భావించడంలో తప్పులేదని ఒక లేఖలో పేర్కొన బడింది.

టిబెట్‌లోకి భారత గస్తీదళాలు చొచ్చుకొని వచ్చినందుకు మరొక లేఖ నిరసన ప్రకటించింది. ఆ సంఘటనలు నిజంగా చైనా భూభాగాన్ని ఆక్రమించడానికి జరిగిన ప్రయత్నాలేనని ఆ లేఖ ఆరోపించింది

భారత విమానం ఒకటి కొయ్యపెట్టెలను ఇతర వస్తువులను చైనాకు చెందిన సింకియాంగ్ ఉయిగర్ ప్రాంతంలో వున్న ఒక చైనా గస్తీ కేంద్రంపై పడవేసినట్టు మరొక లేఖ ఆరోపించింది.

భారత విమానం ఒకటి చైనా గస్తీ కేంద్రంపై అదే భారత గస్తీ కేంద్రమని వైమానికుడు పొరపాటున భావించడం వలన వస్తువులను పడవేసినట్టు ఇండియా లేఖ స్పష్టం చేసింది.

భారత భీష్మాచార్యుడు మోక్షగుండం విశ్వేశ్వరయ్యగారి అస్తమయం

ప్రపంచ ప్రఖ్యాతిచెందిన ఇంజనీరు, రాజనీతిజ్ఞుడు, పరిపాలనా దక్షుడు, దేశభక్తుడు

ఆయన అస్తమయం దేశానికి తీరని లోటు రాజాజీ, గవర్నర్ గిరి ప్రభృతుల సంతాప ప్రకటనలు

బెంగుళూరు, ఏప్రిల్ 14—

ప్రపంచ ప్రఖ్యాతి చెందిన ఇంజనీరు, రాజనీతిజ్ఞుడు, శతవృద్ధులు డాక్టర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య నేటి వుదయం 6-15 గంటలకు ఇక్కడ తమ స్వగృహంలో పరమపదించారు

గత సెప్టెంబర్ నెలలో శ్రీ విశ్వేశ్వరయ్యగారి ఏర్పరచడాన్ని గురించి ఆలోచించవలసిన రయ్యకు నూరు సంవత్సరాలు నిండినవి అవసరంలేదు. మైసూరు పరిపాలనా నిర్వహణలో చేసిన సంవత్సర కాలంగా ఆయన అనారోగ్యంతో బాధపడ్డారు. తెరుపు, మరుపుగా నడవడానికి సామర్థ్యమే ఆయనకు మాత్రమే ఆయనకు స్మృతి విభ్రాంతి. ఇకముందు కూడా ఆ మహనీయుని జ్ఞాపక చిహ్నంగా ఈ సామర్థ్యం కాపాడబడగలదని ఆశిద్దాము."

సూరూరు ఇరవై రోజులనుంచి శ్రీ విశ్వేశ్వరయ్య చాలా నీరసంగా వుంటూ నేటి వుదయం ప్రశాంతంగా కిన్ను మూశారు.

శ్రీ విశ్వేశ్వరయ్య చాలాకాలం క్రితమే స్వర్గస్తులైవుండేవారని, కాని ఆయనలోని ఆత్మ శక్తి ఇంతవరకు ఆయన గూడె పని చేసేటట్టు చేయగలిగినదని ఆయనకు చికిత్స చేసిన డాక్టర్ పేర్కొన్నారు.

శ్రీ విశ్వేశ్వరయ్యగారి భార్య ఇటివరకే గతించింది. శ్రీ విశ్వేశ్వరయ్య మరణ సమయంలో ఆయన మేనల్లుడు శ్రీ కృష్ణమూర్తి ఆయన చెంత వున్నారు.

ఇక్కడికి 36 మైళ్ళదూరంలో నుంచి హిర్‌కు సమీపంలో తన జన్మస్థలమైన ముడెసెహళ్ళిలో తనకు అంత్యక్రియలు జరగాలన్నది శ్రీ విశ్వేశ్వరయ్యగారి తుది కోరిక. ఆ ప్రకారం అంత్యక్రియలు ఆయన భౌతిక దేహాన్ని నేటి మధ్యాహ్నం 3-30 గంటలకు అగ్రహారానికి తీసుకు వెళతారు

శ్రీ విశ్వేశ్వరయ్య మరణవార్త తెలియగానే వివిధ రంగాలకు చెందిన వందలాది ప్రముఖులు ఆయనను తుదిసారి దర్శించే నిమిత్తం రాసాగారు.

శ్రీ విశ్వేశ్వరయ్య మరణవార్త తెలియగానే ముందుగా మైసూరు మాజీ దివాన్ శ్రీ ఎన్. మాధవరావు, జనరల్ కరియప్ప, రాష్ట్రమంత్రులు నగరంలో వున్న పార్లమెంటు సభ్యులు, శాసన సభ్యులు ఆయన గృహానికి వచ్చారు.

ప్రస్తుతం మైసూరులో వున్న ముఖ్యమంత్రి శ్రీ కంఠికి, గవర్నర్‌కు ఈ విషాద వార్త తెలియ జేయబడింది.

శ్రీ విశ్వేశ్వరయ్యగారి మృతికి సంతాపసూచకంగా విధాన సౌధ, హైకోర్టు తదితర ప్రభుత్వ భవనాలపై పతాకాలు సగానికి దించబడినవి.

ఇక్కడ గమనించవలసిన విషయం ఏమంటే శ్రీ విశ్వేశ్వరయ్యగారి తండ్రి మరణించిన రోజుకూడా ఇదే.

శ్రీ విశ్వేశ్వరయ్యగారి తండ్రి అబ్బిగాన్ని నిర్వహించే నిమిత్తం నేటి ఉదయం విశ్వేశ్వరయ్యగారింటికి పురోహితులు వచ్చారు వారు విశ్వేశ్వరయ్యగారి అంత్యక్రియలకు ఏర్పాట్లు చేయవలసి వచ్చింది.

శ్రీ ఎమ్. విశ్వేశ్వరయ్య

రాజాజీ సంతాపం

మద్రాసు, ఏప్రిల్ 14—డాక్టర్ విశ్వేశ్వరయ్య మృతికి సంతాపం వెలిబుచ్చుతూ శ్రీ సి రాజగోపాలాచారి ఇలా అన్నారు.

"ఆయన దేశంలోని ప్రఖ్యాత పురుషులలో ఒకడు. మైసూరు ప్రజలంతా ఆయనను ఆపారంగా గౌరవించి ప్రేమించేవారు. నిజాయితీ నైర్మల్యం మూర్తీభవించిన ఆయన తన జీవితమంతా దేశసేవకే వినియోగించారు.

భారతదేశమంతా ఒకటేనన్న విశాల దృక్పథంగల శ్రీ విశ్వేశ్వరయ్య పూర్తి జీవితకాలం నిర్విరామంగా సేవచేసిన తర్వాత అస్తమించారు. ఆయన మరణంతో నేను మరొక మిత్రుని కోల్పోయాను.

శ్రీ విశ్వేశ్వరయ్యకు స్మృతి చిహ్నాలు

శ్రీ గిరి జోహార్లు

తిరువేంద్రం, ఏప్రిల్ 14—డాక్టర్ విశ్వేశ్వరయ్య మరణవార్త విని తాను చాలా విచారించానని తెలుపుతూ కేరళ గవర్నర్ శ్రీ వి. వి గిరి మైసూరు ముఖ్యమంత్రి శ్రీ ఎస్. ఆర్. కంఠి కొక టెలిగ్రాం పంపారు.

శ్రీ విశ్వేశ్వరయ్య ఇండియా రూపురేఖలనుతీర్చి దిద్దడానికి పథకాలు రచించిన మహాశిల్పి అని శ్రీ గిరి ఈ టెలిగ్రాంలో పేర్కొన్నారు.

మద్రాసు మంత్రి జోహార్లు

మద్రాసు ఏప్రిల్ 14-దక్షిణ భారతంలో పారిశ్రామికాభివృద్ధికి శ్రీ విశ్వేశ్వరయ్యగారే పునాదులు నాటారని, ఆయన సూచించిన మహత్తర కార్యక్రమాన్ని నిర్వహించడమే ఆయనకు మనం జోహార్లర్పించడం కాగలదని మద్రాసు పరిశ్రమల మంత్రి శ్రీ ఆర్. వెంకట్రామన్ అన్నారు.

అఖిలభారత ఉత్పత్తిదారుల సంస్థ జోహార్లు

బొంబాయిలోని అఖిల భారత ఉత్పత్తిదారుల సంస్థ తరపున దాని అధ్యక్షుడు డాక్టర్ విశ్వేశ్వరయ్యగారి మేనల్లుని కొక టెలిగ్రాం పంపుతూ ఈ సంస్థ సంస్థాపకులైన శ్రీ విశ్వేశ్వరయ్యగారి మృతికి తామంతా విచారిస్తున్నట్టు తెలిపారు.

శ్రీ సచార్ విచారం

హైదరాబాద్, ఏప్రిల్ 14 — ప్రముఖ ఇంజనీరు, రాజనీతిజ్ఞుడు, సామర్థ్యం గల పరిపాలకుడు అయిన శ్రీ విశ్వేశ్వరయ్య జీవితం ఇప్పటి తరంలో వారికి వలెనే భావి తరాల వారిలోకూడా ఉత్తేజాన్ని కలిగించగలదని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ భీమసేన్ సచార్ పేర్కొన్నారు.

(జీవిత విశేషాలు 6 వ పేజీలో)

గ్వాటిమాలా ప్రెసిడెంట్ లూయిస్, సోమోజా తన దేశంలో స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను అణచివేస్తున్నట్టు ఆరోపిస్తూ వెనిజులన్ నేషనల్ అసెంబ్లీ తీర్మానించిందని కారకాస్ వార్త

తాజావార్త

లిస్బన్, ఏప్రిల్ 14— గోవా, దయ్యూ, డామన్‌లలోని పోర్చుగీసు సివిలియన్ మిలిటరీ సిబ్బందిని లిస్బన్‌కు తరలించే విషయమై ఇండియా, పోర్చుగల్‌ల మధ్య జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాలను జాతీయ సమాచార శాఖ సెక్రటేరియట్ నేడు పత్రికలకు విడుదలచేసింది. మే రెండవ తేదీన ఈసిబ్బంది బొంబాయి నుంచి పోర్చుగల్‌కు బయలుదేరడానికి అంగీకారం కుదిరినట్టు కూడా దానిలో వున్నది.

జనరల్ ఎన్నికల ఫలితాల పరిశీలన

నెహ్రూ గృహంలో రెండు గంటలపాటు కాంగ్రెసు వర్కింగ్ కమిటీ సమావేశం

తిరుగుబాటుదారులపై ఆరోపణలను దర్యాప్తు చేయడానికి ఉపసంఘం నియామకం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 14—

కాంగ్రెసు వర్కింగ్ కమిటి నేడిక్కడ సమావేశమై ఇటీవల ఎన్నికల ఫలితాలను సమీక్షించింది

అధికార కాంగ్రెస్ అభ్యర్థులకు వ్యతిరేకంగా పనిచేసిన తిరుగుబాటు కాంగ్రెస్‌వాదులపై వచ్చిన ఆరోపణలను పరిశీలించే నిమిత్తం ఏడుగురు సభ్యులతో కూడిన ఒక సంఘాన్ని కార్యవర్గం ఏర్పాటు చేసింది

కాంగ్రెస్ వర్కింగ్ కమిటి నేడు రెండు గంటలపాటు సమావేశం జరిపింది. ఇండియన్ యూనియన్ ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్ పదవులకు కాంగ్రెస్ అభ్యర్థులుగా డాక్టర్ రాధాకృష్ణన్, డాక్టర్ జకీర్ హుస్సేన్‌లు పోటీ చేయడానికి వర్కింగ్ కమిటి ఆమోదించింది.

మొదట అనుకున్న ప్రకారం వర్కింగ్ కమిటి నేటి మధ్యాహ్నం, రేపు ఉదయం సమావేశమవడానికి కమిటి తర్చులో ప్రధాని నెహ్రూ మార్పు పొందినారు

"జర్మనీ శాంతి సంధిని కుదుర్చు కోవాలి" - మాక్మిలన్‌కు క్రుశ్చెవ్ సందేశం

అంతర్జాతీయ విశ్వాసాన్ని నెలకొల్పడానికి అది అత్యవసరమని రష్యా ప్రధాని ఉద్ఘాటన

అణ్వస్త్ర నిరాయుధీకరణ వంటి ప్రధాన సమస్యల పరిష్కారమౌతాయని బ్రిటిష్ ప్రధానికి సమాధానం

లండన్, ఏప్రిల్ 14—

జర్మనీ శాంతి సంధిని కుదుర్చుకొని, పశ్చిమ బెర్లిన్‌లో "ఆక్రమణ ప్రభుత్వా"న్ని రద్దు చేయాలన్న తన విజ్ఞప్తిని పునరుద్ఘాటిస్తూ బ్రిటిష్ ప్రధానికి శ్రీ నికితా క్రుశ్చెవ్ ఒక సందేశం పంపినట్టు మాస్కో రేడియో నేటి రాత్రి ప్రకటించింది

శ్రీ మాక్మిలన్ లేఖకు సమాధానంగా సమస్యకూడా దానితోపాటే పరిష్కారం పంపిన సందేశం సారా శాన్ని ఈ రేడియో ప్రసారం చేసింది.

శ్రీ మాక్మిలన్ కిందటి మంగళవారం నాడు వ్రాసిన రెండు వేరాల లేఖలో అణ్వస్త్ర పరీక్షల నిషేధం అంతర్జాతీయ పర్యవేక్షణ ప్రతిపాదనను పరిశీలించవలసిందిగా సోవియెట్ నాయకుని కోరారు.

సోవియెట్ నాయకుడు తన సమాధానంలో ఇలా అన్నారు:

"వాతావరణంలో మరికొన్ని అణ్వస్త్ర పరీక్షలు నిర్వహించడానికి బ్రిటన్, అమెరికాలే నిశ్చయించాయి.

"శ్రీ మాక్మిలన్, ప్రెసిడెంట్ కెనెడీల ప్రకటనల ఉద్దేశం అణ్వస్త్ర పరీక్షల నిషేధంపై ఒప్పందం కుదుర్చుకొనడం కాదు,

"పెక్కు సమస్యలపై ఒప్పందానికి రావడానికి విశ్వాసం అత్యంత ప్రధానం. అట్టి విశ్వాసాన్ని ప్రతిష్ఠించ వలెనంటే జర్మనీ శాంతి సంధిని కుదుర్చుకొని, పశ్చిమ బెర్లిన్‌లో "ఆక్రమణ ప్రభుత్వా"న్ని రద్దు చేయడం అత్యంతావశ్యకం.

"అంతర్జాతీయ పర్యవేక్షణ సాకుతో సోవియెట్ భూ భాగంపై గూఢచారి కేంద్రాలను స్థాపించడానికి ఉత్తర అట్లాంటిక్ రక్షణకూటం గూఢచారి దళానికి అనుమతించే అణ్వస్త్ర పరీక్షల నిషేధం ఒప్పందంపై సంతకం పెట్టజాలదు

"కచ్చితమైన అంతర్జాతీయ పర్యవేక్షణతో సమగ్రమైన, సంపూర్ణమైన నిరాయుధీకరణపై ఒప్పందం కుదుర్చుకొనడానికి నేను సంసిద్ధమే

"అలా జరిగితే అణ్వస్త్రపరీక్షల నిషేధం అణ్వస్త్ర పరీక్షలు నిషేధం చర్చలు నిరుపయోగం చేయబడవని ప్రెసిడెంట్ టిటో హెచ్చరిక

బెల్‌గ్రేడ్, ఏప్రిల్ 14— అణ్వస్త్ర పరీక్షల నిషేధంపై తుది ఒప్పందం కుదుర్చుకొనడానికి జరుగుతున్న ప్రయత్నాలను నిష్ప్రయోజనం చేయరాదని ప్రెసిడెంట్ టిటో నిన్న రాత్రి హెచ్చరించారు

ప్రమాదకరమైన ఏర్పడిన విభేదాల కారణంగా ఈ కృషి విఫలంకాకుండా చూడాలని ఆయన కోరారు.

నేటి శాస్త్రీయ విజ్ఞాన స్థాయిని బట్టి చూస్తే ఈ వివాదం పరిష్కారం చాల సులభమని ఆయన అన్నారు.

నిరాయుధీకరణ ప్రధాన సమస్యలు పరిష్కారమౌతాయని బ్రిటిష్ ప్రధానికి సమాధానం

లండన్, ఏప్రిల్ 14—

బెర్మనీ శాంతి సంధిని కుదుర్చుకొని, పశ్చిమ బెర్లిన్‌లో "ఆక్రమణ ప్రభుత్వా"న్ని రద్దు చేయాలన్న తన విజ్ఞప్తిని పునరుద్ఘాటిస్తూ బ్రిటిష్ ప్రధానికి శ్రీ నికితా క్రుశ్చెవ్ ఒక సందేశం పంపినట్టు మాస్కో రేడియో నేటి రాత్రి ప్రకటించింది

శ్రీ మాక్మిలన్ లేఖకు సమాధానంగా సమస్యకూడా దానితోపాటే పరిష్కారం పంపిన సందేశం సారా శాన్ని ఈ రేడియో ప్రసారం చేసింది.

శ్రీ మాక్మిలన్ కిందటి మంగళవారం నాడు వ్రాసిన రెండు వేరాల లేఖలో అణ్వస్త్ర పరీక్షల నిషేధం అంతర్జాతీయ పర్యవేక్షణ ప్రతిపాదనను పరిశీలించవలసిందిగా సోవియెట్ నాయకుని కోరారు.

సోవియెట్ నాయకుడు తన సమాధానంలో ఇలా అన్నారు:

"వాతావరణంలో మరికొన్ని అణ్వస్త్ర పరీక్షలు నిర్వహించడానికి బ్రిటన్, అమెరికాలే నిశ్చయించాయి.

"శ్రీ మాక్మిలన్, ప్రెసిడెంట్ కెనెడీల ప్రకటనల ఉద్దేశం అణ్వస్త్ర పరీక్షల నిషేధంపై ఒప్పందం కుదుర్చుకొనడం కాదు,

"పెక్కు సమస్యలపై ఒప్పందానికి రావడానికి విశ్వాసం అత్యంత ప్రధానం. అట్టి విశ్వాసాన్ని ప్రతిష్ఠించ వలెనంటే జర్మనీ శాంతి సంధిని కుదుర్చుకొని, పశ్చిమ బెర్లిన్‌లో "ఆక్రమణ ప్రభుత్వా"న్ని రద్దు చేయడం అత్యంతావశ్యకం.

"అంతర్జాతీయ పర్యవేక్షణ సాకుతో సోవియెట్ భూ భాగంపై గూఢచారి కేంద్రాలను స్థాపించడానికి ఉత్తర అట్లాంటిక్ రక్షణకూటం గూఢచారి దళానికి అనుమతించే అణ్వస్త్ర పరీక్షల నిషేధం ఒప్పందంపై సంతకం పెట్టజాలదు

"కచ్చితమైన అంతర్జాతీయ పర్యవేక్షణతో సమగ్రమైన, సంపూర్ణమైన నిరాయుధీకరణపై ఒప్పందం కుదుర్చుకొనడానికి నేను సంసిద్ధమే

"తన భూభాగంపై పశ్చిమ పరిశీలకులు కాలు పెట్టడానికి సోవియెట్ యూనియన్ అంగీకరించే ముందు అంతర్జాతీయ విశ్వాసంతో కూడిన వాతావరణం నెలకొనవలసి వుంది.

"ఇట్టి వాతావరణం జర్మనీ శాంతిసంధిపై సంతకంచేసి, విదేశ స్థావరాల నుంచి, విదేశ ప్రాంతాల నుంచి తమ సేనలను ఉపసంహరించుకొనడానికి పశ్చిమ రాజ్యాలు అంగీకరించినప్పుడే సుసాధ్యమౌతుంది.

"సోవియెట్ ప్రతిపాదనలను బ్రిటిష్ ప్రభుత్వం ఆమోదించగలదని నేను విశ్వసించాలను. పశ్చిమ రాజ్యాల విధానాలను ప్రస్తుతం నిర్ణయిస్తున్న వర్గాల విజ్ఞతతో నాకు నమ్మకం లేకపోవడమే దానికి కారణం.

"ఇలా చెప్పడమంటే సంపూర్ణమైన సమగ్రమైన నిరాయుధీకరణ సాధనకై సాగిస్తున్న పోరాటాన్ని మనము విరమించాలని అనడం కాదు అది ఎన్నటికీ కాదు. దాని కోసం మనము పోరాటాన్ని సాగించవలసిందే.

"అణ్వస్త్ర పరీక్షలపై ఆంగ్లో - అమెరికన్ నిర్ణయాన్ని అమలు పరచిన పక్షంలో తన అణ్వస్త్రాల పాటవ పరీక్షలను సోవియెట్ యూనియన్ సాగించక తప్పదు భవిష్యత్తులో భూగర్భంలోగాని, వాతావరణంలోగాని, రోదసీలోగాని, నీటిలోగాని అమెరికా, లేదా బ్రిటిష్ పరీక్షలు నిర్వహించబడితే, తన పరీక్షలను సోవియెట్ యూనియన్ కొనసాగించవలసిన పరిస్థితి ఏర్పడుతుంది."

అణ్వస్త్ర పరీక్షల నిషేధం చర్చలు

నిరాయుధీకరణ ప్రధాన సమస్యలు పరిష్కారమౌతాయని బ్రిటిష్ ప్రధానికి సమాధానం

లండన్, ఏప్రిల్ 14—

జర్మనీ శాంతి సంధిని కుదుర్చుకొని, పశ్చిమ బెర్లిన్‌లో "ఆక్రమణ ప్రభుత్వా"న్ని రద్దు చేయాలన్న తన విజ్ఞప్తిని పునరుద్ఘాటిస్తూ బ్రిటిష్ ప్రధానికి శ్రీ నికితా క్రుశ్చెవ్ ఒక సందేశం పంపినట్టు మాస్కో రేడియో నేటి రాత్రి ప్రకటించింది

శ్రీ మాక్మిలన్ లేఖకు సమాధానంగా సమస్యకూడా దానితోపాటే పరిష్కారం పంపిన సందేశం సారా శాన్ని ఈ రేడియో ప్రసారం చేసింది.

శ్రీ మాక్మిలన్ కిందటి మంగళవారం నాడు వ్రాసిన రెండు వేరాల లేఖలో అణ్వస్త్ర పరీక్షల నిషేధం అంతర్జాతీయ పర్యవేక్షణ ప్రతిపాదనను పరిశీలించవలసిందిగా సోవియెట్ నాయకుని కోరారు.

సోవియెట్ నాయకుడు తన సమాధానంలో ఇలా అన్నారు:

"వాతావరణంలో మరికొన్ని అణ్వస్త్ర పరీక్షలు నిర్వహించడానికి బ్రిటన్, అమెరికాలే నిశ్చయించాయి.

"శ్రీ మాక్మిలన్, ప్రెసిడెంట్ కెనెడీల ప్రకటనల ఉద్దేశం అణ్వస్త్ర పరీక్షల నిషేధంపై ఒప్పందం కుదుర్చుకొనడం కాదు,

"పెక్కు సమస్యలపై ఒప్పందానికి రావడానికి విశ్వాసం అత్యంత ప్రధానం. అట్టి విశ్వాసాన్ని ప్రతిష్ఠించ వలెనంటే జర్మనీ శాంతి సంధిని కుదుర్చుకొని, పశ్చిమ బెర్లిన్‌లో "ఆక్రమణ ప్రభుత్వా"న్ని రద్దు చేయడం అత్యంతావశ్యకం.

"అంతర్జాతీయ పర్యవేక్షణ సాకుతో సోవియెట్ భూ భాగంపై గూఢచారి కేంద్రాలను స్థాపించడానికి ఉత్తర అట్లాంటిక్ రక్షణకూటం గూఢచారి దళానికి అనుమతించే అణ్వస్త్ర పరీక్షల నిషేధం ఒప్పందంపై సంతకం పెట్టజాలదు

"కచ్చితమైన అంతర్జాతీయ పర్యవేక్షణతో సమగ్రమైన, సంపూర్ణమైన నిరాయుధీకరణపై ఒప్పందం కుదుర్చుకొనడానికి నేను సంసిద్ధమే

"తన భూభాగంపై పశ్చిమ పరిశీలకులు కాలు పెట్టడానికి సోవియెట్ యూనియన్ అంగీకరించే ముందు అంతర్జాతీయ విశ్వాసంతో కూడిన వాతావరణం నెలకొనవలసి వుంది.

"ఇట్టి వాతావరణం జర్మనీ శాంతిసంధిపై సంతకంచేసి, విదేశ స్థావరాల నుంచి, విదేశ ప్రాంతాల నుంచి తమ సేనలను ఉపసంహరించుకొనడానికి పశ్చిమ రాజ్యాలు అంగీకరించినప్పుడే సుసాధ్యమౌతుంది.

"సోవియెట్ ప్రతిపాదనలను బ్రిటిష్ ప్రభుత్వం ఆమోదించగలదని నేను విశ్వసించాలను. పశ్చిమ రాజ్యాల విధానాలను ప్రస్తుతం నిర్ణయిస్తున్న వర్గాల విజ్ఞతతో నాకు నమ్మకం లేకపోవడమే దానికి కారణం.

"ఇలా చెప్పడమంటే సంపూర్ణమైన సమగ్రమైన నిరాయుధీకరణ సాధనకై సాగిస్తున్న పోరాటాన్ని మనము విరమించాలని అనడం కాదు అది ఎన్నటికీ కాదు. దాని కోసం మనము పోరాటాన్ని సాగించవలసిందే.

"అణ్వస్త్ర పరీక్షలపై ఆంగ్లో - అమెరికన్ నిర్ణయాన్ని అమలు పరచిన పక్షంలో తన అణ్వస్త్రాల పాటవ పరీక్షలను సోవియెట్ యూనియన్ సాగించక తప్పదు భవిష్యత్తులో భూగర్భంలోగాని, వాతావరణంలోగాని, రోదసీలోగాని, నీటిలోగాని అమెరికా, లేదా బ్రిటిష్ పరీక్షలు నిర్వహించబడితే,

1962 ఏప్రిల్ 15 ఆదివారం
శ్రీ శుభకృతునామ సంవత్సర
చైత్ర శుద్ధ ఏకాదశి
ఏకాదశి : రా॥ 9 5
మఖ : రా॥ 8-0
వర్జ్యం. ఉ॥ 6-26 నుంచి 8-14 వరకు

1962 ఏప్రిల్ 16 సోమవారం
శ్రీ శుభకృతునామ సంవత్సర
చైత్ర శుద్ధ ద్వాదశి
ద్వాదశి : రా॥ 11-43
పుష్య : రా॥ 11-8
శేషవర్జ్యం : ఉ॥ 6-51 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసో మా జ్యోతిర్గమయ"

యుగకర్త

గణితశాస్త్ర పరిభాషలో "రాజా రామ మోహన్ రాయ్ + ఈశ్వరచంద్ర విద్యాసాగర్ + బంకించంద్ర ఛటర్జీ = కందుకూరి వీరేశలింగం." వేదాంత పరిభాషలో ఆ ముగ్గురి అంశలలో ఒక కొంత చొప్పున వచ్చి చేరగా అవతరించిన మహనీయుడు శ్రీ వీరేశలింగం. సాంఘిక శాస్త్ర పరిభాషలో ఆ ముగ్గురు వేర్వేరు కాలాలలో నడిపిన మూడు మహోద్యమాలను ఒంటిచేతిపై తన జీవిత కాలంలో నిర్వహించిన మహాపురుషుడు శ్రీ వీరేశలింగం.

రాజా రామమోహన్‌రాయ్ వలె శ్రీ వీరేశలింగం మత సంస్కర్త. ఆయనను ఈయన గురుదేవునిగా భావించారు; ఆయన మతబోధనలను ప్రచారం చేశారు. కేవలం ఆయన బోధనలను ప్రచారం చేయడమే కాదు; వాటి ప్రకారం జీవించారు.

ఏకేశ్వరోపాసన, విగ్రహారాధన ఖండన—ఇవి రాజా రామమోహన్‌రాయ్ మతబోధనలలో రెండు ప్రధానాంశాలు. ఏకేశ్వరోపాసన పట్ల అంత వ్యతిరేకత రాదు గాని, విగ్రహారాధనను ఖండిస్తే మాత్రం వెర్రివానిగా ఎవరినైనా—ఎప్పుడైనా — హిందూసంఘం జమకట్టడం కద్దు; వెర్రివానిపై వలె నాలుగురాళ్ళు విసరడం కూడా కద్దు. ఈ రాళ్ళు వేమనపై వలె, రాజా రామమోహన్ రాయ్‌పై వలె, శ్రీ వీరేశలింగంపై కూడా ఎన్నో పడినవి. తనపై సమకాలిక హిందూ సంఘం విసిరిన రాళ్ళనే యేరి, వీరేశలింగంగారు నిరాకారుడైన ఏకేశ్వరుని ఉపాసనకై రాజమహేంద్రవరంలోని ప్రార్థనామందిరాన్ని నిర్మించినారనడం ఏదో ఒక అలంకారమైనా అత్యుక్తి మాత్రం కాదు.

సంఘ సంస్కరణరంగంలో ఈశ్వరచంద్ర విద్యాసాగర్‌ను మార్గదర్శకునిగా శ్రీ వీరేశలింగం చేసుకొన్నారు. ఆయన వలె ఈయన కూడా బాల్య వివాహాలను వ్యతిరేకించారు, వృద్ధ వివాహాలను నిరసించారు, కన్యాశుల్కాన్ని ఖండించారు, వరకట్నాలను వ్యతిరేకించారు, వితంతు వివాహాలను ప్రోత్సహించారు. ఇన్ని రూపాలు ధరించిన ఈ మహోద్యమానికి ప్రాతిపదిక,—స్త్రీని పురుషుడు కేవలం మొక్క బానిసగా, ఒక విలాస వస్తువుగా భావించడం మానవతకే మచ్చ కాగలదన్న సూత్రం ఈ సూత్రాన్ని ప్రచారం చేయడంలో వీరేశలింగంగారు ఎన్ని కష్టాలు పడవలసివచ్చిందో, ఎన్ని త్యాగాలు చేయవలసివచ్చిందో లెక్కలేదు

వితంతు వివాహాల మాట అటుండగా, స్త్రీలకు విద్య చెప్పించడం దోషం కాదన్న విషయాన్ని నచ్చజెప్పడానికే ఆయన నిరంతర ప్రచారాన్ని చేయవలసివచ్చింది. చదవడం, వ్రాయడం నేర్చుకొన్నంతనే స్త్రీలు విటులకు ప్రేమ లేఖలను వ్రాయడం ప్రారంభిస్తారని, అందువల్ల భారతనారి శీలానికే ప్రమాదం రాగలదని చెప్పడం కంటె హేయమైన విషయం లేదని వీరేశలింగంగారు పదే పదే హెచ్చరించవలసి వచ్చిందని విని ఈ తరంవారు ఆశ్చర్య పడవచ్చు. ఈ ఆశ్చర్య భావమే నాటికి, నేటికి మధ్య—వీరేశలింగంగారి పుణ్యమా అని—మన సంఘం సాధించిన పురోగతికి ఒక తిరుగులేని తార్కాణం.

శ్రీ బంకించంద్ర ఛటర్జీ రచనలతో వీరేశలింగంగారికి పరిచయ మున్నట్టు తోచదు; ఒకవేళ కొంత పరిచయ మున్నా, వాటి ప్రభావం ఈయనపై కానరాదు. వారివి విరుద్ధ ప్రవృత్తులు కావడమే ఇందుకు కారణం కావచ్చు. బంకించంద్ర ఛటర్జీ ఉత్తమ దేశభక్తుడు, గొప్ప జాతీయవాది. కాని, ఆయన కోరింది పూర్వ సాంఘిక వ్యవస్థ పునరుద్ధరణ కాని, దాని పునర్నిర్మాణం కాదు అందువల్ల సాంఘిక విషయాలలో ఆయన మొత్తంపై "కన్సర్వేటివ్".

ఈ కారణం వల్లనో, మరొకదానివల్లనో బంకించంద్ర ఛటర్జీ ప్రభావం వీరేశలింగంగారిపై లేకపోయినా, ఆధునిక వంగ సాహిత్యం శ్రీ ఛటర్జీతో ప్రారంభమైనట్టు, ఆధునికాంధ్ర సాహిత్యం వీరేశలింగంగారితోనే ప్రారంభమైంది. ఆయన రచనలలోని భావపటిమ, శిల్ప చాతుర్యం ఈయన గ్రంథాలలో లేకపోవచ్చు. అయితే, ఆయన కేవలం రచయిత; ఈయన తన రచనాకౌశల్యాన్ని ఒక మహోద్యమ నిర్వహణకు వజ్రాయుధంగా వినియోగించుకొన్న సంఘ నాయకుడు.

ఏ దృష్టినుంచి చూచినా, అపూర్వమైన వ్యక్తి శ్రీ వీరేశలింగం; అద్భుతమైనది ఆయన కృషి. ఆధునిక యుగం యూరప్‌లో రోజర్ బేకన్‌తో ప్రారంభం కాగా, భారతదేశంలో రాజా రామ మోహన్ రాయ్‌తో ప్రారంభం కాగా, ఆంధ్ర దేశంలో వీరేశలింగంగారితో ప్రారంభమైంది.

ఈ యుగకర్త ఋణాన్ని తీర్చుకొనడానికి మనం ఏమి చేస్తున్నాము? దాదాపు ఏమీ లేదనే చెప్పాలి. ఈ నాడు కనీసం ఆయన రచనలన్నీ అచ్చులోనైనా లేవు. హితకారిణీ సమాజంవారు కొంత కాలం క్రితం వాటిని పూర్తిగా పునర్ముద్రించిన సంగతి మాకు తెలుసు. అయితే, పదేళ్ళనాటి గోదావరి వరదలలో వాటి ప్రతులు తడిసి, చెడిపోయాయి. తర్వాత తిరిగి వాటిని ప్రచురించడం (మాకు తెలిసినంత వరకు) జరగలేదు.

వీరేశలింగంగారు స్థాపించిన సంస్థలలో వితంతు శరణాలయం, హైస్కూలు నిర్వహణ మొత్తంపై సవ్యంగానే జరుగుతున్నట్టు వింటున్నాము. పోతే, హితకారిణీ సమాజం వీరేశలింగంగారి జీవిత లక్ష్యాలను ప్రచారం చేయడానికి కొంతవరకు కృషిచేస్తున్నా, తగినంత ఆర్థిక స్తోమత లేనందువల్లనే కావచ్చు, చేయవలసినంతగా చేయలేకపోతున్నది. వీరేశలింగంగారి సమాధిని అశ్రద్ధ చేస్తున్నారని మేము వింటున్నది ఎంతవరకు నిజమో చెప్పలేము. ఏమైనా, వీరేశలింగంగారు జన్మించిన గృహం నేడు ఒక అద్దె యిల్లు కావడం, దానిలో ఒకవైపు చిన్నటి షాపుకు స్థావరం కావడం: ఇది అత్యంత శోచనీయమైన విషయం. ప్రస్తుతం ఈ గృహం ఎవరి అధీనంలో కలదో మాకు తెలియదు. ఎవరి అధీనంలో నున్నా, దాన్ని ఆంధ్రప్రభుత్వం ఖరీదుచేయాలి; ఒక జాతీయ కేంద్రంగా, ఒక యాత్రా స్థలంగా దాన్ని మార్చాలి. శ్రీ వీరేశలింగం 114 వ జన్మదినోత్సవాన్ని ఘనంగా జరిపించడానికి ఈ సంవత్సరమే ప్రప్రథమంగా శ్రద్ధ వహించిన రాష్ట్రప్రభుత్వం ఈ విషయంలో వెంటనే చర్య గైకొనగలదని ఆశిస్తున్నాము.

ధన్యజీవి

కలమాగిన పండు రాలిపోవడం ఎంత కాలానుగుణం అయినా మనసు నెంతగానో కలతపెట్టక మానదు.

నవభారత నిర్మాణంకోసమే పుట్టినట్టుగా నూరేళ్ళు నిండుదనుకా అందుకే తన యావచ్ఛక్తిని ధారవోసి, నిర్భర సంతృప్తితో నెమ్మదిగా శ్రీ మోక్షగుండం విశ్వేశ్వరయ్య కన్నుమూసినారు.

వైజ్ఞానికంగా, పారిశ్రామికంగా, ఆధునికంగా భారత దేశాన్ని పునరుజ్జీవితం చేయడంలో ఆయన నిర్వహించిన పాత్ర నిరుపమానమైనది; అద్భుతమైనది; అప్రతిమానమైనది.

అలనాటి కలలు నిక్కచ్చల అయినదాకా ఆయన నిదురపోలేదు ఒకవేపు నీరు పారించి నేలను సస్యశ్యామలం చేయగల ప్రణాళికలతో బాటే, విద్యుత్తు నుత్పత్తి చేయించి వెన్నెల విరియించి సన్నుతి కెక్కిన సుల్తాను డాయన

పట్టణ పారిశుధ్యం మొదలు పారిశ్రామికాభివృద్ధి దాకా ఆయన ఆలోచనలకు తావలమైనవి; ఆయన కృషికి కారణభూతమైనవి; ఆయన విజ్ఞాన వినియుక్తికి ఆలంబనమయినవి

మైసూరును ఆధునికంచేసి కలకలలాడించి పుణ్యం కట్టుకొన్న వాడాయన. అట్లే భారత సమగ్ర పారిశ్రామికీకరణకు ప్రాతిపదికవేసి, పథకాలనాలోచించిన భారతరత్నమాయన

తన జీవితాన్ని అంత సార్థకంగా గడపి, తన విజ్ఞానాన్ని అంత అన్వర్థంగా వినియోగించి, తన పరమ ధ్యేయ సాధనకు నిరంతర స్రంతిగా పాటుబడి, అలుపు నెరుగని ఆయన తుదకు సంపూర్ణ విశ్రాంతి నందుకున్నాడు.

ఆయన దివ్య స్మృతి మన నవభారత నిర్మాతల కొక మార్గ దర్శకంగా, ఒక మహోజ్వల ప్రేరకంగా, ఒక మహోత్తమాదర్శంగా పనిచేసి వారిని ముందుకు కొనిపోగలదు.

తన జీవిత చరిత్రలో తన పరమధ్యేయాలుగా ఆయన సూచించిన ఈ క్రింది సూక్తులు తరతరాలు మనకు మననం చేసుకునే మహా వాక్యాలు కాగలవు.

"వ్యక్తి పెరుగనిదే జాతి పెరుగదు."

"శీలంలేని వ్యక్తి ప్రజా విశ్వాసానికి పాత్రుడు కాలేడు."

"విద్య ప్రజా బాహుళ్యానికి విస్తరించనిదే జాతీయాభ్యున్నతి లేదు."

ఈ వాక్యాలను మనసా, కర్మణా, వాచా అనువర్తించిన ఆ ధన్య జన్మునకివే మా జోహారులు. ఆ కీర్తి కాయున కివే మా ప్రణతులు

స్వతంత్రపార్టీ నుంచి గణతంత్ర పరిషత్ అధ్యక్షుని రాజీనామా

కటక్, ఏప్రిల్ 14— గణతంత్ర పరిషత్. స్వతంత్ర పార్టీలో విలీనమవగానే పరిషత్ అధ్యక్షుడు డాక్టర్ రామ్ ప్రసాద్ మిశ్రా ఒరిస్సా స్వతంత్రపార్టీకి రాజీనామా ఇచ్చారు.

శ్రీ మిశ్రా తన రాజీనామా పత్రాన్ని ప్రస్తుతం ఢిల్లీలోవున్న ఒరిస్సా స్వతంత్ర పార్టీ అధ్యక్షుడు శ్రీ ఆర్. ఎన్. సింగ్ దేవ్‌కు నిన్న అందజేశారు.

ఈవేళ...

నవ్యాంధ్ర నిర్మాతకు నివాళి

ఒకొక్కప్పుడు ఒకొక్కజాతి చదిలిబడిపోతుంది జడమై సలిచిన నీటిగుంటలా కల్మష భరితమై పోతుంది.

కొత్త నీరు రాకా, పాతనీరు ఇంకి బురద బురద అయిపోయి నిర్మలంకాకా ఉన్నదశలో ఆ నిస్తబ్దజాతి నీరసించిపోతుంది.

సంప్రదాయసిద్ధమైన ఆచార వ్యవహారాలు ఆత్మవిహీనాలై, కంకాళ మాత్రావశేషాలై ఊపిరాడనీసి పట్టని పుట్టనులవలె ఆ జాతిని ఉక్కిరిబిక్కిరి చేసివేస్తాయి.

సాహిత్యం, కళలూ, సంస్కృతి అంతకు ముందెంత విడిగి విప్పారినా, ఆ తర్వాత నవ నవోన్మేషం కాక గిడసబారడంతో కుక్క మూతి పిందెలు తప్పా మరొక్కటి కొత్తదనం కానరాదు.

అలాంటి దశలో ఆ పాత నీటిని కడిగి, కాస్త కొత్త నీరు పారించవలసిన అవసరం ఏర్పడుతుంది.

ఆ పనికి దొరకొన్నవారే యుగపురుషులవుతారు.

★

అలాంటి యుగపురుషుడే కందుకూరి వీరేశలింగం.

అప్పుడప్పుడే కాస్తముందు తల సూపుతున్న నూతన జీవనచైతన్యాన్ని ముకుద్రాడు పట్టి బయటకి లాగుకొనివచ్చినవాడాయన.

అర్థంలేని ఆనాచారాలు ఆచారాలపేర మనుషులను తినివేస్తున్న కాలంలో తెనుగునాడున ముందుకు బడి, సాంఘిక సంస్కార బోద్యమాన్ని నువిశాల ప్రాతిపదికపై నడిపిన జగజెట్టి వీరేశలింగం.

ముక్కుమీద గ్రుద్దినట్టు సూటిగా పాతపాడు అలవాట్లను వెక్కిరించి విదిచిపెట్టక దావుదెచ్చుకోనీసిన సత్తువంతుడాయన.

వితంతు వివాహాలు అవసరమనో, అవి శాస్త్రీయమైనవనో అనడం వేరు.

అవి స్వయ గానేసి, చేయించి ఆనాటి సంప్రదాయ ప్రియుల ఆగ్రహానికి గురికావడం వేరు

ఆయన ఆ విషయంలో ఆచరణకు, సిద్ధాంతాలకు భేదంలేదని నిరూపించినాడు. అన్న దొకటీ. చేసిన దొకటీ కాకుండా త్రికరణశుద్ధిగా ఆయన తెనుగునాడును పునీతంచేసి పుష్పితం చేయడానికి పూనుకున్నాడు.

★

మరి అలా ఒక వేపునుండి బీడులో మొలిచిన కలుపు మొక్కలను పెరికి వైచి, కల్లా కపా నరికి చదును చేయడంతోనే ఆగిపోతే లాభం లేదుకదా.

వెనువెంటనే కొత్త మొలకలకు అంకురార్పణం చేసినాడు. వివిధ దళాలతో సంస్కృతి శతపత్రం వికసించేలా కొత్త నీరు పెట్టినాడు.

పాశ్చాత్య సభ్యతా మారుతం వీస్తున్న సమయమది. అందలి మంచిని రెండు చేతులా పరిగ్రహించినాడు.

రకరకాల సాహిత్య ప్రక్రియలతో ఆంధ్రిని సర్వాంగ సుందరం చేసేందుకు కంకణం కట్టుకున్నాడు.

★

ఆయన ఒక వ్యక్తి కాదు. ఉద్యమం. కాబట్టే నవలలు, నాటకాలు, ప్రహసనాలు, కవి జీవితాలు, కిమ్మని కథలు, సులభ వ్యాకరణాలు, ఆత్మ కథలు, ఒక పేమిటి సవ్యలక్ష సాహిత్య ప్రక్రియల కాయన శ్రీకారం చుట్టినాడు.

ఒక చేతిమీదుగా సహస్ర బాహునివలె ఆయన నిర్వర్తించిన కార్యక్రమాలను పరిశీలిస్తే ఎన్ని నిలువురెత్తు మనిషిరా ఈయన అని మనం ఆశ్చర్యకితులమై పోతాము.

అన్ని రూపాలలో అలా విశ్వరూపుడై విహరించగల పాటవం ఊరకే వచ్చేది కాదు. ఎంత సంకల్పబలం, ఎంత కార్యవాదిత్వం, ఎంత సత్త్వ సంపన్నత, ఎంత చిత్తశుద్ధి ఉంటేనోగాని అలాంటి వైవిధ్యం, అందులో పరాకాష్ఠ నందుకునే ప్రజ్ఞాప్రాభవం అలా ప్రత్యక్షం కాదు.

★

అందునా అన్నిటా మేలి బంతి దిద్దవలసిన ఆయన ఎంతగా జాగరూకత వహించాలి: ఎన్నెన్ని మౌలిక పరిశోధనలు చెయ్యాలి? ఎంతెంత లేని ఆటంకాల నెదుర్కొనాలి?

అందుకనే ఆయన ఎదురించువారెక్కువైన కొలది ఇంకింత పెరిగి పెద్దవాడైనాడు. ఇంకింత పట్టుదలతో కార్య సాధన చేశాడు.

ఊరకే ఏవో కొన్ని అంధవిశ్వాసాలను వెక్కిరిస్తే, వేళాకోళంచేస్తే అందులోనే అన్నీ అయిపోవు. కాబట్టే. ఆయన ఒక వేపు పాతనడుం విరగదన్నుతూ, కొత్త నారు నాటుతూ వచ్చాడు.

★

అంత జవసత్త్వ సంపన్నుడు గనుకనే ఏడు ఏనుగుల బలంతో అంతపని సాధించాడు. ఉవ్వెత్తున తన్ను తన పనులను రివ్వున ఎత్తుకొని ఏటిలో పడవేసేంతి ఉద్ధతితో వీచిన పెనుగాలిని నిరోధించి ప్రతిఘటించి పై చేయి తనదే అగునట్లు చేసుకున్నాడు

వేసట అన్నదెరుగక అహోరాత్రులు అమేయ ప్రజ్ఞావంతుడై, అనవరత కర్మవీరుడై, ఆపార్క్రియాకాండను అవలీలగా పట్టించినాడు

★

మన జాతీయ వికసనోద్యమాని కాయన తలమానికం. మన సాహిత్య పునరుజ్జీవనాని కాయన పెట్టినది భిక్ష. మన సంస్కరణ ప్రవాహాని కాయన తలిపెర.

ఆ నవ్యాంధ్ర పితామహుని మన మారాధించడం కేవలం మాటలతో కాదు. మన కిప్పుడు మిగిలి పొగలు గ్రక్కుతూ, సెగలు చిమ్ముతున్న విపరీత మూఢ విశ్వాసాల నేయింతదూరం రొలగించుకో గలిగిన ఆయన స్మృతికి మనం న్యాయం చేకూర్చినవారమవుతాము.

మన సంస్కృతీ వికాసానికి, సాహిత్య వైవిధ్యానికి ఏ మాత్రం నిత్యనూతన ప్రక్రియలలో, ప్రయోగాలతో మనం కృషి చేసినా ఆయన దివ్యస్మృతికి మనం అర్హులమవుతాము.

తిరిగీ జాతి ఊబిలో దిగిపోతున్నదేమో అనే అనుమానం, భయం కలుగుతున్న సమయమిది. ఆయన మాటలను, చేతలను మనమీనాడు మనసారా మరొకమారు తలచుకొని, ఈనాటికి తగినట్టు వాటికి తిరిగి జీవం పోయగలిగితే, వానితో మన జాతిని జడప్రాయంకాని రీతిగా సజీవం చేసుకోగలిగితే అదే ఆయన సంస్మృతికి మనలను అర్హులను చేస్తుంది.

—విశ్వం.

"పేదరికం నిర్మూలనమే ప్రభుత్వం ధ్యేయం"

ప్రణాళికల విజయానికి ప్రజలు తోడ్పడాలని శ్రీ బ్రహ్మానందరెడ్డి విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" విలేకరి) నర్సరావుపేట, ఏప్రిల్ 14—

"మూడవ ప్రణాళిక విజయవంతం కావడానికి ప్రజలు పన్నులు చెల్లించడానికి సంతోషంగా ముందుకు రావాలి. ప్రజా సహకారంతో దేశంలో పేదరికాన్ని, నిరక్షరాస్యతనూ నిర్మూలించడమే కాంగ్రెసు ప్రభుత్వ ధ్యేయం" అని తమకు నర్సరావుపేటలో జరిపిన సన్మాన సభలో ప్రసంగిస్తూ ఆర్థిక మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఉద్ఘాటించారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మంత్రులు శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి, శ్రీ యార్లగడ్డ శివరామప్రసాద్, శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య, శ్రీ యం. ఆర్. అప్పారావుగార్లకు ఈనెల 12 వ తేదీ సాయంత్రం నర్సరావుపేట పురపాలక సంఘంవారు పౌరసన్మానం జరిపారు.

స్థానిక మున్సిపల్ హయ్యర్ సెకండరీ స్కూలు ఆవరణలో జరిగిన ఈ సన్మాన సభకు శాసనసభ్యులు శ్రీ చావలమడుగు రామయ్యచౌదరిగారు అధ్యక్షత వహించారు. మంత్రులకు పురపాలక సంఘం తరపున అధ్యక్ష, ఉపాధ్యక్షులు శ్రీ యం.వి.ఆర్.కె. కొండలరావు, శ్రీ తుమ్మల రామకోటయ్య గారలు మెమొరాండములు సమర్పించారు.

అందులో పట్టణం ఎదుర్కొంటున్న నీటి కరువును వివరించి తాత్కాలిక నీటి సరఫరాను ఏర్పాటుచేసి, టాంకర్‌ల ద్వారా నీటిని సరఫరా చేయవలసిందని, అందుకు అయ్యేఖర్చు ప్రభుత్వమే భరించాలని, స్థానిక ప్రభుత్వ వైద్యశాలను అభివృద్ధి చేయాలని, పశువైద్య కళాశాలను స్థాపించాలనికోరారు

తాలూకా కాంగ్రెసు, మండల కాంగ్రెసు, పట్టణ టాక్స్‌పేయర్స్ అసోసియేషన్‌ల పక్షాన సన్మాన పత్రాలు సమర్పించబడినవి

ఆర్థికమంత్రి శ్రీ కె. బ్రహ్మానంద రెడ్డి గారు ప్రసంగిస్తూ ఇటీవల జరిగిన ఎన్నికలను ప్రస్తావించి ప్రజలు ఈ సారి కూడా కాంగ్రెసునే గెలిపించారని, ప్రతిపక్షాల దుష్ప్రచారానికి, డబ్బుకు లొంగక రాజకీయ పరిజ్ఞానంతో తిరిగి నెహ్రూ నాయకత్వాన్ని ఎన్నుకున్నారని, కాంగ్రెసువారిలో బక్కతనముంటే 250 స్థానాలు వచ్చివుండేవని, ప్రజాసేవ చేసేవారినే ప్రజలు గెలిపించడం భాయమని అన్నాడు.

భారతదేశంలో ప్రజాస్వామిక వ్యవస్థను గురించి మాట్లాడుతూ శ్రీ బ్రహ్మానందరెడ్డి ఇలా అన్నారు: "మన చుట్టూ వున్న దేశాలలో ప్రజాస్వామ్యం పతనమై సైనిక ప్రభుత్వాలు ఏర్పడుతున్నాయి. ప్రజాస్వామ్యాన్ని అమలు జరపని చోట్ల దుష్ఫలితాలు కలుగుతున్నాయన్నారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు:

"రాష్ట్ర రాజకీయాలలో శ్రీ సంజీవరెడ్డి గారు ప్రవేశించడం వలన భారత దేశంలో మన రాష్ట్రం గౌరవస్థానాన్ని చేపట్టడానికి వీలు కలిగింది. మన ముఖ్య మంత్రి నిజాయితీగల ప్రభుత్వాన్ని ప్రజలకు అందించగలనని వాగ్దానం చేశారు. అంతేకాదు. అభివృద్ధిని సాధించగలిగిన ప్రభుత్వం కావాలని ప్రజలు కోరుతున్నారు ప్రజలు మన మీద వుంచిన విశ్వాసానికి అణుగుణంగా కృషి చేస్తాననికూడా శ్రీ సంజీవరెడ్డిగారన్నారు.

"మూడవ ప్రణాళిక విజయవంతం కావడానికి ప్రజలు పన్నులు చెల్లించడానికి సిద్ధపడాలి. దేశంలోవున్న పేదరికాన్ని, నిరుద్యోగాన్ని, నిరక్షరాస్యతను పారద్రోలి ప్రజలందరూ సాంఘికంగా గౌరవస్థానాన్ని పొందడానికి మనం కృషి చేయాలి. ప్రజలు ముఖ్యంగా జాతి కులమత విభేదాలు విడనాడి ముందుకు నడవాలి. మన ప్రధాని తన జీవిత కాలంలోనే మన ప్రజల జీవిత స్థాయిని పెంపొందించాలని అహోరాత్రులూ కృషి చేస్తున్నారు. మనం కష్టించి పని చేయడం ద్వారా దేశాభివృద్ధికి తోడ్పడాలి."

మంత్రి శ్రీ శివరామప్రసాద్‌గారు మాట్లాడుతూ సన్మాన పత్రంలో పేర్కొన్న విషయాలను ప్రస్తావించి నర్సరావుపేట పురపాలక సంఘానికి ఎనిమిదివేల రూపాయలు ఆదాయం వస్తుందని అన్నారు.

మంత్రి శ్రీ యం. ఆర్. అప్పారావుగారు ప్రసంగిస్తూ మద్య నిషేధం విజయవంతం కాదనీ, ప్రజల సహకారం సాంఘిక వాతావరణం అవసరమని, మద్యనిషేధం విజయవంతంగా అమలు జరగడానికి తీసుకొనదగు చర్యలను గురించి ప్రభుత్వం పరిశీలిస్తు దని వివరించారు.

శ్రీ అప్పారావుగారు సంజీవరెడ్డి ప్రభుత్వంలో జమీందారులు వున్నారని చేసే విమర్శను ప్రస్తావించి "తాము ప్రభుత్వం నామినేట్ చేస్తే వచ్చినవారం కామని, ప్రజల సేవ చేయడంద్వారా వారి విశ్వాసాన్ని చూరగొని శాసనసభకు ఎన్నికైనామన్న విషయాన్ని విమర్శకులు గుర్తించాలన్నారు.

స్థానిక పరిపాలన శాఖామంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్యగారు మాట్లాడుతూ నర్సరావుపేటలో మంచినీటి ఎద్దడి నివారణకు ప్రభుత్వం సహాయం చేస్తుందని, మంచి నీటి సరఫరా విషయంలో ప్రభుత్వం చర్యలు తీసుకొంటుందని వివరిస్తూ నాగార్జున సాగర్ ద్వారా సరాసరి మన పట్టణాలకు నీటిని సరఫరా చేయడానికి అవసరమైన సాంకేతిక పరిశీలన అవసరమన్నారు.

తమకు జరిపిన సన్మానానికి మంత్రులు కృతజ్ఞత ప్రకటించారు.

కూరగాయల మార్కెట్టుకు ప్రారంభోత్సవం

పురపాలక సంఘం వారు నూతనంగా నిర్మించిన కూరగాయల మార్కెట్టుకు స్థానిక స్వపరిపాలనశాఖ మంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్యగారు ఈ నెల 12 వ తేదీన ప్రారంభోత్సవం చేశారు.

మార్కెట్టువద్ద నిర్మించిన షాపుగదులకు ఆరోగ్య, మద్య నిషేధశాఖ మంత్రులు శ్రీ వై. శివరామప్రసాద్, శ్రీ యం. ఆర్. అప్పారావుగార్లు ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంలో జరిగిన సభకు శ్రీ యం.వి.వి. ఆర్. కె. కొండలరావు (మున్సిపల్ చైర్మన్) అధ్యక్షత వహించారు. మున్సిపల్ కమిషనర్ శ్రీ కె. సత్యనారాయణ స్వాగతం చెప్పారు.

శ్రీ సత్యనారాయణగారు నివేదికను చదువుతూ ఈ మార్కెట్టు నిర్మాణంవలన పురపాలక సంఘానికి ఎనిమిదివేల రూపాయలు ఆదాయం వస్తుందని అన్నారు.

మంత్రి శ్రీ వెంకట్రామయ్యగారు మాట్లాడుతూ శ్రీ బ్రహ్మానందరెడ్డిగారి పేరుతో నిర్మించబడిన ఈ మార్కెట్టుకు ప్రారంభోత్సవం చేయడం తమ భాగ్యమన్నారు.

పట్టణ ప్రజల అవసరాలకు అర్థిక వనరులు దృష్టిలో పెట్టుకొని పురపాలక సంఘంవారు తమ అభివృద్ధి కార్యక్రమాలను రూపొందించుకోవాలన్నారు.

మంత్రులు శ్రీ శివరామప్రసాద్, శ్రీ వెంకట్రామయ్య, శ్రీ అప్పారావుగార్లు తమను ఆహ్వానించి గౌరవించినందుకు కృతజ్ఞత ప్రకటించారు

కమిషనర్ శ్రీ కె. సత్యనారాయణ వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది. కాంగ్రెసు కమిటీ వీరి గౌరవార్థం విందు ఏర్పాటు చేసింది

నేపాల్ పంచాయతీ విధానం-శ్రీ మహేంద్ర సమర్థన

ఖట్మండూ, ఏప్రిల్ 14—

నేపాల్‌లో అమలుజరుగుతున్న పంచాయతీ విధానంలో ఇండియా పట్ల వ్యతిరేక దృక్పథం లేదని రాజు మహేంద్ర నిన్న ప్రకటించారు.

ఇటీవల ఎన్నికైన పంచాయతీల అధ్యక్షుల, ఉపాధ్యక్షుల ప్రమాణస్వీకార సభలో రాజు మహేంద్ర ప్రసంగిస్తూ తమ విధానాన్ని ఎవరు మెచ్చుకున్నారు, ఎవరు మెచ్చుకొనరేదు అన్నవిషయం ప్రధానమైనదికాదని, నేపాల్‌కు సరిపోయే విధానమే దానికి ఉత్తమమైనదని అన్నారు.

ఇండియా నేపాల్‌కు మిత్ర దేశమని ఆయన చెబుతూ ఈ మైత్రిలో సమ్మతం కలిగించే వాతావరణం అవసరమన్నారు

అందరూ సౌభాగ్యంతో వర్ధిల్లవలసినప్పుడు నేపాల్ ఆశయమైనందున నేపాల్ దేశభక్తి పొందినవారికి ఎలాటి అందోళన కలిగింపరాదని రాజు చెప్పారు.

ఇండియా ప్రభుత్వం ఆహ్వానంపై తాను తర్వలో ఢిల్లీ వెళ్ళనున్నట్టు రాజు తెలియజేశారు.

ఇంతకు ముందు అమెరికా పర్యటనతో సరిగించిన ఒక ఫ్రెంచీ ప్రారంభోత్సవం చేసే నిమిత్తం రాజు భరత్‌పూర్ వెళ్ళారు.

భరత్‌పూర్‌లో ఆయన ప్రసంగిస్తూ నేపాల్‌లో రోడ్ల నిర్మాణావశ్యకతను గురించి ప్రస్తావించి లాసారోడ్డు ప్రయోజనం ముందు ముందు తెలియగలదన్నారు.

తర్వాత నేపాల్‌లోని ఇండియా రాయబారి భరత్‌పూర్ నుంచి న్యూఢిల్లీకి బయలుదేరి వెళ్ళారు.

ఇది ఇలా వుండగా ప్రస్తుతం జైలులో వున్న మాజీ నేపాల్ కాంగ్రెస్ మంత్రి శ్రీ శివరాజ్‌పంత్‌ను విడుదలచేసినట్టు అధికార వర్గాలవారు చెబుతున్నారు.

రాజు మహేంద్ర నిన్న తన ప్రజలకు నూతన సంవత్సర సందేశమిస్తూ గతాన్ని విస్మరించి భవిష్యత్తు కోసం కృషించి పని చేయాలని ఉద్బోధించారు.

నేపాల్ తిరుగుబాటుదారుల రేడియో లలోనూ మురికి పేటల నిర్మూలన పథకాలను అమలు జరపాలని తలపెట్ట బడిందని కేంద్ర ఉపముఖ్యమంత్రి శ్రీ ఆర్. కె. టాటర్ ఏప్రిల్ 11 వ తేదీన రాష్ట్రీ అసెంబ్లీలో ప్రకటించారు.

అంతర్జాతీయ ఆర్థిక సహకారం

సమితి సంఘంచే ఉపసంఘం నియామకం

ఐక్యరాజ్యసమితి, ఏప్రిల్ 14— పోవియట్ రష్యా, పాశ్చాత్య రాజ్యాల సిఫారసుల ప్రాతిపదికపై అంతర్జాతీయ ఆర్థిక సహకారం విషయంలో ప్రతిపాదనలను రూపొందించే నిమిత్తం, ఐక్యరాజ్యసమితి ఆర్థిక, సాంఘిక సంఘం 11 మంది సభ్యులుగల ఉపసంఘాన్ని నియమించింది,

ఈ ఉపసంఘం అన్నిదేశాలకు ఆమోదకరమైన రీతిలో ప్రతిపాదనలను రూపొందించి, 1964 సంవత్సరం నాటికి ఆర్థిక, సాంఘిక సంఘానికి సమర్పిస్తుంది.

ఒక క్రిమినల్ కేసులో తాను జారీచేసిన ఉత్తరువును ఉల్లంఘించినందుకు మాజీ పార్లమెంట్ సభ్యుడు రాజామహేంద్ర ప్రతాప్ సింగ్‌కు శిక్ష విధిస్తూ డెహ్రాడూన్ అదనపు జిల్లా మేజిస్ట్రేట్ జారీచేసిన ఉత్తరువు రద్దు చేయాలని కోరుతూ దాఖలు చేయబడిన అప్లికేషన్‌ను తిరస్కరిస్తూ అలహాబాద్ హైకోర్టు ఏప్రిల్ 11 వ తేదీన తీర్పు చెప్పింది.

జనవాక్యం

గుంటూరులో కోర్టుఫీజు స్టాంపుల కొరత

ప్రస్తుతం గుంటూరు జిల్లా కొర్టుకు అనుబంధంగా ఏడు కోర్టులు, మూడు క్రిమినల్ కోర్టులు వున్నవి. వాటికి వారానికి సుమారు 15 వేల రూపాయలు కోర్టుఫీజు స్టాంపులు అర్చివుతున్నవి. అందువల్ల స్టాంపు వెండరుకు సుమారు ఐదువందల రూపాయలు నెలకు కమిషన్ వస్తుంది. ప్రభుత్వం ఇటీవల స్టాంపు వెండరుకు నెలకు 150 రూపాయల కమిషన్ వచ్చేవరకు మాత్రమే స్టాంపులు అమ్మాలని ఆర్డరు జారీచేశారు కాని 150 రూపాయలకు సుమారు ఆరువేల రూపాయల కంటె ఎక్కువ స్టాంపులు రావు. అందువలన మిగతా రెండువేల రూపాయలు స్టాంపులు ఇతర తాలూకాల నుంచి వచ్చినవి కొనుక్కోవలసి వస్తున్నవి.

అదేవిధంగా కాపీ స్టాంపులు సుమారు ఆరు మాసాలపైగా ఇక్కడలేవు. అవికూడా ఇతర తాలూకాల నుంచి వస్తున్నవి. ఇప్పట జిల్లా కోర్టులోవున్న ఇద్దరు స్టాంపు వెండర్లు స్టాంపులను సక్రమంగా కావలసినవి అందించలేక పోతున్నారు.

ప్రభుత్వం తగిన స్టాంపుల

ఆంధ్రజ్యోతి
ఆదివారం-అనుబంధం

శ్రీ వీరేశలింగం-ఆంధ్రజాతిలో భావ విప్లవానికి తొలి వైతాళికుడు

శ్రీ కందుకూరి వీరేశలింగం జయంతిని ఈ మారు ఘనంగా జరపడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శ్రీ ఆవుల సాంబశివ రావుగారు కన్వీనర్‌గా ఒక కమిటీని నియమించింది.

ఆ కమిటీ ఆధ్వర్యంక్రింద 15, 16 తేదీలలో రాజ మహేంద్రవరంలో వీరేశలింగం స్మారక మహాసభలు జరుగ నున్నవి.

ఆ సందర్భాన్ని పురస్కరించుకొని ఈ ప్రత్యేక వ్యాసా లను మే మిక్కడ ప్రచురిస్తున్నాము.

—ఎడిటర్ "ఆంధ్రజ్యోతి".

శ్రీ ఆవుల సాంబశివరావు

వీరేశలింగం పంతులుగారు పుట్టినది 1848 సంవత్సరంలో. ఆయన పెద్దవాడై, కార్యోన్ముఖుడైనది షుమారు 1870 నుంచి ఆనాటి భారతభూమి స్థితి ఎట్టిది? ఆంధ్రభూమి పరిస్థితి ఎలాటిది?

రాజకీయ స్వాతంత్ర్యం లేదు. ఆర్థిక సౌభాగ్యం లేదు. విజ్ఞాన సంపద మరుగు పడినది. భావశబలతాశూన్యం. జాతీయ కాంగ్రెసుకూడా ఇంకా జన్మించని రోజు లవి. ఆచారాలతో, సంప్రదాయాలతో, మూఢ విశ్వాసాలతో ప్రజలు దిగజారిపోయి ఉన్న దినా లవి. చైతన్య రహితమైన స్థితి అది. నిరాశా నిస్పృహలతో జాతి జీవితం స్తబ్ధత చెందివున్నది.

అట్టి సంఘాన్ని కదిలించాలంటే, అట్టి మానవులను ముందుకు కదిలించాలంటే, ఏదో ఒక ఉద్యమం, క్రియారూపం దాల్చిన కృషి మాత్రమే చాలదు. అట్టి కృషికి భావ సంబంధంగా ప్రాతిపదిక వుండాలి. అప్పుడు తా మున్న స్థితి అనర్థదాయకమని ప్రజలు గుర్తించాలి. ఏ విధంగా అది అనర్థ దాయకమో వారు తెలుసుకో గలగాలి. దాని నుంచి బయటబడే విధాన మేమిటో, విము క్తికి శ్రేయో మార్గ మేమిటో వారు విమర్శించుకో గలగాలి. నూతన ఆదర్శాలను ఏర్పరచుకుని, ఆ ఆదర్శ ప్రాప్తికై జీవితాన్ని మలచుకోగల శక్తి ఆత్మ విశ్వాసం వారికి లభించాలి.

దానికి కేవలం పొంగి పొరలే ఆవేశం చాలదు. ఆవేశానికి అడుగున దృఢ విశ్వాసం ఉండాలి, దృఢ నిశ్చయం ఉండాలి ఆ విశ్వాసాన్ని కలిగించగల చైతన్యం భావనాస్ఫూర్తి ఉండాలి. లేకపోతే, ఆ చైతన్యం లోపిస్తే, ఆ భావనాస్ఫూర్తి మృగ్యమైతే, ఏ ఆవేశమూ చిరకాలం నిలబడదు. ఏ ఉద్యమమూ కొనసాగదు. కార్యసాఫల్యం కలుగదు.

అందుచేత స్తబ్ధతలో నుంచి బయట పడడానికి మనుష్యులు కొత్తగా ఆలోచించాలి, పనికిరాని ఆచారాలను, సంప్రదాయాలను తమను నిర్వీర్యులుగా, నిస్తేజులుగా తయారు చేస్తున్న అలవాట్లను త్రోసిపారవేయగల భావ విప్లవం ప్రజలకు కలగాలి. ఆ భావ విప్లవం ఆరంభమైన విమ్మట ప్రజలు కదులుతారు. సంఘం కదులుతుంది. పురోగమనం, నవజీవనం ప్రారంభ మవుతుంది.

అట్టి భావ విప్లవానికి, ఆంధ్రదేశంలో వైతాళిక గీతం ఆలపించినవాడు శ్రీ వీరేశలింగంపంతులు. నవోదయపు ఉషఃకాంతులు ప్రసరించడానికి ముందు, నిద్రాణమై వున్న తెనుగు జాతిని ఆయన తన భావనా తరంగాలతో కదిపి ఊపి, లేపి నిలబెట్టాడు.

ఉపాధ్యాయ వృత్తి

ప్రజలు తమంతట తాముగా ఆలోచించుకోవడంలేదు, ఆశక్తి వారిలో సన్నగిలి పోయినది. ఆశక్తి వారిలో పెరగాలి. విజ్ఞాన భిక్ష చాలి. అందుకు వారిలో విద్య ప్రచారం కావాలి. వారు విద్యావంతులు కావాలి. శ్రీ వీరేశలింగం పంతులు ఉపాధ్యాయ జీవితాన్ని ఎరికోరి వరించాడు. ప్రత్యుద్యోగం, న్యాయవాది వృత్తి అందుబాటులో ఉన్న వాటిని కూడా కాదన్నాడు. ఆజన్మాంతం ఉపాధ్యాయుడుగానే పని చేశాడు.

తాను ఒక్కడే ఉపాధ్యాయుడుగా ఉండడంతో ఆయన తృప్తి చెందలేదు. విద్యాలయాలు స్థాపించాడు. ఉపాధ్యాయులను నియమించాడు. పాఠశాలలకు భవనాలు సర్దించాడు. విద్య అవసరం ప్రజలు తెలుసుకొనేటట్టు చేశాడు.

ఇక్కడ గమనించవలసిన విషయం ఒకటి ఉన్నది. ఆయన ప్రచారం చేసినది, కృషి చేసినది ఆనాటి సంప్రదాయసిద్ధమైన విద్యా విధానం కాదు తాను పంతకావ్యాలతోనే చదువు ప్రారంభించిన కొత్త భాషలను, కొంగ్రొత్త శాస్త్రాలను కూడా విద్యలకు నేర్పితే గాని నూతన తరం పురోగమనాన్ని సాధించలేదని ఆయన తెలుసుకున్నాడు. కనుక అట్టి చదువునే ఆయన ప్రచారం చేశాడు.

అప్పటి వరకూ ఆడ వారికి విద్యా సౌకర్యం లేదు. సంఘంలో సగం మంది నిరక్షరులుగా వున్న వ్యవస్థ అది. ఆ స్థితి మీద ఆయన ఎదురు తిరిగాడు. స్త్రీలకు విద్య కావాలన్నాడు. వారికి పాఠశాలలు ఏర్పరిచాడు.

అయన విద్యా ప్రచారం అంతటితో ఆగిలేదు. పాఠశాలలలోని చదువు చాలదు విద్య విస్తృతం కావాలి. అందుకొరకై గ్రంథాలయాలు ఆయన ప్రారంభించాడు.

పత్రికా ముఖంగా భావ ప్రచారం చేయడం తెలుగు దేశంలో వీరేశలింగం పంతులుగారు మొదలు బెట్టినదే బహుముఖమైన ఆయన కృషి, కెరటాల్లా కెరటాలుగా ప్రసరించిన ఆయన ఆలోచనాపరంపర ప్రజానీకానికి అందజేయడానికి పత్రికలను ఆయన అమోఘంగా ఉపయోగించాడు, పత్రికా ప్రచారం ద్వారా ప్రజాభిప్రాయాన్ని మలచడానికి ప్రయత్నించిన ప్రథమ శ్రేణిలోని వాడు శ్రీ వీరేశలింగం పంతులు.

స్త్రీ జనోద్ధరణ

స్త్రీకి అన్యాయం జరుగుతున్నది అని ఆయన గుర్తించాడు చదువు లేకపోవడంతోనేకాదు సంఘంలో గౌరవం లేకపోవడంతో, జీవితంలో సక్రమమైన అవకాశాలు లేకపోవడంతో, స్త్రీ జీవితం దుర్భర మవుతున్నది. స్త్రీ జీవితం దుర్భరమైతే, సంఘ జీవితం భిన్నంగా ఎలా ఉంటుంది? అందుకని స్త్రీ స్థితిని మార్చుచేయాలి. వారి జీవితాలను విషాదపూరితం చేస్తున్న వితంతుత్వం, వృద్ధ వివాహాలు ఆగిపోవాలి. అనాథలైన అట్టి స్త్రీలకు నూతన జీవితాన్ని, ఆనందాన్ని కలిగించి వారి బ్రతుకులను ఫలవంతం చేయాలి.

వీరేశలింగం పంతులుగారు వితంతు వివాహాల విషయమై సల్పిన కార్యదీక్ష, నెరపిన త్యాగనిరతి, నడపిన ఉద్యమం, చూపిన ధైర్యసాహసాలు జగద్విదితం. దాదాపు నూరేళ్ళ తరువాత, 1962 లో కూర్చుని ఆయన ఏదో కొన్ని వితంతు వివాహాలు జరిపించారని త్రోసిపారవేయడం తేలిక. ఈ నాటికి కూడా వితంతు వివాహం తేలిక కానప్పుడు ఆ రోజులలో ఆ ఉద్యమం సాగించడానికి ఎంతటి దృఢసంకల్పం, ఎంతటి ఆత్మవిశ్వాసం, ఎంతటి భావనా పటిమ అవసరమో ఊహించుకోవచ్చును.

ఆయన బాల్య వివాహాలను ఎదుర్కొన్నాడు. అనాథలకు శరణాలయాలు నిర్మించి వారికి విద్యాబుద్ధులు గరపించాడు. ఇది కేవలం కరుణామయమైన దృష్టియే కాదు. భావి భారతజాతి భవిష్యం ఆయన కళ్ళముందు మసలినది. ఆ ఉజ్వల భవిష్యత్తుకు ఆయన దారులు చూపాడు.

కుల ప్రాబల్యం ఆయన చూచాడు. కుల వైషమ్యం అంతరిస్తేకాని మనుష్యులంతా ఒకటై బ్రతుకలేరని ఆయన గుర్తించాడు. ఆ వైషమ్యం తగ్గడానికి మున్ముందుగా సహపంక్తి భోజనం మంచిమార్గమని ఆయనకు తోచినది. తోచినదే తడవుగా దానిని ఆచరణలో పెట్టడానికి ప్రయత్నించాడు.

మనుష్యులలో ఆత్మవిశ్వాసం పెరగాలి అంటే స్వయంపోషకత్వం, స్వయం పరిపాలన చాలా ఉపకరిస్తుంది. అందుకని స్థానిక పరిపాలనలో వీరేశలింగం పంతులుగారు చాలా శ్రద్ధచూపాడు. రాజకీయ స్వాతంత్ర్యోద్యమంలో ఆయన వేలుబెట్టని మాట వాస్తవమే. ఆనాటి కది ప్రారంభం కాలేదు కూడాను. కాని ఎదురులేని పెత్తనాన్ని చెలాయిస్తున్న ఆనాటి బ్రిటిషు ప్రభుత్వాధినేతలను అవసరమైనప్పుడల్లా ఆయన తీవ్రంగా ప్రతిఘటించాడు, ఎదుర్కొన్నాడు. నిర్మొహమాటంగా విమర్శించాడు.

వీరేశలింగం పంతులుగారు ఆస్తికులు, ఈశ్వరోపాసకులు, అయితే బహువిధంగా వున్న మతాలను, బహుముఖంగా ఉన్న హిందూమత సంప్రదాయాలను, ఆయన అంగీకరించలేదు. ఈశ్వరు డొక్కడే అని ఆయన విశ్వసించి బహుళంగా ప్రచారం చేసినప్పుడక్కడివారు సంఘ సంస్కారాది విషయములలో తమ దేశములకంటె తెలుగు దేశమెక్కువ అభివృద్ధి పొందినదని చెప్పుకొనుచుండగా నేను పలుమాడు పిని యాంధ్ర దేశము యొక్క అభ్యున్నతి కానందించి గర్వపడుచు వచ్చినాడను.

ఆంధ్రుల కర్తవ్యం

ఓ యాంధ్ర మహాజనులారా! పైని చెప్పిన దొక్క రాజమహేంద్రవరము నకే వర్తించునని తలంప బోకుడు. అది రాజమహేంద్రవరమునకెట్లు వర్తించునోయట్లే, యాంధ్రదేశమున కంతకును వర్తించును. తగిన సంరక్షణములేక కోషిల్లియున్న సంస్కార వల్లికను దయా రసామృతధారలో తడిపి నాహాయ్య సంశ్రయ మిచ్చి జూపవలసిన భారము రాజమహేంద్రవరమెట్లో యట్లే యాంధ్రదేశ మంతయు పూనవలయునట ధర్మమయి యున్నది

ఓ యాంధ్రమహాజనులారా! సంఘ సంస్కారాభిలాషులారా! మీరనంత సస్పృహసంధాయకమైన సాంఘిక సంస్కారవల్లరీ పోషణ భారమును వహింపుడు. నేనిప్పుడు తొంటి బహుసత్వములను గోలుపోయి పేదపడిన వాడనయి దేశమాతృ సేవనమున కనర్హుడనయిన దురవస్థలో నున్నాడను. ప్రస్తుత కోడనీయ దురవస్థలో నున్న తన యీ పేద పుత్రుని యెడల సౌభ్రాత్రమును నెరపి, ఆశక్తతచే నలసి సొమ్మసిల్లి సంస్కార భార వహనమునకు జాలక తడబడుచున్న దయనీయుడైన మీ బీదసోదరునికి విశ్రాంతినిచ్చి మీరా భారమును పూర్ణముగా భరింపుడని యాంధ్రజాతి తన ప్రియపుత్రులైన మిమ్ము పేవిధముల వేడుచున్నది మాతృస్నేహ తత్పరులైన మీరు తదాజ్ఞను శిరసావహింతురుగాక!

బహుముఖమైన ఉద్యమం

అస్మద్దేశీయులారా! సహజన్ములారా! "ముఖము ముడుతలు పడుచున్నది; తల తెల్లబడుచున్నది; సర్వావయవములును శిథిలములగుచున్నవి. కాని యొక్క తృష్ణ మాత్రమే పడుచు తనము నొందుచున్నది." అని భర్తృహరి చెప్పినట్లుగా నాకు వృద్ధత్వము చేత సమస్త శక్తులు సడుగుచున్నను సంస్కారాశ మాత్ర మడుగుచుండలేదు. వయస్సు పోయినను వాంఛపోలేదు. ఈ సంస్కార విషయ కార్యాశయమే నన్నిప్పుడు మీకీ విన్నపమును జేయ బురికొల్పుచున్నది. సావధాన చిత్తతతో నావిన్నపమాలకింపుడు. దేశాభివృద్ధికి సంస్కారం మన్ని విషయములలోను సమానముగనుండవలయునుగాని యొక్క విషయములో మాత్రమే నడచుచుండుటచాలదు ఏకవిషయాభివృద్ధి యెప్పుడును నిజమయిన యభివృద్ధి కానేరదు. ఈ సత్యమును మనవారి మనస్సులలో దృఢముగా నాటింపవలెనని యీపరకెన్నియోసాయలు నా యుపన్యాసములలో చెప్పుచు వచ్చినను తనివి చెందక చెప్పినదానినే కడసారి మీకిప్పుడు మరల చెప్పుచున్నాను. శరీరమందలి సమస్తాంగములును పరస్పరానుకూలముగా నెడుగక, యొకడుపో, కాలో యెక్కువగా నెదిగినప్పుడు దానిని మహోదరశ్లీపదాది నామములతో సుఖదాయకమైన రోగ చిహ్నముగా నెట్లు భావింతుమో, యట్లే ధార్మిక సాంఘికాభివృద్ధి ప్రయత్నము నుపేక్షించి యొక్క రాజ్యాంగ స్వాతంత్ర్యాభివృద్ధిని గూర్చియే యుద్యమించుటయు సంపూర్ణ సుఖసాధకము కాజాలదని భావింపవలయును. బయట సుఖదాయకములైన రాజ్యాంగ స్వాతంత్ర్యములను సంపూర్ణముగా పొందగల వారమయినను, మన యింట కుటిల కులాచార భూతములకు దాసులమయి కడుపున బుట్టిన బిడ్డల స్వాతంత్ర్యములనైన నియ్యజాలక యా యనాథ బాలలు సంతత దుస్సహ వైధవ్య దుఃఖముల పాలయి బాధపడుచుండగా జూచుచు, మనమేమి సుఖ మనుభవింపగలుగుదుము? ఇంట సుఖ దాయకములైన సత్కులాచార స్వాతంత్ర్యములను సంపూర్ణముగా పొందగలవారమయినను, మన యింటి కుటిల కులాచార భూతములకు దాసులమయి కడుపున బుట్టిన బిడ్డల స్వాతంత్ర్యములనైన నియ్యజాలక యా యనాథ బాలలు సంతత దుస్సహ వైధవ్య దుఃఖముల పాలయి బాధపడుచుండగా జూచుచు, మనమేమి సుఖ మనుభవింపగలుగుదుము? ఇంట సుఖ దాయకములైన సత్కులాచార స్వాతంత్ర్యములను సంపూర్ణముగా పొందగలవారమయినను,

[మిగతా 4వ పేజీలో]

రాజమహేంద్రవరంలో శ్రీ వీరేశలింగం కాంస్య విగ్రహం

"నాకు కాదు, నా ఉద్యమానికి మీ చేయూత నివ్వండి"-ఆంధ్రజాతికి వీరేశలింగం అంతిమ విజ్ఞాపనం

"నా జీవిత మంతా సంఘ సంస్కరణోద్యమానికే వెచ్చించాను. ఇక నా పని అయిపోయింది. అశక్తుడనై పోయాను. ఈ ఉద్యమ రథానికిక సారథులు కావలసింది మీరే. నేను వదలిపెడుతున్న చోటినుంచి మీరు అందుకొని, ముందుకు తీసుకుపొండి," అని శ్రీ కందుకూరి వీరేశలింగం పంతులు తన పురవాసులను, దేశీయులను ఉద్బోధించిన ఈ క్రింది రచన ఆయన స్వీయ చరిత్రంలోనిది.

జీవితమంతా కురుక్షేత్రం వంటి సంఘ సంస్కరణ రంగంలోనే వెచ్చించిన మహాయోధుడు శ్రీ వీరేశలింగం చేసిన ఈ అంతిమ విజ్ఞాపనం అత్యంత దయనీయం, ఉజ్వల భావోత్తేజకం అయినది. అవసాన దశలో ఆ మహా పురుషుని మనస్థితి ఎలా వున్నదో ఇది తెలియ జేస్తుంది—ఎడిటర్.

1887 వ సంవత్సరము నుండి యవిచ్ఛిన్నముగా నిరువది మైదేండ్లు నేను సర్వకలాశాలా పరీక్షకుడనుగా నుండి, దాని వలన దాదాపుగా నిరువది వేల రూపాయల నార్జించి, యంతయు పదార్థముగానే యుపయోగించి, నా భార్య మరణానంతరమున 1911-వ సంవత్సరము నుండి పరీక్షకత్వము నా కక్కరలేదని మానివేసి నందున నా కిప్పుడా యాయ మసలే పోయినది, నా భార్య జీవించి యుండినప్పుడే నేను రాత్రులు మేలుకొని దగ్గుతో బాధ పడుచు పరీక్ష పత్రములను దిద్దుచు కష్టపడుచుండుట చూచి యామె యా పనిని మానుకోవలసిన దని బహు సంవత్సరములు నన్ను నిర్బంధ పెట్టెను. ఇదిగో పయి సంవత్సరము నుండి మానివేసెదనని జరుపుచు వచ్చితిని గాని, యామె జీవిత కాలములో మానివేసిన వాడనుగాను. నేనట్లు శ్రమపడి ధనమార్జించుచు వచ్చుట వితంతు శరణాలయాదుల పోషణార్థమేగాని, స్వోదర పోషణార్థముగాదు. నాభార్యపోయిన విరక్తిచేతను, శరీరాశక్తతచేతను పరీక్షక పదవిని విడిచిపెట్టితిని. అంతేకాక ప్రతి సంవత్సరమును మృత్యుదేవత నాకత్యంత సామీప్యమునకు వచ్చుచుండియు, నెందుచేతనోగాని నన్ను విడిచి మరల వెనుకకు నడుచుచున్నది. ఈశ్వరాజ్ఞ యెప్పుడగునో తెలియకున్నది. ఈ దుర్బల సేవకునిచేత నీశ్వరుడింకను నేమైన జేయింపదలచు కొన్నాడేమో! నాయిచ్ఛగాక సర్వవిషయములందును నీశ్వరేచ్ఛయే నెరవేరునుగాక! ఒకటి రెండు పుస్తకములు వ్రాయుటలో తప్ప నేను తలపెట్టిన కార్యములన్నియు నీశ్వరానుగ్రహము వలన నెరవేరినవి. ఇకనే నిరోకములో నుండవలసిన ప్రయోజన మంతగా నాబుద్ధికి పొడకట్టదు. పైన చెప్పినట్లు నా దినగమము మట్టుపడినందున వితంతు శరణాలయ వ్యయానికు తెచ్చుటయే నాకతి భారముగా నున్నది అందుచేతనే యస్మద్దేశీయులకును, పురవాసులకును నేనీ క్రింది విజ్ఞాపనమును జేసికొని యున్నాను దీనిగత యెట్లయినను, నా ముక్కున నూపిరియుండగా నేనీ వితంతు శరణాలయాదులను విడిచి పోగూట జాలను, నావయః కాలమును తన దేశాభివృద్ధి ప్రయత్నములో గడపి యసహాయుడినయి యశక్తుడనయి, బీదపడి యున్న నా సాయమునకు వచ్చి యస్మద్దేశీయులు వితంతు శరణాలయాదిక సంరక్షణ భారమును వహింతురని నమ్ముచున్నాను. స్వోదర భరణార్థమయి నే నితరులను వేడెను. దానికి జాలిని యల్పవిత్తమును దేవుడు నా కనుకార వేతనమాయమున నను గ్రహించి యున్నాడు ఈ ధనాభావము చేతనే ఇప్పుడయిపోయిన దను కొగిలితిని మాత్రము చెప్పగలను. నా పుస్తకములను పునర్ముద్రితములను నేను గావింప శక్తుడను గాకున్నాను. భక్తపత్రికలు గప్పుడు నాకు మీద చేసిన గౌరవమును నా భార్య స్వర్గస్థురాలయినప్పుడు మీరు చూపిన సమ దుఃఖ భావమును దీనికి దృష్టాంతములని చెప్పవచ్చును.

సంఘ సంస్కారానికి జన్మభూమి రాజమండ్రి

మీ పలెనే మన దేశస్థులితరులును నిర్హేతుకజాయమాన కటాక్షము చేత నన్ను గొప్ప చేయుచు వచ్చుటచే, నాయల్ప సంస్కారి ప్రయత్నమును బట్టి తెలుగు దేశములో రాజమహేంద్రవరము సంస్కారములకు జన్మభూమి యని పేరు పడినది. ఈ ప్రఖ్యాతికి నేనే కారణము కాదు; నేను నాటి సంస్కార లతాంకురమును బయికి లేవతీసి పట్టుకొమ్మలయి నిలిచి నానా ముఖముల తీగిలు ప్రాకజేసిన న్యాపతి సుబ్బారావు పంతులుగారు మొదలైన మహనీయులు దీనికి ముఖ్య కారకులని చెప్పవలసి యున్నది పేరెల్లు వచ్చిన నేమి, యింతవరకును ప్రతికూల జంఝూమారుతాటోపముచేతను బాధకలోకి సూర్యాతపతాపము చేతను వేళ్ళతో బెల్లగిల్లి యెండిపోకుండ ప్రాణముతో నిలువబెట్టబడిన యీ సంస్కార వల్లీమతల్లిని కొనలుసాగించి, సఫలము చేయవలసిన భారమిప్పుడు మీరు వహింపవలసిన యవసరము తటస్థించినది. దేశాభిమాన మానినీయులైన మీరు మీ పాలబడిన ఈ భారమును సంతోషముతో నిర్వహించి రాజమహేంద్రవరమునకీ పట్టుకు గలిగిన కీర్తికంటె నెక్కువ కీర్తిని దెత్తురని మిమ్ము మీ వృద్ధ సోదరుడనైన నేను వినయపూర్వకముగా వేడుచున్నాను. పైయుల్లు పలుకుటచేత వచ్చిన కీర్తి యొక్క రాజమహేంద్రపరముదే యనినేనుచెప్పినట్లను కొనగూడదు ఈకీర్తితెలుగు దేశమంతటిది కాని, రాజమహేంద్రవరము దొక్కదానిదే కాదు. నేనరవ దేశమునందును, కన్నడదేశమునందును సంచరించు దురవస్థలో నున్నాడను. ప్రస్తుత కోడనీయ దురవస్థలో నున్న తన యీ పేద పుత్రుని యెడల సౌభ్రాత్రమును నెరపి, ఆశక్తతచే నలసి సొమ్మసిల్లి సంస్కార భార వహనమునకు జాలక తడబడుచున్న దయనీయుడైన మీ బీదసోదరునికి విశ్రాంతినిచ్చి మీరా భారమును పూర్ణముగా భరింపుడని యాంధ్రజాతి తన ప్రియపుత్రులైన మిమ్ము పేవిధముల వేడుచున్నది మాతృస్నేహ తత్పరులైన మీరు తదాజ్ఞను శిరసావహింతురుగాక!

బహుముఖమైన ఉద్యమం

అస్మద్దేశీయులారా! సహజన్ములారా! "ముఖము ముడుతలు పడుచున్నది; తల తెల్లబడుచున్నది; సర్వావయవములును శిథిలములగుచున్నవి. కాని యొక్క తృష్ణ మాత్రమే పడుచు తనము నొందుచున్నది." అని భర్తృహరి చెప్పినట్లుగా నాకు వృద్ధత్వము చేత సమస్త శక్తులు సడుగుచున్నను సంస్కారాశ మాత్ర మడుగుచుండలేదు. వయస్సు పోయినను వాంఛపోలేదు. ఈ సంస్కార విషయ కార్యాశయమే నన్నిప్పుడు మీకీ విన్నపమును జేయ బురికొల్పుచున్నది. సావధాన చిత్తతతో నావిన్నపమాలకింపుడు. దేశాభివృద్ధికి సంస్కారం మన్ని విషయములలోను సమానముగనుండవలయునుగాని యొక్క విషయములో మాత్రమే నడచుచుండుటచాలదు ఏకవిషయాభివృద్ధి యెప్పుడును నిజమయిన యభివృద్ధి కానేరదు. ఈ సత్యమును మనవారి మనస్సులలో దృఢముగా నాటింపవలెనని యీపరకెన్నియోసాయలు నా యుపన్యాసములలో చెప్పుచు వచ్చినను తనివి చెందక చెప్పినదానినే కడసారి మీకిప్పుడు మరల చెప్పుచున్నాను. శరీరమందలి సమస్తాంగములును పరస్పరానుకూలముగా నెడుగక, యొకడుపో, కాలో యెక్కువగా నెదిగినప్పుడు దానిని మహోదరశ్లీపదాది నామములతో సుఖదాయకమైన రోగ చిహ్నముగా నెట్లు భావింతుమో, యట్లే ధార్మిక సాంఘికాభివృద్ధి ప్రయత్నము నుపేక్షించి యొక్క రాజ్యాంగ స్వాతంత్ర్యాభివృద్ధిని గూర్చియే యుద్యమించుటయు సంపూర్ణ సుఖసాధకము కాజాలదని భావింపవలయును. బయట సుఖదాయకములైన రాజ్యాంగ స్వాతంత్ర్యములను సంపూర్ణముగా పొందగల వారమయినను, మన యింట కుటిల కులాచార భూతములకు దాసులమయి కడుపున బుట్టిన బిడ్డల స్వాతంత్ర్యములనైన నియ్యజాలక యా యనాథ బాలలు సంతత దుస్సహ వైధవ్య దుఃఖముల పాలయి బాధపడుచుండగా జూచుచు, మనమేమి సుఖ మనుభవింపగలుగుదుము? ఇంట సుఖ దాయకములైన సత్కులాచార స్వాతంత్ర్యములను సంపూర్ణముగా పొందగలవారమయినను,

ఆయన జీవితం నిత్యసమరం

శ్రీ వీరేశలింగం పంతులుగారిది చాలా విచిత్రమైన జీవితం. అనారోగ్యంతోను, జీవితంలోను అడుగడుగునా పోరాడుతూ, తాను తలపెట్టిన సంఘ సంస్కరణోద్యమంలో అనుక్షణం అనేక అవరోధాలను ఎదుర్కొంటూ ఆయన పెక్కు మహత్కార్యాలను సాధించారు.

ఆంధ్ర సాహిత్యంలో వివిధ విభాగాలకు ఆయన ఒరవడి పెట్టారు.

అముద్రిత గ్రంథా లెక్కడ వున్నప్పటికీ, ఆయన అక్కడికి లెక్కలు కిట్టుకుని వ్రాలి, వాటిని సేకరించే వరకు నిద్రపోయే వారు కాదు.

ఆయన అవిరళంగా కృషిచేయకపోతే, తెలుగువారికి ఈనాడు నారన సోముడు రచించిన "ఉత్తర హరివంశం" అనే మహాకావ్యం అందుబాటులోనే వుండేదికాదు.

తంజావూరు ఆంధ్రనాయక రాజులు నెలకొల్పిన గ్రంథాలయంలో "ఉత్తర హరివంశం" వ్రాతప్రతి వున్నదని ఆయన తెలుసుకున్నారు. వెంటనే ఆయన ఆ వ్రాతప్రతికోసం తంజావూరు పయనమై వెళ్లారు.

అది 1896 వ సంవత్సరం డిసెంబర్. ఆ రోజులలో మద్రాసు వెళ్ళడం ఇప్పుడంత సులభం కాదు. ఆరోగ్యం బాగా లేకపోయినప్పటికీ, శ్రీ వీరేశలింగం పంతులుగారు తంజావూరు చేరుకుని, జిల్లా జడ్జీ హామ్మెట్ సహాయంతో "ఉత్తరహరివంశం" వ్రాతప్రతికి మరొక ప్రతి తయారు చేయించి, దాన్ని తన వివేక వర్ధని ముద్రణాలయంలో అచ్చువేయించారు. "ఉత్తర హరివంశం" వ్రాత ప్రతి నశించిపోయిందనుకుని విచారపడుతున్న వీరేశలింగం గారికి తానుచేసిన ఈ కృషి పలించినందుకు ఎనలేని ఆనందం కలిగింది.

★

వితంతు వివాహాల నిర్వహణ పంతులుగారి జీవితాశయాలలో ఒకటి ఈ అశయ సాధనకై ఆయన అనేక కష్టాలు పడ్డారు నిందలకు గురైనారు. కొన్ని సందర్భాలలో ఆత్మబంధువులే తనను విమర్శించినా, ఆయన నిరుత్సాహపడిక తన లక్ష్యసాధనకై కృషి చేశారు

ఒకసారి వితంతువుకు వివాహం చేయించాలని ఆయన ప్రయత్నిస్తువుంటే, ఆయనపై దౌర్జన్యం చేయాలని కొందరు సనాతనులు ఉద్యమించారు పంతులుగారి శిష్యులు ఆయనను కంటికి రెప్పవలె కాపాడ్డంవల్ల ఆయనకు ఎలాంటి ప్రమాదం జరగలేదు

పంతులుగారు చాలా కరుణాస్వభావుడు, శత్రువులను సయితం ఆయన ద్వేషించేవాడు కాదు. వితంతు వివాహాల సందర్భంలో ఆయనకు అనేకమంది శత్రువులు ఏర్పడ్డారు, గిట్టనివారు కొందరు ఆయన స్థాపించిన వితంతు శరణాలయాలపై అనేక అభాండాలు వేశారు

ఒకతమిళుడు శ్రీ వేషం ధరించి, రాజమండ్రిలోని వితంతు శరణాలయం స్త్రీలను పాడు చేస్తున్నాడని ఆ రోజులలో ఒక పత్రికలో ఎవరో వ్రాశారు అది నిజం కాదు. అయినా, పంతులుగారి ఉద్యమాన్ని చెప్పలేయాలనే దురుద్దేశ్యంతో జరిగిన ప్రయత్నమిది. పైగా శ్రీ శ్యామరావు అనే ఆ పత్రికా సంపాదకుడు పంతులుగారిని "పుణ్యజను" డని అపహాస్యార్థమైన శ్లేషార్థంలో సంబోధించాడు. పుణ్యజను డంటే రాక్షసుడని కూడా అర్థం.

వీరేశలింగం గారికి కోపం వచ్చి, ఆ పత్రికాధిపతిపై పరువునష్టం వేశారు. శ్రీ శ్యామరావుకు 18 మాసాల జెయిలు శిక్ష మూడు వందల రూపాయల జరిమానా విధించబడినవి.

నిజానికి, అతనికి ఇంతశిక్ష పడుతుందని పంతులుగారు అనుకోలేదు. ఈ కఠిన శిక్ష సంగతిని ఆయన చాలా బాధపడ్డాడు. పై కోర్టులో శ్యామరావు అప్పీలు చేసినప్పుడు, అతని శిక్ష తగ్గడానికే పంతులుగారు కృషిచేశారు.

★

భోగం మేళాలను నిషేధించాలని ఆ రోజులలోనే వీరేశలింగంగారు కృషిచేసారు. తన కుమార్తెవారు భోగం మేళాలను చూడరాదని ఆయన ఆదేశించారు ఈ మేరకు ఆయన అనేక మంది మంచి ప్రమాణ పత్రాలు కూడా తీసుకున్నారు.

ఆలా ప్రమాణ పత్రంపై సంతకం చేసిన వారిలో సుప్రసిద్ధకవి శ్రీ చిలకమర్తి లక్ష్మీ నరసింహం పంతులుగారు కూడా కలరు.

★

ఆ రోజులలో అధికారుల నిరంకుశత్వాన్ని వీరేశలింగంగారు తన పత్రిక "వివేకవర్ధని"లో తీవ్రంగా విమర్శించేవారు.

అప్పుడు తూర్పు గోదావరిజిల్లా జడ్జీ యోగ్యతార్హతలలో సమిత్తం లేకుండా తన ఇష్టవచ్చిన వారందరికి ప్లీడరు పట్టా లిస్తుంచేవారు. ఆయనను విమర్శించి, బుద్ధి చెప్పాలని వీరేశలింగంగారు అనుకున్నారు. ఇందుకోసం ఆయన ఒక కథ అల్లి, "వివేకవర్ధని" పత్రికలో ప్రకటించారు.

ఆ కథ సారాంశ మిది:

ఒక రోజున ఉదయం వీరేశలింగంగారు క్షౌరం చేయించుకుంటున్నారు. క్షౌరం పూర్తి కాకుండానే మంగలి చెప్పిపోతున్నాడట. "తిరుపతి క్షౌరం" చేసివెళ్ళిపోతున్నాడేమిటని పంతులుగారు మంగలిని అడిగాడట.

"అయ్యా! సరిగ్గా ఈ సమయానికి వస్తే, నాకొక ప్లీడరు పట్టాఇస్తామని జడ్జిగారు చెప్పారు. పైడు అవుతుంది. అందువల్ల, వెళ్ళిపోతున్నా"నని ఆ మంగలి సమాధాన మిచ్చాడట.

ఈ కథ విషయం ఆ జడ్జిగారి దృష్టికి రాగా, అప్పటినుంచి ఆయన వివేచన లేకుండా తన ఇష్టవచ్చిన వారందరికి ప్లీడరు పట్టా లివ్వడం మానేశాడట.

★

1919 మే 27 వ తేదీ రాత్రి పంతులుగారు మద్రాసులో కన్నుమూశారు. ఆ రోజు పగలు కూడా ఆయన తాను వ్రాస్తున్న "కవుల చరిత్ర" రెండవ భాగంలోని ప్రూఫు దిద్దుతున్నారు.

చనిపోయే ముందు శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావుగారు వీరేశలింగంగారి వద్దకువెళ్ళి మీ కడపటికోర్కె ఏమిటని ప్రశ్నించగా, ఏ మీ లేదని పంతులుగారు ప్రత్యుత్తర మిచ్చారు.

కడపటి క్షణాల వరకు సాహిత్యసేవ, సంఘసేవ చేస్తూ కన్నుమూసిన ధన్యుడాయన.

శిక్షణ యివ్వబడును
P.U.C., S.S.L.C., H.S.C., & Matric. పాస్(or) ఫెయిల్, విద్యార్థి, విద్యార్థినులకు. అసిస్టెంటు స్టేషను మాష్టర్లుగను, టెలిగ్రాఫిస్టులుగను, సిగ్నలర్లుగను, పైలట్‌లుగా ఆపరేటర్లుగను, టెలిఫోన్ ఆపరేటర్లుగను ఉద్యోగములు చేయుటకు 2 నెలలలో ట్రయినింగ్ ఇవ్వబడును. హాస్టలు వసతులు, మెరిట్ స్కాలర్‌షిప్పు గలవు. ప్రాస్పెక్టస్ అండ్ అప్లికేషన్ ఫారములకు లిఖిత. పై పంపబడును. A. T. W. T. Colloge పొద్దూరివారిలోటు, గుంటూరు-1

ఏజంటు కావలెను
తూర్పు గోదావరి జిల్లా రాజమండ్రిలో మా "ఆంధ్రజ్యోతి" దినపత్రికను తమ స్వంత బాధ్యతపై విక్రయించుటకు ఏజంటు కావలెను.
సర్క్యులేషన్ మేనేజరు,
"ఆంధ్రజ్యోతి"

మీకు నమ్మకమైన నీలగిరి తైలం కావాలంటే
Camel (BRAND EUCALYPTUS OIL)
కేమిల్ బ్రాండ్ వాడండి
అది కల్తీలేనిది

అంతిమ విజ్ఞాపన

[3 వ పేజీ తరువాయి]

బయట ధనప్రాణములకు రక్షణము చేయని క్రూర నిరంకుశ ప్రభుత్వమునకు నిరంతర దాస్యము చేయవలసిన యెడల ఏమి సుఖమనుభవింప గలుగుదుము? ఇంతను బయటను గూడ హేయ దాస్యమునుండి విముక్తులమయి యుభయ స్వాతంత్ర్యములను బొందగలిగినప్పుడు గదా మనము నిష్కళంక సౌఖ్యము నొంది యవ్యాజానందము నొందగలుగుదుము? కాబట్టి నిజమైన దేశక్షేమము నపేక్షించిన పక్షమున, దేనిని నుపేక్షింపక సమస్త స్వాతంత్ర్యముల నిమిత్తమును, సమస్తాభివృద్ధుల నిమిత్తమును సమానముగా కృషి జేయుదు అప్పుడు మీరు మీ దేశమును సౌఖ్యవంతముగాను, సంతోషవంతముగాను, సభ్యుదయవంతముగాను జేయ గలుగుదురు.

నాటికి, నేటికి ఎంత మార్పు!

ఇప్పుడు మన యాంధ్రదేశము మేలుకొని కన్నులు తెరచి మాంధ్యమును మాని చురుకుదనమును పూని దేశాభివృద్ధి కరములైన నానాక్షేత్రముల యందు మహోత్సాహముతో కృషి చేయుచున్నందుకు నేనెంతయు సంతోష మొందుచున్నాను. ఇది మన దేశముయొక్క పురోభివృద్ధికి శుభసూచకముగా నున్నది. ఇటువంటిదినీ మన మాతృభూమికి కలుగగా జూడవలెనని నేను ముప్పది నలువది సంవత్సరముల క్రింట సభలిపించుచుంటిని. అప్పుడాకోరిక దివాస్వప్నసదృశముగా కనబడినది: ఇప్పుడది ప్రత్యక్షసిద్ధమైనది. అప్పుడు రాజమహేంద్రవరమువంటి పట్టణములలో సహితము యువజనులు సభలు చేయుటయే సామాన్యజనుల దృష్టికితప్పిదముగాగనబడుచుండెను; ఇప్పుడు చిన్న పల్లెలయందు సహితము సభలు జరుగుచు నందు వివిధ విషయములు వితర్కింపబడి జనసామాన్యముచే మెప్పొందుచున్నవి. అప్పుడు స్త్రీ విద్య పేరు చెప్పినంత మాత్రన తల కంటముగా నుండి బహుజనులచే దూషింప బడుచుండెను. ఇప్పుడెల్ల యెడల బాలికా పాఠశాల లేర్పడి స్త్రీ విద్యయభివృద్ధి నొందిసభలు, ప్రసంగములు, పుస్తకములు చేయగల స్త్రీలచే నొప్పి భూషింప బడుచున్నవి అప్పుడు దేశభాషలో పురుషులు చదువుటకు సహితము తగిన పుస్తకములు లేకుండినవి; ఇప్పుడు పుస్తకరచనకయి సమాజము లేర్పడి పురుషులకువయుక్తములైనవి మాత్రమే కాక, స్త్రీలు చదువదగిన పుస్తకములు గూడ దిన దినాభివృద్ధి నొందుచున్నవి. అప్పుడు విద్యాభిరుచిగల ధనవంతులకే పుస్తక సంపాదనము అహవ్యయ ప్రయాస లభ్యమగుచుండెను. ఇప్పుడూరూర వరసమందిరములు ప్రబలి బీదలకును పుస్తక సంపాదన మత్యల్ప వ్యయ సాధ్యమగుచున్నది.

అప్పు డాంధ్ర వార్తాపత్రికలు తగలేకయు, ఉండిన యొకటి రెండును జదువువారు లేకయు, దివానక్షత్రములవలె తేజరిల్లకుండెను; ఇప్పుడు దేశభాషావ్యాప్తాంత పత్రికలసంఖ్య యధికమయి వేలకొలది చదువరులను గలవయి కొన్ని పట్టవగటి సూర్యునివలె ప్రకాశించుచున్నవి. అప్పుడు ధూమనౌకమీద విద్యాగమము కొరకు చెన్నపురికి వెళ్ళినవారికి ప్రాయశ్చిత్తములు విధింపబడుచుండెను; ఇప్పుడు విద్యావాణిజ్య శిల్ప శాస్త్రాద్యాసార్థమయి ఖండాంతరములకును, ద్వీపాంతరములకును బోయి వచ్చినవారికి సిరాయశ్చిత్తము లక్కరలేక పోవుచున్నవి.

చేతలు ముఖ్యం

ఇటువంటివి చెప్పబూనినచో ననేకములు చెప్పవచ్చును. ఈ సంవత్సరము బాపట్ల మొదలయిన స్థలములయందు జరిగిన సభలును, సభలలో జనులు చూపిన యుత్సాహమును, మన దేశముయొక్క వర్ధమాన స్థితిని, కర్తవ్య నిర్ణయ వ్యగ్రతను, నూతనోద్యోగానురాగమును సహస్రముఖముల జాటుచున్నవి. అయినను సాంఘిక సంస్కారాదులయందు మనవారికి మాటలలో గల శూరత్వము కార్యములలో నింకను నేనభిలషించినంత కనబడుచుండలేదు. ఈ యుద్యమములలో, మాట లెక్కువగాను, కార్యములు తక్కువగాను కావలసినవి కొన్ని; మాటలు తక్కువగాను కార్యము లెక్కువగాను కావలసినవి కొన్ని. రాజ్యాంగ సంస్కార ప్రయత్నమిందు మొదటితరగతిలోనిది; సాంఘిక సంస్కార ప్రయత్నమిందు రెండవతరగతిలోనిది. మొదటిదానికంటె రెండవదానిలో ప్రయాస యెక్కువయున్నది ఈ రెంటిలో సంఘసంస్కారము మనచేతిలో నున్నది. రాజ్యాంగ సంస్కారము దొరతనము వారిచేతిలోనున్నది. ప్రయత్నము చేసినయెడల స్వాధీనమయియున్న సంఘ సంస్కారమునందు జయమొందుట నిశ్చయము. పరాధీనమయి యున్న రాజ్యాంగ సంస్కారమునందు జయమొందుట సందియము. మన చేతిలో నుండి మనము చేయవలసినది నిర్భయంగా చేసినప్పుడు గదా, మనము నిర్మల మనస్కుల మనియు, విశ్వాసపాత్రులమనియు, లోకమునకు గీటవడును? కాబట్టి రాజ్యాంగ స్వాతంత్ర్య సంపాదనోత్సాహముచేత సంఘ సంస్కరణ ప్రయత్నము నుపేక్షింపకుండవలయునని మనవారిని విన్నయపూర్వకముగా వేడుచున్నాను ఓ విద్యాధికులారా! మన సంఘ స్థితి బాగుపడినంగాని, ప్రభుత్వము వారనుగ్రహించెడు రాజ్యాంగ స్వాతంత్ర్య ఫలములను మనము నిర్విచారముగా ననుభవింపజాలము. ఈ సత్యమును మీరు దృఢముగా మనస్సు నందుంచుకొని సంఘసంస్కారోద్యమమునందు గూడ సమాన శ్రద్ధను వహించి పనిచేయుడు. ఈ పనిలో నెక్కువ కష్టములున్నవనుటకు సందేహము లేదు ఉన్నవేమి? ఉండనిండు. ఏకార్యమునందును కష్టపడినంగాని ఫలము గలుగదు. ఎక్కువ ఫలములననుభవింపగోరువారెక్కువ కష్టములను పడవలెను. ఈ పని యందిప్పుడు పామరుల వలని బాధమును పున్నంత లేదు. కాని పూని నిలిచి నిశ్శంకముగా బనిచేయువారికింకొక విధమైన బాధ లిప్పుడధికమగుచున్నవి. ఫలించిన వృక్షమునకే రాతిదెబ్బలన్నట్టు. పనిచేసి సత్ఫలముల గాంచినెంచిన వారట్టి బాధలకు భయపడక వారి నోరిమితో సహించుటకు సంసిద్ధులయి యుండవలెను. ఒకరే విషయమున నైనను పనిచేసి పేరుబొందుచున్నప్పుడు ఈర్ష్యాపరులయిన వారు కొందరు బయలుదేరి యోర్వలేమిచేత వారిపైని లేనిదోషములు నారోపించుచు, వారి పేరునకు భంగము కలిగింప బాటుపడుదురు మజికొందరు వారికీర్తికి మాలిన్యము కలిగించి వారి నడగద్రొక్కుట చేతనే తాము పైకి రావలెనని ప్రయత్నము చేయుదురు. ఈ యిరుతెగల వారివలని యుపద్రవము సంఘ సంస్కారదీక్ష వహించి నాయకులయి పనిచేయువారి కెల్లో యప్పే రాజ్యాంగ సంస్కార ప్రయత్న ప్రతిజ్ఞను పూనినా యకులై పనిచేయువారికిని గలదు

దోషైక దృక్కులు

రాజ్యాంగ విషయములలో పనిచేయు నాయకులను గూర్చి వారిమూలమున పరిపాలకుల యనుగ్రహమును సంపాదించి యున్నత పదములను, ఓరుదములను బొందవలెనన్న యపేక్షతో వేషము వేసిన స్వార్థపరులనియో. మూఢనూతన ప్రతిష్ఠలకంటె జీర్ణోజనులను బురికొల్పి దొరతనమువారిమీద ధ్వజధరణ మధికారణీయము గదా; వారికి ద్వేషము పుట్టించి ప్రజలలో గొప్పవారిని మెప్పొందిగోరు రాజద్రోహులనియో, ఈ యసూయా శీలురు సమయమునకు దగినట్లు నిష్కారణముగా దేశసేవా పరులమీద మిథ్యా దోషారోపణములు చేయుదురు. ఈ దేశసేవాపరులు దేశమునకు జేసిన యుపకారమునకై చెన్నపట్టణము మొదలైన దూరస్థలములయందు సహితము సభలుచేసి మహాజనులు తమ కృతజ్ఞతను బ్రకటించుచు నభినందన పత్రికలను జదువుచుండగా, స్వస్థలములోని యసూయాపరులు రా మొక్కరే యుచితానుచిత విమోకములు బుద్ధిమంతు లయినట్టుగా సభలు చేసిన వారిని, సభలలో బ్రసంగించిన వారిని యుక్తాయుక్త వివేకశూన్యులైన బుద్ధిహీనులని పత్రికలలో దెగడుచుందురు. దోషైకదృక్కులు జనులకు జేసెడిది యుపకార లేశమయినను గానబడదు. లౌక్యాధికార ధూర్వహు లనేకులు తమ కన్నులయెదుట లంచములు పుచ్చుకొని ధనికులగుచుండగా, వారి యకార్యమును గూర్చి యొక్కమాట యైను పలుకుటకే ఎవేకులకు నోరుదురు; వ్రాయుటకు గలము సాగదు. రేయుం బగళ్లు కష్టపడి న్యాయముగా బనిచేయువారిని దూషించుటకు మాత్రమే వీరికి పెద్ద నోరు వచ్చును.

సాంఘికవిషయమునుగాని, మరి యేఇతర విషయమున గాని యొక్క దురాచారమును మాన్పుటకయి ప్రయత్నించుటకైనను వీరికెప్పుడును బుద్ధి పుట్టదు. మాన్పుటకయి ప్రయత్నించువారిని నిందించుటలో మాత్రము వీరి కెక్కడలేని బుద్ధులును నుదయించును ఇటి ప్రబుద్ధుల దురాలోచనములను, దుర్దూషణములను సరకు సేయక, యున్మత్త ప్రలాపములనువలె బరిగణించి కార్యైక సాధన పరాయణత్వ చిత్తముతో మీరు పనిచేయవలెను. సంస్కారి సంబంధమును వివిధ విషయములలో వివిధ మార్గముల వివిధబుద్ధిమంతులు పనిచేయవలసి యున్నది. మీలో ననేకు లనేక శాఖలలో బనిచేయవచ్చును. మన దేశాభివృద్ధికిప్పుడు పనికావలెనుగాని, యదిలేని పొడిమాటలు కావలసియుండలేదు. మన యాంధ్ర దేశమునందు సాంఘిక, ధార్మిక విషయములలో బనిచేయుట కయి మేర్పడియున్న సమాజములలో రాజమహేంద్రవరము నందు స్థాపింప బడియున్న హితకారిణీ సమాజము ముఖ్యమైనదని చెప్పవచ్చును. అది వితంతు శరణాలయాదులను స్థాపించి యుపయుక్త కార్యములను జెక్కించిన జరుపుచున్నదని మీ రందరు నెరిగియుందురు దాని భరణమునకయి నాకున్న యర్థము దాని నిచ్చితినిగాని, యది దానివ్యయములలో నర్థమున కయినను చాలదు. దనాభావముచేత హితకారిణీ సమాజము నూతన ప్రారంభములకు బూనలేక పోవుటయేకాక, యున్న వితంతు శరణాలయాదులను సహితము ఉదార భావముతో నిర్వహించుటకు శక్తిముగాక త్రొక్కుట పడుచున్నది. దానికి జనకుడనని చెప్పదగిన నేనిప్పుడశక్తుడనయి బీదపడి సమాజపుత్రికా సంరక్షణమున కసమర్థుడనయి యున్నాడను

కడసారి విజ్ఞప్తి

ఓ రాజమహేంద్రపుర నివాసులారా! అస్మద్దేశీయులైన యాంధ్ర మహాజనులారా! మీ దేశసేవయందు కాలముపుచ్చి మీకు దయనీయుడనయి యున్నానేను చేతులు జోడించి వినయపూర్వకముగా మీకు నాకడపటి ప్రార్థనను చెల్లించి, హితకారిణీ సమాజములో సామాజికులుగా జేరి దాని నుద్ధరించి నిరంతరాయముగా నెగడునట్లు చేయుడు. ఈ సమాజము నాచే స్థాపింపబడినది. దీనికి మీచు సాయముచేయుట నాకు చేసినదానికంటెను నాకెక్కువ ప్రీతికరము. ఈ సమాజమును నిలుప బెట్టి తోడుచూపుట నాకుమాత్రమే కాక, యాంధ్ర దేశమున కంతకు నుపకారము చేసినట్లగును. ఈ విషయమయి మీరు నూరులును, వేలును వ్యయము చేయవలసినవని లేదు. సమాజసభ్యులలో నొక్కరుగా జేరి మా సమాజమునకు క్రమముగా నాలుగణాల వంతున నియ్యనను గ్రహించినను జాలును. అస్మద్దేశవాసులును, పురవాసులును నాయా చిన్న విన్నపమును మన్నించకపోరను సంపూర్ణ విశ్వాసముతో గృతజ్ఞత పూర్వకములైన వందనములను ముందుగానే సమర్పించుచున్నాను. ప్రీతిపూర్వకముగా నంగీకరింపుడు. ఈశ్వరుడు మీకు నిరంతర శ్రేయస్సులను గలిగించునుగాక! ఓ భక్తవరదా! ఓ దీనరక్షకా! దీనుడనైన నేను యీ యాంధ్ర దేశమును సంతతాభివృద్ధి పొందుచుండు దానిగా జేయ ప్రార్థించుచున్నాను. నా ప్రార్థనను సఫలము చేయుదువు గాక!

ఇట్లు విన్నవించు విధేయ సేవకుడు,
కందుకూరి వీరేశలింగము.

సతీమణి శ్రీమతి రాజ్యలక్ష్మమ్మగారితో శ్రీ వీరేశలింగం

జెనీవా చర్చలు

బ్రిటన్, రష్యాల మధ్య వాగ్వాదం

జెనీవా, ఏప్రిల్ 14—ఇక్కడ నిరాయుధీకరణ చర్చలలో నిన్న బ్రిటిషు, సోవియెట్ ప్రతినిధుల మధ్య వాగ్వాదం జరిగింది.

అణ్వస్త్ర పరీక్షలను తాత్కాలికంగా నిలుపుదల చేయాలని ఆలీన రాజ్యాలు చేసిన సూచనకు ముఖామఖి సమాధాన మిచ్చేందైర్యం పాశ్చాత్య రాజ్యాలకు లేదని రష్యా ఆరోపించింది.

సోవియెట్ ప్రధాన ప్రతినిధి జోరిన్‌రో చాలాసేపు వాదప్రతివాదాలు జరిగిన తర్వాత విదేశాంగ మంత్రి జోసెఫ్ గాడ్చెర్ మాట్లాడుతూ జోరిన్ ఎత్తుగడలకు తాను భ్రమ చెందానన్నారు.

నిన్న ముఖాముఖిని వేసిన ఒక ప్రశ్నకు సమాధానం చెప్పనందుకు జోరిన్ తనను విమర్శించాడని, నేడు ఇండియాకు కాకుండా సోవియెట్ యూనియన్‌కు బదులు చెప్పినందుకు అమెరికా ప్రతినిధిని విమర్శించాడని గాడ్చెర్ అన్నాడు.

తాత్కాలికంగా అణ్వస్త్ర పరీక్షలను నిలుపుదల చేయాలన్న ప్రతిపాదనను ఇండియా చేసినదని, రష్యా దానిని తిరస్కరించడం మాత్రమే చేస్తున్నదని జోరిన్ చెప్పినప్పుడు ఈ వివాదం ప్రారంభమైనది.

రష్యా వైఖరి

నిరాయుధీకరణ సభలో పాల్గొంటున్న రష్యా ప్రతినిధి సెమియన్ బరాబ్‌కిన్ నిన్న విలేకరులతో మాట్లాడుతూ నిరాయుధీకరణ చర్చల సమయంలో అణ్వస్త్ర పరీక్షలను నిలుపు చేయాలన్న ఇండియా ప్రతిపాదనను కొన్ని చిక్కులున్నప్పటికి అంగీకరించడానికి రష్యా సిద్ధంగా వున్నదన్నారు

అమెరికా అణ్వస్త్ర పరీక్షలను కొనసాగించడం పట్లనే ఆసక్తి కలిగివున్నదని ఆయన తెలుపుతూ ఇందుకు విచారాన్ని వెలిబుచ్చారు.

తొలి పైతాళికుడు

[3 వ పేజీ తరువాయి]

చేశాడు. ఈశ్వరునకు అనేక రూపాలు, అనేక నామాలు కలించుకొని వాటికొరకై తగవులాడే మూర్ఖులను ఆయన వెక్కిరించాడు. పరిహసించాడు. విమర్శించాడు.

ఆయన రచించిన సాహిత్యం బహుళమైనది ఆయన సాహిత్యవీథులలో త్రొక్కిన కొత్త పుంతలు, వేసిన కొత్త రహదారులు అనేకాలు. ఆయన ప్రయత్నించని రచనా విధానంలేదు సృష్టించని రచనా రూపం లేదు ఆయన సాహిత్యం ఒక విశాలమైన సముద్రం. అందులో పయనిస్తూ వుంటే ఆయన ప్రసరించిన భావనా తరంగాలు చదువరులను కదలిస్తాయి. ఆలోచనపరులను చేస్తాయి. చైతన్యవంతులను చేస్తాయి.

భావితరాల పౌరులు మనీషులుగా మగలందులకు అహరహం అమోఘంగా కృషి చేసి, విప్లవజ్యోతిని వెలిగించిపోయిన వీరేశలింగం పంతులుగారికి ఆంధ్రప్రజలు కృతజ్ఞతాంజలి ఘటించడం సమంజసం వారి స్మృతిని ప్రజోపయోగకరంగా స్థిరస్థాయి చేసుకోవడం అవసరం.

ఈనెల 6 వ తేదీన హైదరాబాదులో "ఇద్దరు మిత్రులు" శతదినోత్సవం జరిగినప్పుడు సినీతార శ్రీమతి సావిత్రి నుంచి ట్రోఫీలను అందుకుంటున్న నిర్మాత శ్రీ దుక్కిపాటి మధుసూదనరావు, దర్శకుడు శ్రీ ఆదుర్తి సుబ్బారావు, శ్రీ అక్కినేని నాగేశ్వరరావు, డిస్ట్రిబ్యూటరు శ్రీ శ్రీనివాసరావు

ఆధునిక యుగంలో

అతిభౌతికశాస్త్రం ఆవశ్యకత

(గత ఆదివారం తరువాయి)

ప్రకృతి స్వభావ జ్ఞానేతరమని తెలిసినా, తన ప్రాతిభ కను నిర్దాక్షిణ్యంగా పరీక్షించడానికి వెనుదీయనిది: సత్తు (బీయింగ్) యొక్క అనంతత్వాన్ని, రహస్యత్వాన్ని గుర్తించడానిలో ఏకీకృతం పొందడం సాధ్యమే నన్న విషయాన్ని గుర్తించడంలో వెనుకాడనిది. అయితే ఒకానొక దృఢవిశ్వాసం. చెప్పగా తర్కించబడిన ఒకానొక జీవన దార్శనిక దృక్పథం మన అవసరాన్ని తీర్చగలదని మన మొదుకు నమ్మరాదు?

దర్శన శాస్త్రములో ప్రత్యేక వ్యవస్థలను నిర్మించడాన్ని దాహాటంగా వ్యతిరేకించే ఆధునిక దార్శనికులలో ముఖ్యంగా పేర్కొనదగినవాడు బెర్ట్రాండ్ రస్సెల్. కాని ఆయనే, నిశ్చయిత (సర్టెనిటీ) లేకపోయినా, సంశయించే సర్వ్యాపారులం గాకుండా జీవించడం ఎలాగో నేర్పడమే దర్శనశాస్త్ర ప్రయోజనమని చెప్పాడు మరి ఆ ప్రయోజనాన్ని సాధించగలిగినది అతిభౌతిక శాస్త్రం - ఒక విధమైన విశ్వాసం-కంటే వేరే ఏదైనా వున్నదా?

విజ్ఞాన శాస్త్రం (సైన్సు) ఒక్కటే నిశ్చయితను మనకు ప్రసాదించ గలిగినది కాని కొన్ని వస్తువులకు మాత్రమే పరిచితమై వుండడం విజ్ఞానశాస్త్రం స్వభావం సంపూర్ణ సత్తు యొక్క లక్షణాన్ని అది అందుకొనలేదు పరమ సత్తు యొక్క రహస్యత్వం చూసి మానవుడు దిగ్భ్రాంతి చెందుడు. ఏదో ఉన్నదని అనిపిస్తుంది. కాని అది ఏదైనదీ నువ్యక్తిగా కాదు. అయినా మానవుడు దాన్ని ఉపేక్షించనూ లేడు, మరచిపోనూలేడు. ఎందు చేత నంటే అది అతన్ని ప్రతి నిత్యమూ స్పృశిస్తూనే వుంటుంది. సత్తను తాను అర్థం చేసుకోగిలననే దురభిమానం మానవునకు కలుగకుండా అతిభౌతిక శాస్త్రం చేస్తుంది. పరమసత్త (అల్టిమేట్) అతి రహస్యమైనదని, మానవాస్తిత్వ ప్రకారములలోకి అది వుండి వుండి చొరబడుతూ వుటుందని అతిభౌతిక శాస్త్రం మానవునికి అవగాహనమయ్యేలా చేస్తుంది. ఆశలో జీవించడం ఎలాగో నేర్పుతుంది. జీవిత కాలమంతా ఒకే విధంగా సుఖపడలేమని మృత్యువు మనతో అనుక్షణమూ దాగుడుమూతలాడుతూ వుటుందనే ఒక సత్యం తప్ప మరేదీ నిశ్చితమైనది లేదనే విషయాన్ని అతనికి బోధపరుస్తుంది. తాను పనిచేసే పద్ధతి ఒకటే సరియైనదనే నిశ్చయ జ్ఞానం లేకపోయినా, తను ఏ లక్ష్యం కోసం పని చేస్తున్నాడో, అది సిద్ధిస్తుందో లేదో అతనికి దృఢంగా తెలిసినా తెలియకపోయినా సంతోష పూర్వకంగా కార్య వ్యగ్రుడయ్యేట్టు అతిభౌతిక శాస్త్రం చేస్తుంది.

నేను పైన చెప్పిన వాటినిబట్టి, అతిభౌతిక శాస్త్రం సంశయవాదం (స్కెప్టిసిజం) కానేరదని ధ్రువపడుతున్నది. వేదాంతులు, ధామిస్టులు, హెగెల్ అనుయాయులు చెబుతున్నట్టు అది నిశ్చయ జ్ఞానం కూడా కాజాలదు. సార్త్రే చెప్పినట్టు, క్షణంనేపైనా మన స్వేచ్ఛను, మన అస్తిత్వాన్ని స్వాధీనభూతం చేసుకొనడానికిగాను, ఏదిపడితేదాన్ని, ఎలా పడితే అలాచేసేటు మనను ప్రోద్బలించే నిరాశా పారమ్యం కూడా కాదు. కేవలం భూతార్థం (ఫ్యాక్ట్)తప్ప ఇంకేదీలేదని చెబుతూ, జీవితానికిగాని, విశ్లేషణ సహిత విశ్వాసగాహనకుగాని ఎట్టి ప్రాతిపదికను ఏర్పరచకుండానే సర్వజ్ఞత్వాన్ని తనకు తాను ఆపాదించుకునే శూన్యవాదం (నిహిలిజం) కూడా అది కానేరదు.

ఏది అతిభౌతిక శాస్త్రం?

అతి భౌతికశాస్త్రం అంటే ఒకానొక విశ్వాసం అని అర్థం; అన్య నిరపేక్షమైన, బుద్ధిపూర్వకంగా గ్రహించబడిన కేవలభావాల (ప్రిసపోజిషన్స్) తో కూడినది. అతిభౌతిక శాస్త్రాన్ని సర్వసమగ్రంగా ఎన్నడూ గ్రహించలేము. ఎందుచేతనంటే నిరపేక్ష భావన లన్నిటిని పూర్తిగా తెలుసుకొనగలగడం అసాధ్యం. అంతేగాక, ఒక సంఘటననుగాని ఆసంఘటనకు సంబంధించిన అవసరాన్ని (మిస్ఇంటర్ప్రెటేషన్)గాని నిరపేక్ష (ఎబ్‌సొల్యూట్) భావనగా మనం పొరబడే అవకాశంకూడా వున్నది. నిరపేక్ష భావనలంటే-మన సమస్తాను భవంలోను, సమస్తాస్తిత్వంలోను, దాని వివిధ రూపాలలోను, అభివ్యక్తిలోను ఒకీభవించి వున్న భావనలని అర్థంచేసుకోవలసి వుంటుంది. అందుచేత అవి సత్తయొక్క పారమ్యయొక్క సర్వసారాంశంగా గుర్తించవలసి వుంటుంది. సమస్తమైన మనుగడకు మూలకారణమై, మూలాధారమై, అస్తిత్వమంతటిని ఆవరించుకుని వుండికూడా దానికి అతీతమై ఏదైతే వున్నదో ఆ సత్తయే అది. మనకు మనో గోచరమైనది సత్తకాదు, దాని ఒకానొక అభివ్యక్తిమాత్రమే. మనస్సుతో అవగతం చేసుకొనడానికి ప్రయత్నించేది అతి భౌతిక శాస్త్రం (మెటాఫిజిక్స్) కాదు విజ్ఞానశాస్త్రం (సైన్సు) మాత్రమే. దుర్జ్ఞేయమైన సత్తను బోధపరచుకొనడానికి ప్రయత్నించేది అతిభౌతిక శాస్త్రం. దాని ద్వారా మానవుడు తన స్వభావాన్ని తాను అతిక్రమించిపోవ జూస్తాడు. ఈ ప్రయత్నం ఎలాగు విఫలం కాకతప్పదు కనుక, అది కేవలం భ్రమగానే మిగిలి పోతుంది. కాని ఈ భ్రాంతివల్ల ఒక ఉపకారం జరుగుతుంది-పరమసత్తనుంచే తాను ఉద్భవించానని, అందులోనే తన ఉనికి అని, ఆ మూలస్థానం నుంచి, ఆగమస్థానం నుంచి తాను వేరుపరచ బడలేదని అతడు తెలుసుకోగలుగుతాడు. తాను సమస్తాన్ని అర్థం చేసుకోజాలనని, అయినా ఆశాపూర్వకమైన, ప్రేమపరిపక్వమైన జీవితాన్ని సాగించగలనని మానవుడు గ్రహించ గలిగితే-అది కేవలం అతిభౌతిక దృక్పథం వల్ల సిద్ధించిన ఫలితమే.

నేను ఇంతవరకు చెప్పినదాన్నిబట్టి అతిభౌతికశాస్త్రం కేవలం అనేక రకాల విజ్ఞాన శాస్త్రాలకోవకు చెందినది కాదని కూడా తెలియవస్తుంది సరియైన అతిభౌతిక శాస్త్రం ఎప్పటికప్పుడు ఎవోకొత్త సంగతులను కనిపెట్టడానికి వినియోగించ బడరాదు. ఇంతవరకు తెలిసిన సమస్తాన్ని నిర్వచించడానికి, మనకు గోచరమవుతున్న ఈ సమస్తాన్ని నుబోధకం చెయ్యడానికి ఆ శాస్త్రాన్ని వినియోగించాలి. అయితే, ఇదివరకే చెప్పినట్టు, సత్తను సంపూర్ణంగా విశదీకరించడం అసాధ్యమన్నది అలావుండగా, మానవునికి తెలిసినదాన్ని అంతటిని ఒక సమగ్ర సిద్ధాంతంగా సూత్రీకరించడం కూడా అసాధ్యమే. అందుచేత ఈ అసాధ్యాన్ని సాధించడానికి ప్రయత్నిస్తూ, అతిభౌతిక శాస్త్రం మనపైన, ప్రపంచంపైన కొంత వెలుగును ప్రసరిస్తుందిగాని, ఎన్నటికీ జ్ఞాన స్థాయిని అందుకొనలేదు అది మనకున్న శక్తులను మన స్వేచ్ఛను మన మనుగడను మాత్రమే వ్యక్తీకరించగలదు. మనం దుర్జ్ఞేయమైన సత్తచేత ఆవృతులమైవున్నట్టు తెలియజేయగలదు. ఈ విశదీకరణం ఎన్నటికీ పూర్తికాని పని. మనిషి జీవితం కొనసాగిన కొలది, అతని వివేచన అతిశయించినకొలది ఈ విశదీకరణ పరిధి కూడా విస్తృత మవుతూవుంటుంది. ప్రతి మానవుడు తానున్న పరిస్థితినిబట్టి తన కాలాన్ని బట్టి, సంస్కారాన్నిబట్టి వివేచన చేయబూనుకుంటాడు గనుక-అన్ని కాలాలకు, అన్ని దేశాలకు సమానంగా వర్తించే ఏకైక అతిభౌతిక శాస్త్రం అంటూ వుండడం అసంభవం. సత్త ఒకటే కావచ్చు, దాని సంపూర్ణ విశదీకరణం, దాని అపరోక్షానుభూతి ఒకటే కావచ్చు. కాని అది ఒక్క సత్తకే (అదీ మనలాంటి వ్యక్తిమే అనుకొన్నప్పుడు) లభ్యమవుతుంది. మానవునికి సంబంధించినంతవరకు సంపూర్ణ అతిభౌతిక శాస్త్రం - అంటే, దేని తరవాత ఇక అతిభౌతిక వివేచనం అనవసర మవుతుందో అట్టి అతిభౌతిక శాస్త్రం - ఎన్నటికి లభించని మృగతృష్ణ కాని, మనకు లభించిన అతిభౌతిక శాస్త్రం సరియైనదైనంత మేరకు అది వివాదగ్రస్త విషయాలను విశదీకరిస్తుంది దేని విలువ ఎంతో ఎరుకపరుస్తుంది.

ఏ విజ్ఞాన శాస్త్రంగాని, ఈ సమస్త జగత్తును తన పరిశీలన విషయంగా స్వీకరించలేదు. కాని అతిభౌతికశాస్త్రం మాత్రం సమస్త సత్తను తన పరిశీలన విషయంగా గెకొన్నది. కాని, ఒహ్నప్రకారాలయిన్నా సత్తను విషయీకరించడం సాధ్యం కాదు. సమగ్ర సత్త ఏ మనస్సు అవగాహనకు లొంగేది కాదు. అందుచేత అతిభౌతిక శాస్త్రం అనేది విజ్ఞాన శాస్త్రం వంటి శాస్త్రంకాదు అది ఒక విశ్వాసం, ఒక వివేచనా ప్రణాళిక మాత్రమే. ఈ కారణం చేత అతిభౌతిక దృక్పరిధి విస్తరించుకొంటే అది సంపూర్ణ అతిభౌతిక శాస్త్రానికి సన్నిహితమవుతూ వుంటుంది. ఆ విధంగా అది మనకు ప్రయోజనకారి అవుతుంది విజ్ఞాన శాస్త్రపు సిద్ధాంతం ఏదైనా, భూతార్థానే ఏరికొనడంచేత, పృథక్కరణంచేత, ముందు జరుగనున్న దానిని ఊహించాలనే ఆసక్తిచేత, అతిభౌతిక శాస్త్రం కిన్న తక్కువ దృక్పరిధి కలిగిన దవుతున్నది. ఆ చీగాకి, విజ్ఞాన శాస్త్రం గమనించబడిన విషయాలనే ఏరికొని, నిర్మాణాత్మక రీతిలో ఉపయోగకర విధానంలో పర్యవసించడానికి, సాధారణీకరించడానికి యత్నిస్తుంది. కాని, ఈ సాధారణీకరణం అంతకు ముందు కనుగొన్న, ఇకముందు కనుగొనబోయే విషయాలకే పరిమితమై వుంటుంది. అవగతమైన సత్తను తిరిగి వ్యూహీకరించడానికి, తిరిగి సమన్వయించడానికి కూడా విజ్ఞాన శాస్త్రం యత్నిస్తుంది. అయితే న్యూటన్, ఐన్‌స్టీన్ మున్నగు కొందరి వైజ్ఞానికి సిద్ధాంతాలు ఈ పరిమితులనుదాటి దర్శన శాస్త్ర స్వభావాన్ని పొందడానికి ప్రయత్నిస్తాయి. అదీగాక, విజ్ఞాన శాస్త్రాలన్నీ (వేర్వేరు సైన్సులు) కొన్ని భావనలపై ఆధారపడివున్నాయి. మానవుడు తనచుట్టూ వున్న వస్తువులను అవగాహన చేసుకొనే విధానంపై, మానవుని భాషపై ఆధారపడి వున్నాయి. ఈ కారణంచేత, రెడ్ ఇండియన్‌లు గాని, జూనీ జాతిగాని తమకు తాముగా ఒక విజ్ఞాన శాస్త్రాన్ని తయారు చేసుకున్నట్టయితే అది ఈనాటి పాశ్చాత్య విజ్ఞాన శాస్త్రానికి భిన్నంగా వుంటుంది. ఆ మాటకువస్తే, ఈ నాటి పాశ్చాత్య విజ్ఞాన శాస్త్రంకూడా కాంట్ కాలం నాడు వున్నట్టుగా లేదు. కాంట్ కాలంలో, ప్రతి కార్యానికి కారణం వుంటుందనే ఊహపై భౌతిక శాస్త్రం ఆధారపడి వుండేది. ఈ నాటి భౌతికశాస్త్రం అలా లేదు. ఇంకా వెనుకకుపోతే న్యూటన్ కాలంలో, కొన్ని సంఘటనలకు మాత్రమే కారణ లుంటాయని, స్వేచ్ఛా చలనంవంటి వాటికి ఏ కారణమూ అవసరం లేదని భౌతిక శాస్త్ర సిద్ధాంతం.

అందుచేత, ఏ విజ్ఞాన శాస్త్రమూ సార్వకాలికంగా ప్రామాణికమైనది కాకపోయినా దానికి నిర్దిష్టత వున్నది, ప్రతిపన్నత వున్నది. విజ్ఞానశాస్త్రం పరిశీలించే విషయాలు యథార్థాలు. వాటిని సామాన్య భాషలోగాని, గణిత సూత్రాలలోగాని, గణాంక (స్టాటిస్టికల్) సూత్రాలలోగాని స్వచ్ఛతంగా నిర్వచించడానికి, వర్ణించడానికి వీలున్నది.

అతిభౌతికశాస్త్రం అలాంటిది కాదు అవగాహనకు అందరాని దానిని అవగాహన చేసుకొనడానికి, అవగాహన అయినదానిని విశదీకరించడానికి ప్రయత్నిస్తుంది; విఫలమవుతుంది. అందుచేత విజ్ఞాన శాస్త్రంకంటె అతిభౌతిక శాస్త్రం అధికమైనది. దానికి ఒక నిర్దిష్టత్వంగాని, నిశ్చయత్వం గాని లేవు తాను దేన్ని విశదీకరించ జూస్తున్నదో దాన్ని యథార్థీకరించుకొనే శక్తి దానికిలేదు. అది నియమాలను, సూత్రాలను నిర్మించలేదు. ప్రకృతిని ఎలా వశపరచుకొని ఎలా ఉపయోగించుకోవాలో అది తెలుపదు. అంటే టెక్నాలజీలాంటి దాన్ని అదిలేవదీయలేదు. అది దాని పని కానేకాదు. సామాన్య లోకాలను బంగారంగా మార్చడానికో, మనిషి జీవించ వుండగానే, యథాతథంగా, అమరునిగా, అతిలోకమానవుగా చేయడానికో పనికి వచ్చే విధానాలవంటి నిర్దిష్టమైన, ప్రాపంచికమైన ఫలితాలను దాన్ధానంచేసే అతిభౌతిక శాస్త్రం కుహనా అతిభౌతిక శాస్త్రమే అవుతుంది. అనడానికి కాదు, ఈనాడు కూడా, ప్రాగ్దేశాలలోనేకాదు, ప్రతీచీ దేశాలలోకూడా, ఇలాటి కుహనా అతిభౌతిక శాస్త్రాలు వున్నాయి.

యథార్థ సంఘటనలలో వ్యవహరించేది విజ్ఞానశాస్త్రం. మనకు గోచరమవుతున్న యథార్థాన్ని—ఆ యథార్థంలో భాగమై వున్నంత మేరకు చూసినవిధానాలలో సహా—మన అభిరుచులకు, అవసరాల

రామాయణకాలంలో భారతీయ సంస్కృతి-విద్యా కేంద్రాలుగా ఋష్యాశ్రమ వాటికలు

కోసల దేశంలో న్యాయమైన పరిపాలనా పద్ధతులు, విద్యావ్యాపకాలు, బౌద్ధిక క్రియా కలాపాల ప్రాబల్యం వుండేది. విద్యావ్యాపారాలమీద కేవలం బ్రాహ్మణులకేకాక, సమస్త ద్విజులకు సమానాధికారం వుండేది బాలకుల విద్యాభ్యాసం ప్రారంభమయ్యే యజ్ఞోపవీత సంస్కారం క్రీస్తుపూర్వం 600 సంవత్సరాలవరకు ఆయుర్వేదంలో ప్రతి స్త్రీ, పురుషుడు విధిగా ఆచరించేవారు. (ఎడ్యుకేషన్ ఇన్ ఏన్షియంట్ ఇండియా-బై ఎ. ఎస్. అల్తేకర్, 174 వ పేజీ)

ఈ విధంగా బ్రాహ్మణులు, క్షత్రియులు, వైశ్యులందరికి ప్రాథమిక, బౌద్ధిక విద్యతోపాటు మత సంబంధమైన విద్యకూడా గరపబడేది. అందుచేత ఆనాడు ఆక్షరాస్యత బాగా ప్రచారంలో వుండేది. దశరథ మహారాజు రాజ్యంలో నాస్తికుడు, అసత్యవాది, శాస్త్రజ్ఞానం లేనివాడు, విద్యావిహీనుడు లేడని చెప్పిన వాల్మీకి సూక్తులు అక్షరాలా సత్యమనని చెప్పవచ్చు. (నాస్తికో నాసత్యవాదీవాపి నకశ్చిద్ అల్పశ్రుతః నాసూయకో నాసత్యవాదీ నవిద్వాన్ విద్యతేక్వచిత్ 1-6-14) ఉపనయన సంస్కారానంతరం ప్రతి ద్విజాతీయ బాలునికు వైదిక విద్యలతోపాటు సాహిత్యంకూడా అధ్యయనం చేయవలసి వచ్చేది.

> హిందీ మూలం:
> శ్రీ శాంతికుమార్ నానూరాం వ్యాస్
> అనువాదకులు:
> శ్రీ బాలశౌరిరెడ్డి

ఆనాడు రాజుల వ్యక్తిగత ఆచారాలు, అలవాట్లు ప్రజా సామాన్యపు చెనందిన ఆచారాలు, అలవాట్లపై తీవ్రమగా ప్రసరించేది. అవే వారి ఆదర్శాలుకొలతబద్ధలు, ప్రకాశ కిరణాలుకూడా. రాజ్యాంగవ్యవస్థలో ఆనాడు రాజే సర్వోన్నతమైన అధికారి అందుచేత ప్రజానీకంలో నిద్రాణమై వున్న ఉత్తమ గుణాలను వెలుగులోనికి తెచ్చి రాజ్య వ్యవస్థ అన్నివిధాలా ఆరోగ్యకరంగా అభ్యున్నతిని చెందే మార్గాలు అన్వేషించడం రాజుల కర్తవ్యమై వుండేది పౌరుల ప్రతిభా పొన్నత్యాలను, యోగ్యతలను ప్రదర్శించుకోగలిగే సభలు ఆనాడు ఏర్పాటు చేయబడేవి. అంతేకాదు. ఆయా కళలలో నిష్ణాతులైన కళాకారులకు రాజకీయ సంరక్షణం కల్పించి ఆర్థికంగా వారికి సహాయ, సహకారాల నిచ్చి సాహిత్యం, కళల ఉత్కర్షకు దోహదం కల్గింపబడేది.

విద్య, విద్యాలయాల పోషకుడుగా రాముడు ఎంతో ప్రఖ్యాతి గాంచాడు. వందలకొలది విద్యార్థులు, విద్వాంసులు ఆయన ద్వారా పోషింపబడేవారు. అదవులకు వెళ్ళేముందు రాముడు తన సంపత్తిని విద్యావ్యాపకాలకు లోబడేవారికి పంచిపెట్టాడు బ్రాహ్మణులకు, విద్యార్థి సంఘాలకు ఆయన అసంఖ్యాకంగా దాన దక్షిణలు ఇచ్చాడు.

పూర్వజన్మ సంస్కారం

రామాయణ కాలంనాటి విద్యకు ముఖ్య సిద్ధాంతం వాస్తవంలో ఒక వ్యక్తికి సుశిక్షణ, సభ్యత, సంస్కృతి కలుగజేయడం కాదు. అతని జన్మజాతమైన సంస్కారం, స్వభావాలమీద ఆనాటి విద్యా వ్యాపకాలు ఆధారపడి వుండేవి. వాల్మీకి దృష్టిలో గర్భాధాన సంస్కారం అశుభముహూర్తంలో జరిగినా, దంపతులలో ఉత్తమ గుణాలు లోపించిన వాటి ప్రభావం వారి సంతానంపై ప్రసరిస్తుంది ఈ రీతిగా జన్మతో సంక్రమించిన అలవాట్లు ఉత్తమ, సాంస్కృతి విద్యలు గరపినప్పటికి అవి బంజరు భూమిలో వేసిన విత్తనాలవలె నిష్ఫలమని వేరే చెప్పనవసరం లేదు. ఈ సిద్ధాంతం రామాయణ కాలంలా సజీవమయింది. ఉత్తర కాండలో చెప్పబడిన ఒక కథనుబట్టి రామాయణ తల్లి కైకసి విశ్రవుడుతో సంధ్యాకాలమందు ఒక పుత్రుని ప్రసాదించమని యాచించింది. సంధ్యా కాలం గర్భధారణకు అశుభం, నికృష్టం. కైకసిలో ఉత్పన్నమైన ఈ క్షణిక మనో వికారమే ఆమె సంతానంపైన ఒక శాశ్వతమైన కుసంస్కారాన్ని కల్గించింది ఆ కుసంస్కారంనుంచి ఘోర తపస్సులు, విద్యాభ్యాసాలు విముక్తి నికలిగింపలేక పోయాయి.

రావణుడు బ్రాహ్మణకులంలో జన్మించాడు. అతడు వైదిక విద్యలుకూడా నేర్చాడు. అతడితోపాటు ఇంద్రజిత్తు (మేఘనాదుడు) కుంభకర్ణుడుకూడా బ్రహ్మనుంచి వరాలు పొందాలనే అభిలాషతో భయంకరమైన తపస్సు చేశారు. తపస్యాకాలంలో వారు ఆర్యఋషి, మునులకంటేకూడా అధికమైన ఆత్మ సంయమాన్ని, ఇంద్రియ నిగ్రహాన్ని సహనశక్తిని చూపించారు కాని దేవతా కృపా కటాక్షం లభించినదే తడవుగా వారి కృత్రిమ యమ, నియమ పూర్వమైన జీవన చర్యలు నశించి వాటిమూలంలో నిక్షిప్తమైవున్న రాక్షస ప్రవృత్తులు జాగృతిపొందాయి. తమ తపస్సు ద్వారా సంపాదించిన అసాధారణ శక్తులను వారు ధర్మ సంరక్షణకు వినియోగించక సంపదిస్తూ సంపదిస్తూ, తమస్వార్థాలకు బలిపెట్టారు, అంతేగాదు, వాటిని సాధనాలుగా ఉపయోగించుకున్నారు. వ్యక్తి పరంపరాగతంగా గాని, లేక జన్మసమయంలోగాని, తామసిక ప్రవృత్తులకు లోనుగాకుండా ఉన్న వక్షంలో తపశ్చర్యలు, యజ్ఞయాగాదికాలు, ధర్మకృత్యాలు, వైదికవిద్యల సాంస్కృతిక ప్రభావం గోచరించగలదు. (కల్చరల్ హెరిటేజ్ ఆఫ్ ఇండియా. 1 వ భాగం, 36 వ పేజీ.)

శాస్త్రగ్రంథాల అనుశీలనద్వారా ఎవడైనా వినయవిధేయతలు, సజ్జనత్వం అలవరచుకున్నప్పటికి, వాడు తన స్వభావాన్ని దాచుకోలేడు. శాస్త్రాధ్యయనం ప్రవృత్తులను మార్చజాలదు—

వినీత వినయస్యాపి ప్రకృతిర్న విధీయతే
ప్రకృతింగూహమానస్యనిశ్చయేనకృతిర్భవా
(7.59(2)126)

కైకేయి ప్రవర్తన

విద్యవైన జన్మజాత ప్రవృత్తుల ప్రభావాన్ని అంగీకరించుటకు ఆనాటి శిక్షణ పేత్తలు, కర్మవాదం, పునర్జన్మ సిద్ధాంతాలనుంచి ప్రేరణ పొందారు. ఈ సిద్ధాంతాలననుసరించి వర్తమాన జీవితంలో గరపబడే శిక్షణకంటే పూర్వజన్మ కర్మఫలం మన మనోసాత్మీకత్వాన్ని, నైతిక ఔన్నత్యాన్ని నిరూపిస్తుంది. కైకేయిలాంటి ఉత్తమగుణ సంపన్నురాలైన ఒక రాజపుత్రిక ఒక సామాన్య గృహిణివలె రాముని అడవులకు పంపవలసినదిగా ఎలా కోరగల్గింది? ఇందులకు కారణం దైవనిర్ణయం, లలాట లిఖితమై వుండవచ్చుననే నిర్ధయానికి రాముడు రాగలిగాడు, అందుచేతనే కైకేయి సన్మార్గాన్ని వదలవలసి వచ్చినది. (2.22.19,20)

మానవులపైన ప్రసరించే వంశపరంపరాగత సంస్కారాలు ఆడవారికి తల్లినుంచి,మగవారికి తండ్రినుంచిసంక్రమిస్తాయని సుమంత్రుడొకచోట పేర్కొన్నాడు. (పితృన్యమను జాయంతే నరామాతర మంగనాః 2.35.28) గుణవంతుడు, సచ్చరిత్రుడైన భరతునికి తల్లియై, రఘుకుల భూషణుడైన దశరథునకు భార్యయై కూడా కైకేయికి తనతల్లినుంచి అధికారలిప్స, స్వార్థం వారసత్వం క్రింద సంక్రమించాయి. (భర్తా దశరథో యస్యాః సామాన్య భరతః సుతః కథంను సాంత్వా కైకేయి తాదృశీ క్రూరదర్శినీ, 3-16-35, అభిజాత్యం హితేమన్యేయథా మాతు స్తథైవచ. నహిసంబాధ్య వేత్తీక్షేంద్రలోకేనిగదితం పదః. 2-35-17).

రాముని శాంత స్వభావం, పవిత్రతను చూచి ముగ్ధుడై సుమంత్రుడు ఆయనతో చెప్పిన మాట లివి: మీరు కష్టాలు అనుభవిస్తూ ఉండడంచూచి బ్రహ్మచర్యం, స్వాధ్యాయం సౌజన్యం నాకు వ్యర్థమని తోస్తున్నది. (నమన్యే బ్రహ్మచర్యస్యా స్వధీతే వా ఫలోదయః. మార్దవార్జవయోర్వాపిత్వాం చ్యేవ్యస్య మాగతమ్. 2-52-17) అనగా దైవ సంకల్పం, ప్రాక్తన సంస్కారాల ఎదుట విద్య, ఉత్తమ శిక్షణ నిష్ఫలమని తోస్తున్నది. వానరవీరుల శౌర్య ప్రతాపాలను ప్రస్తుతిస్తూ వారు నీచస్వభావులైన తల్లులనుంచి జన్మించినప్పటికి గుణవంతులు, శౌర్యవంతులైన తండ్రుల బలపరాక్రమాలు సంప్రాప్తమైనవని వర్ణించారు. వానరప్రతిభైన నలునకు ఆ కళాచాతుర్యం అతని తండ్రియైన విశ్వకర్మనుంచి లభించింది. హనుమంతునకు వాయుదేవుని నుంచి తేజః ప్రభావం, వేగం లభించాయి.

గురుకులాశ్రమాలు

రామాయణ కాలంలో బాలకులను గురువుల పర్యవేక్షణ క్రిందవుంచి తల్లిదండ్రులు వారికి విద్యాబుద్ధులు చెప్పించేవారు. బాలవిద్యార్థులంతా గురువు ఆశ్రమంలోనే నివసిస్తూ, వారి పర్యవేక్షణలో తమ మానసికి వికాసాన్ని పొందేవారు. బాలకులకు మనోమస్తిష్కాల వికాసాన్ని కలుగజేసే భారం తక్కిగా శిక్షణ పొందిన అన్ని విధాల యోగ్యుడైన వ్యక్తికి అప్పగించేవారు. అలాంటి గురువుల జీవితలక్ష్యం విద్య గరపడమే. శిష్యుల ప్రవర్తన ఆదర్శవంతంగా వికసించేందుకు గురువు వ్యక్తిత్వమే ఆదర్శప్రాయంగా ఉండేది.

దశరథ మహారాజు రామలక్ష్మణులను కొంతకాలంపాటు విశ్వామిత్రునికి అప్పగించాడు. కాని రామలక్ష్మణులు అంతకు పూర్వమే తమ విద్యాభ్యాసం పూర్తిచేసి స్నాతకులై వున్నారు. ఆ కారణంచేత విశ్వామిత్రునివద్ద రాజకుమారులు 'గురుకుల విద్య'ను అభ్యసించారని చెప్పడం సబబు కాదు. విశ్వామిత్రునినుంచి వారు పొందినది 'స్నాతకోత్తర విద్య' (పోస్ట్ గ్రాడ్యుయేట్ ట్రైనింగ్) అని చెప్పడం సమంజసంగా ఉంటుంది. విశ్వామిత్రునివద్ద కొద్దికాలమే ఉన్నప్పటికి రామలక్ష్మణులు ఆయన సాహచర్యంతో ఎంతో అనుభవాన్ని గడించారు. జ్ఞానాన్ని సంపాదించారు. అంతేగాదు, ఎంతో పండు మహాత్ముల పరిచయం గల్గడంచేత బుద్ధి వికాసంతోపాటు, పవిత్ర ఆచరణను అభివృద్ధి చేసుకోగలిగారు. అప్పుడు రాముని వయస్సు (ఊనషోడశ వర్షోమే రామో రాజీవలోచనః, 1-20-2) 16 సంవత్సరాలు కూడా దాటలేదు అందుచేత వ్యక్తుల స్వభావాలను, వస్తువుల గుణ విశేషాలను చక్కగా అర్థం చేసుకోగలిగిన పరిపక్వదశను పొందలేదు. పైగా వారిబుద్ధి త్వరగా మార్పు చెందగల సంవేదనాత్మక దశలో వుండేది. బాలకుల స్వభావం చంచలమైనది. వారి సంకల్పశక్తి బలహీనమైనది. వారి ఆలోచనా పద్ధతి నిశ్చయాత్మకమైనదిగా ఉండుట దుర్లభం.

విశ్వామిత్రుని వెంట ఆయన ఆశ్రమానికి వెళ్ళునప్పుడు, రాముని బాల్య చేష్టలు బాగా గోచరించాయి. దారిలో కన్పించే రమణీయ దృశ్యాలు, ఘట్టాలు అతనిలో కుతూహలాన్ని కలుగగజేశాయి ప్రతిసారి అతడు ప్రశ్నలవర్షం కురిపిస్తూ వాటి సమాధానాలకొరకు కౌశిక మునివైపు ఉన్ముఖుడయ్యేవాడు. రామునిమేధలోని వికాసోన్ముఖ ప్రవృత్తులను చక్కగా అవగతం చేసుకొని వాటిని తన ప్రభావంచేత ఉత్తమ మార్గంలో వికసింపచేయుటకు ఆ ముని ఎంతో ప్రయత్నించాడు, అంతేగాదు; ప్రాతఃకాలంలో త్వరగా నిద్రనుంచి లేచి కాలకృత్యాలు తీర్చుకొని, దేవకార్యములను నిర్వర్తించే అలవాటును కౌశికముని రాములో కలుగజేశాడు. ఆయన సాంగత్యం చేతనే నదులు, పర్వతాలు, యిత్యాది రమ్యమైన ప్రకృతి ప్రదేశాలయెడ గౌరవ భావాన్ని రాముడు అలవరచుకున్నాడు.

శిష్యుల అర్హత

ఆనాటి గురువులుకూడా ఉత్తమ సదాచార సంపన్నులు, దక్షతగలవారు, ఉత్సాహవంతులైనవారినే తమ శిష్యులుగా స్వీకరించేవారు. విశ్వామిత్రుడు రాముని చూచినప్పుడు అతడొక వీరుడు. యోగ్యుడైన శిష్యుడు కాగలడని అభిప్రాయం కలిగినందువల్లనే అతనిని తన వెంటతీసుకు వెళ్ళాడు. రాముడు సమస్తమైన విద్యలకు అర్హుడు అని భావించిమే, అతనికి బల, అతిబల అనే విద్యలను నేర్పాడు. (ప్రాదాత్తమ్ తవకాకుత్స్థ సర్వశస్త్రాణి పార్థివ. 1-22-20) వాల్మీకిరామాయణాన్ని గానం చేయుటకు తనశిష్య సమూహంలో లవకుశులే తగినవారని తలంచి వారిని ఎన్నుకొన్నాడు.

ఆనాటి సంఘం, విద్యార్థుల దృష్టిలో గురువు పరమ పూజ్యుడు. తల్లి, తండ్రి, జ్యేష్ఠసోదరునిలాగ గురువు కూడా పితృపంచకంలో ఒకడుగా భావింపబడేవాడు ఎందుకనగా గురువు అన్నిటికంటే ఉత్తమమైన విద్యను దానంచేసేవాడు. (జ్యేష్ఠోభ్రాతాపితావాపి యశ్చవిద్యాం ప్రయచ్ఛతి. త్రయస్తే పితరోగ్నేయ ధర్మేచ పథిచర్తిన 4-18-13) వశిష్ఠుడు తల్లిదండ్రుల కంటే గురువుకు ఉన్నతపదవి నిచ్చాడు. తల్లిదండ్రులు కేవలం మనజన్మకు కారణభూతులు కాని, గురువు మనకు ప్రజ్ఞాచక్షువులను కలిగించేవాడు (పితాహ్యేనం జనయతి పురుషం పురుషర్షభ ప్రజ్ఞాంతదాతి ఆచార్యస్తస్మాత్స గురు రుచ్యతే. 2.111-3) రాముడు తలిదండ్రులవలె గురువు కూడా ఆరాధింపదగినవాడని పేర్కొన్నాడు (అస్వాధీనం కథంచిదైవం పాత్రైరభిరాధ్యతే. స్వాధీనం సమతిక్రమ్యమాతరం పితరం గురుమ్. 2-30-33)

గురువర్గం

విద్యాభ్యాసం. విద్యాబోధన ఈ రెండు ఆనాడు బాగా ప్రచారంలో వుండేవి. రామాయణంలో ఉల్లేఖింపబడిన అనేక రకాల ఉపాధ్యాయులలో గురువు(2-111-3) అనగా తన ఆశ్రమంలో ఉండునట్టి శిష్యుల యెడ పితా పుత్రులపంటి సంబంధం కలిగివుండి, వారి యోగ్యతలకు తగురీతిని శాస్త్రాభ్యాసం చేయించేవాడు. గురువు తర్వాత ఆచార్యుడు (2-111-4), కులపతి (2-116-4) గణింపదగినవారు. కులపతి పర్యవేక్షణలో దూర ప్రదేశాలనుంచి వచ్చిన వందలకొలది విద్యార్థులు విద్యాభ్యాసం చేసేవారు. ఉపాధ్యాయ వర్గంలో 'శ్రోత్రియ'(1-1-1)అనే ఒక శాఖ వుండేది. వారు వంశ పారంపర్యంగా వేదాభ్యాసం చేస్తూ తపశ్చర్యలద్వారా తమ తామసిక ప్రవృత్తులను శమనం చేయగలిగి వుండేవారు. "తాపసగణ" (1-14-12) మనే మరొక శాఖ తపోనిరతులై తమవద్దకు వచ్చేవారికి విద్యను గరపేవారు. వారు వనవాసులు. వారి ఉపదేశాలన్నీ అరణ్యకాలలో గ్రంథస్థాలు చేయబడినవి.శాస్త్రవ్యాఖ్యాతలను "బ్రహ్మవాదు"లని (1-12-5) పిలిచేవారు. ఉపాధ్యాయులు (2-100-14) అనబడేవారు వల్కం పుచ్చుకొని శాస్త్రాలను చెప్పేవారు. లలితకళలను నేర్పు అధ్యాపకులను శిక్షకులని పిలిచేవారు, తుంబురుడు అప్సరసలకు గాన విద్యను నేర్పు శిక్షకుడు. (2-91-18) వరివ్రాజకుడు (3-47-1) నివృత్తి మార్గియై అన్ని ప్రదేశాలు తిరుగుతూ నిర్వేదం వైరాగ్యం వీటిని మానవ జీవితపు సర్వోత్తమమైన లక్ష్యాలుగా ప్రచారం చేసేవాడు. భిక్షుకులు, భిక్షుకురాండ్రుకూడా అప్పుడప్పుడు ఉపదేశాలిచ్చేవారు. (2-91-1) (శ్రీ యస్. వి. వెంకటేశ్వర్లు రచించిన ఇండియన్ కల్చర్ త్రూ దిఏజెస్ 1 వ భాగం. 128-30 పేజీలు.

ప్రాచీన కాలంలో సాధారణంగా ఉపాధ్యాయులకు ఒక నిశ్చితమైన వేతనం వుండేది కాదు. శిష్యులనుంచి నిర్ణీతమైన శుల్కాన్ని తీసుకొంటున్నట్లు మన కెక్కడా ప్రమాణాలు లభించడంలేదు. ఆనాటి గురువులు పౌరోహిత్యం కూడా చేసేవారు. అందుచేత యజ్ఞయాగాది ఉత్సవాలలో వారికి పుష్కలంగా దాన దక్షిణలు లభించేవి.

విద్యార్థి విధులు

జీవితంలో మొదటిదశ బ్రహ్మచర్యాశ్రమం. ఈ కాలమంతా విద్యాభ్యాసానికి వినియోగింపబడేది. ఈ దశలోనే విద్యార్థి సరళ జీవితాన్ని, ఉన్నత భావాలను పెంపొందించుకొనుటలో శిక్షణ ఇచ్చేవారు. విద్యార్థి కుటుంబదశ సంఘంలో ఎటువంటిదైనా కూడా అతడు గురువు ఆశ్రయంలో వుంటూ అప్పటికి కఠిన నియమాలను పాటింపవలసి వచ్చేది. దశరథుని పుత్రులు కూడా ఆనాటి ఆచార ప్రకారం శిష్యవృత్తిని గ్రహించవలసి వచ్చినది. (వేదైశ్చ బ్రహ్మచర్యైశ్చ గురుభిశ్చోపసర్పితః (2-12-34) విశ్వామిత్రుని ఆదీనంలో వున్నంతకాలం రామలక్ష్మణులు రాజకుమారులై వుండి కూడా దర్భలపై శయనించేవారు. (కుశేక సుప్త వహోసులాలిత) కౌశికుని వచనాలతో అనురంజితులైన కారణంచేత వారికిది కష్టంగా గోచరింపలేదు.

విద్యార్థిజీవితంలో ఆత్మానుశాసనం, ఇంద్రియ నిగ్రహాలకు ఆనాడు ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చేవారు. తపస్సులాగ విద్యను కూడా ఉపార్జింప వలసి వచ్చేది. తపస్సులాగ విద్యార్థులుకూడా త్యాగం, సహిష్ణుత పెంపొందించుకోవలసి వచ్చేది. స్నాతకులయ్యేంత వరకు విద్యార్థులు నైష్ఠిక బ్రహ్మచర్య వ్రతాన్ని పాలించేవారు. విద్యపూర్తియైన తర్వాతనే వివాహం చేసుకొనేవారు.

విద్యార్థుల కర్తవ్యాలలో గురువులయెడల శ్రద్ధాభక్తులుకల్గి వుండి వారి ఆజ్ఞలను పాటించడం ప్రధానం ఉండేది. రాముడు తన గురువు ఆజ్ఞను పాలించు నిమిత్తమే తాటకవధకు పూనుకున్నాడు. (జహి మచ్చాసనాన్నృప, 1-25-22) గురువుయెడ శిష్యుడు వినయవిధేయతలు కలిగివుండేవాడు. అంతే గాదు అతడు గురువును సేవించేవారు. ఆశ్రమాన్ని పరిశుభ్రంగా వుంచడం, వంటచెరకు, యజ్ఞ సామగ్రిని ప్రోగుచేయడం శిష్యుని కర్తవ్యమై వుండేవి ఆశ్రమ పరిసర ప్రదేశాల పరిశుభ్రత (3-1-3), చీల్చబడినకర్రలు (3-11-50) పాత్రలు, మృగచర్మం,సమిధలు, కిలాలు, పుష్పప్ప కందమూలాలు, యజ్ఞా గారాలు (3-1-4,5) వర్షనలవల్ల మనకు పై విషయాలలో శిష్యులు చక్కగా శ్రద్ధ తీసుకుంటున్నట్లు బోధపడుతుంది. బ్రహ్మ ముహూర్తంలోనే నిద్రనుంచి లేచి స్నానం, సంధ్యావందనాలు ఈలాంటి నిత్యకృత్యాలు. శిష్యులు ఆచరింపవలసి వచ్చేది.

ప్రాతఃకాల సమయంలో అగ్నిహోత్రం మొదలు గాగల కర్మకాండలు ఎక్కువగా జరిగేవి. తదనంతరం శిష్యులు గురువునకు ప్రణామాలు ఆచరించుటకు వెళ్లేవారు. సాయంకాలంకూడా సంధ్యావందనం లాంటి కృత్యాలు నిర్వర్తింప వలసి వచ్చేది.

విద్యాభ్యాస కాలంలో విద్యార్థులు కఠిన నియమ బద్ధమైన జీవితం గడపవలసి వచ్చేది. భావి జీవితంలో విపరీత పరిస్థితుల ప్రభావంచేత ఏలాంటి సంఘటనల నెదుర్కోవలసి వస్తుందో, వాటి పూర్వాభ్యాసాన్ని విద్యార్థి జీవితంలో పవి చూచేవారు. ఉషఃకాలంలో వడకనుంచి లేచి స్నానం, సంధ్య, జప, హోమాలు, స్వాధ్యాయం, గురుసేవ, ఈలాంటి నిత్య నైమిత్తిక కార్యక్రమాలు విద్యార్థులు శాస్త్ర పారంగతులులై ఉత్తమ ప్రవర్తనను పెంపొందించుకొనుటకు ఎంతో ఉపకరించేవి. విధిపూర్వకంగా దైనందిన అగ్నిహోత్రాలు సంపన్నం చేయుటచేత విద్యార్థులకు పౌరోహిత్యపు విధులలో కూడా చక్కగా శిక్షణ జరిగేది.

అశోక వాటికలో విరహిణి సీతను, హనుమంతుడు ప్రతిపదనాడు పరిచయాని విద్య శీఘ్రంచునట్టు కృశగాత్రురులై వున్నదని వర్ణించాడు. (ప్రతి పత్పాత శలస్య విద్యేవ తనుతాంగత. 5-59-31) "ప్రతిపద" రోజు నెలవు దినమైనట్టు మనం గ్రహించవచ్చు.

పదునారవ సంవత్సరం నాల్యావస్థ సమాప్తికి సూచకంగా భావింపబడేది. అప్పటికి క్షత్రియ కుమారులు సాధారణంగా శస్త్రాస్త్ర విద్యలలో పారంగతు లయ్యేవారు. విశ్వామిత్రుడు దశరథునితో రాక్షసులను వధించి మునుల కుపకారం గల్గించేందుకు రామలక్ష్మణులను తన వెంట పంపవలసినదిగా కోరినపుడు దశరథుడు ఆయనతో నివేదించుకున్నాడు. "వీరికా బాలకులు, 16 సంవత్సరాలు కూడా గడవలేదు. రాక్షసులతో యుద్ధంచేయు నేర్పరితనాన్నికూడా ఇంకా సంపాదించలేకపోయారు. (1-20-28) పైపద్దనలవల్ల మనము తెలుసుకోగలిగేదేమంటే 16 సంవత్సరాలకు కిశోరావస్థ సమాప్తమయ్యేది. ఈ వయస్సులోనేయువకులు యుద్ధకళలో నిష్ణాతులై జీవితమనే కర్మక్షేత్రంలో దూకి విజయం సాధింపగలిగే శక్తిని పొందగలిగేవారు. 25 సంవత్సరాలవరకు బ్రహ్మచర్యాశ్రమాన్ని పాలించవలసినదిగా రామాయణంలో పేర్కొన్నట్టు మన కెక్కడా ప్రమాణాలు లభింపవు.

విద్యాలయాలు

రామాయణ కాలంలో, ఉత్తమ పద్ధతులలో నడుపబడే ఎన్నో విద్యాలయాలు ఉండేవి. ఆనాటి ఆశ్రమాలే శాశ్వతమైన విద్యాకేంద్రాలు నిజం చెప్పాలంటే దేశమంతటా ఆశ్రమాలుండేవి. వాటిలో జ్ఞాన-విజ్ఞాన ప్రవాహాలు వెల్లివిరిసేవి.

అంధముని తన ఆశ్రమంలో వాన ప్రస్థ ధర్మానుసారం భార్యతోపాటు ఏకాంత జీవితం గడిపేవాడు. ఆయన పుత్రుడుకూడా అక్కడే వేదాధ్యయనంలో నిమగ్నుడై వుండేవాడు. రాత్రి నాల్గవజామున అతడు పురిలోనో, లేక దానికిసమీపంలోనో స్థాపింపబడివుండేది. ఆ ఆచార్యుల సద్మం (ఇల్లు)లో శస్త్రాస్త్రాలు సమిత్తం రామలక్ష్మణుల శస్త్రాస్త్రాలు. కవచాలు భద్రపరుచబడి వుండినవి (సర్వత్ర నిహితం సర్వమేతదాచార్యస్య సద్మని, సర్వమాయుధమాదాయ, క్షిప్రమా ప్రజలక్ష్మణ. 2-31-31 ఈ ఆచార్యుడు కోసల రాజకుమారుల గురువు, ఉపాధ్యాయుడునైన సుధన్వుడే అయివుండాలి ఆయన దాశు, మొదలుగాగల అస్త్రప్రయోగంలో నిష్ణాతుడు, అర్థశాస్త్ర విశారదుడుకూడా. ఆయనను ఉచిత రీతిని గౌరవించవలసినదిగా చిత్రకూటంలో రాముడు భరతునకు మరీ మరీ తెలిపాడు, (ఇష్వస్త్రపరసంపన్న మర్థశాస్త్ర విశారదమ్. సుధన్వానముపాధ్యాయం కచ్చిత్వం తాత మన్యసే 2-100-14)

వంశపారంపర్యంగా అయోధ్యకు రాజపురోహితులైన వశిష్ఠుల వారి విద్యాలయం కూడా ఒకటి ఉండేది. రాజకుమారుల సబ్రహ్మచారులు సుయజ్ఞుడు మొదలైన ఈ విద్యాలయ సంచాలకులు, వసిష్ఠుడు వారికి [illegible] ఆదరపూర్వకంగా ఆహ్వానించి పెద్దల పరిచయభాగ్యం, అనేక శాస్త్రాలు [illegible] జ్ఞానాన్ని సంపాదించని విద్యాలయ విధ[illegible] ధర్మాలు విద్యార్థులకంటే ఉపదేశించేవి.

ఆనాటి ఆశ్రమ విద్యాలయాలలో నివసించేవారు సాంఘిక సంబంధంతో సంబంధం గలిగి వుండేవారు. రాముడు తన దీర్ఘవనవాసకాలంలో పడినప్పుడు భరద్వాజమునికి పర్యటనచేసే భిక్షువుల ద్వారా యెప్పటికప్పుడు తెలుస్తూ వుండేవి. ఆ విద్యార్థులు తరచుగా రాజధానికికూడా వెళ్ళి వచ్చేవారు. (సర్వమేతద్విదితం తపసాధర్మచక్షుషా సంపతంతి ఛమే శిష్యాః ప్రవృత్తాఖ్యాః పురీ మిత. 6-124-16) రాముడు అడవులనుంచి వెడుతూ భరద్వాజమునిలో అయోధ్యా సమాచారాలు తెల్పమని కోరాడు. (సోపుత్రధిభి వాదైన్యం భరద్వాజం తపోధనమ్. శ్రుత్వోభి కిచ్చిద్ భగవం సుభిక్షనాయయంపురీ. కచ్చిత్స్వ యుక్తోభరతోతపంత్యాపి మాతరః. 6-124-2)

ఉన్నతవిద్య నభ్యసించే నిమిత్తం ఆనాడు ఒక ఆశ్రమం నుంచి లేక గురువువద్దకు మరొక ఆశ్రమం లేక గురువువద్దకు తమ శాస్త్రజ్ఞానాన్ని, లోకజ్ఞానాన్ని పెంపొందించుకొనుటకు విద్యావిషయక పర్యటనలు చేసేవారు. సిద్ధాశ్రమంలోని మునులు, వారిశిష్యులు తమ కులపతియైన కౌశికుడు కోసల రాజకుమారులైన రామలక్ష్మణుల వెంట జనకుని యజ్ఞమహోత్సవాన్ని తిలకించడానికి పరివార సమేతంగా వెళ్ళారు. ఇదేరీతిగా ఉత్తరకాండలో పర్ణింపబడినట్లు, వాల్మీకి తన శిష్యసమేతంగా రాముని అశ్వమేధ యజ్ఞానికి హాజరయ్యాడు. అదట కూడా ఒకటి ఉండేది. రాజకుమారుల సబ్రహ్మచారులు సుయజ్ఞుడు మొదలైన ఈ విద్యాలయ సంచాలకులు, వసిష్ఠుడు [illegible] సవినయ పూర్వకంగా ఆయనను ఏటువంటి పెద్దల పరిచయభాగ్యం, అనేక శాస్త్రాలు [illegible] ఆదరపూర్వకంగా ఆయనని ఏటువంటి జ్ఞానాన్ని సంపాదించని విద్యాలయ విధ[illegible] ధర్మాలు విద్యార్థులకంటే ఉపదేశించేవి.

ఆనాటి ఆశ్రమ విద్యాలయాలలో నివసించేవారు సాంఘిక సంబంధంతో సంబంధం గలిగి వుండేవారు. రాముడు తన దీర్ఘవనవాసకాలంలో పడినప్పుడు భరద్వాజమునికి పర్యటనచేసే భిక్షువుల ద్వారా యెప్పటికప్పుడు తెలుస్తూ వుండేవి. ఆ విద్యార్థులు తరచుగా రాజధానికికూడా వెళ్ళి వచ్చేవారు. (సర్వమేతద్విదితం తపసాధర్మచక్షుషా సంపతంతి ఛమే శిష్యాః ప్రవృత్తాఖ్యాః పురీ మిత. 6-124-16) రాముడు అడవులనుంచి వెడుతూ భరద్వాజమునిలో అయోధ్యా సమాచారాలు తెల్పమని కోరాడు. (సోపుత్రధిభి వాదైన్యం భరద్వాజం తపోధనమ్. శ్రుత్వోభి కిచ్చిద్ భగవం సుభిక్షనాయయంపురీ. కచ్చిత్స్వ యుక్తోభరతోతపంత్యాపి మాతరః. 6-124-2)

ఉన్నతవిద్య నభ్యసించే నిమిత్తం ఆనాడు ఒక ఆశ్రమం నుంచి. లేక గురువువద్దకు మరొక ఆశ్రమం లేక గురువువద్దకు తమ శాస్త్రజ్ఞానాన్ని, లోకజ్ఞానాన్ని పెంపొందించుకొనుటకు విద్యావిషయక పర్యటనలు చేసేవారు. సిద్ధాశ్రమంలోని మునులు, వారిశిష్యులు తమ కులపతియైన కౌశికుడు కోసల రాజకుమారులైన రామలక్ష్మణుల వెంట జనకుని యజ్ఞమహోత్సవాన్ని తిలకించడానికి పరివార సమేతంగా వెళ్ళారు. ఇదేరీతిగా ఉత్తరకాండలో పర్ణింపబడినట్లు, వాల్మీకి తన శిష్యసమేతంగా రాముని అశ్వమేధ యజ్ఞానికి హాజరయ్యాడు. అదట కూడా ఒకటి ఉండేది. రాజకుమారుల సబ్రహ్మచారులు సుయజ్ఞుడు మొదలైన ఈ విద్యాలయ సంచాలకులు, వసిష్ఠుడు [illegible] సవినయ పూర్వకంగా ఆయనను ఏటువంటి పెద్దల పరిచయభాగ్యం, అనేక శాస్త్రాలు [illegible] ఆదరపూర్వకంగా ఆయనని ఏటువంటి జ్ఞానాన్ని సంపాదించని విద్యాలయ విధ[illegible] ధర్మాలు విద్యార్థులకంటే ఉపదేశించేవి.

ఆనాటి ఆశ్రమ విద్యాలయాలలో నివసించేవారు సాంఘిక సంబంధంతో సంబంధం గలిగి వుండేవారు. రాముడు తన దీర్ఘవనవాసకాలంలో పడినప్పుడు భరద్వాజమునికి పర్యటనచేసే భిక్షువుల ద్వారా యెప్పటికప్పుడు తెలుస్తూ వుండేవి. ఆ విద్యార్థులు తరచుగా రాజధానికికూడా వెళ్ళి వచ్చేవారు. (సర్వమేతద్విదితం తపసాధర్మచక్షుషా సంపతంతి ఛమే శిష్యాః ప్రవృత్తాఖ్యాః పురీ మిత. 6-124-16) రాముడు అడవులనుంచి వెడుతూ భరద్వాజమునిలో అయోధ్యా సమాచారాలు తెల్పమని కోరాడు. (సోపుత్రధిభి వాదైన్యం భరద్వాజం తపోధనమ్. శ్రుత్వోభి కిచ్చిద్ భగవం సుభిక్షనాయయంపురీ. కచ్చిత్స్వ యుక్తోభరతోతపంత్యాపి మాతరః. 6-124-2)

ఉన్నతవిద్య నభ్యసించే నిమిత్తం ఆనాడు ఒక ఆశ్రమం నుంచి. లేక గురువువద్దకు మరొక ఆశ్రమం లేక గురువువద్దకు తమ శాస్త్రజ్ఞానాన్ని, లోకజ్

10

రైవతకాద్రి సౌందర్యాన్ని సారథిదారుకుడు కృష్ణుని కింకా వర్ణించి చెప్తున్నాడు:

"తన బిడ్డలవంటివి కదా ఈ నెలమేళ్ళు; తన ఒడిలో పొరలి ఆడుకొన్నవి. ఇలాంటి విన్నుడు తమ నాథుని కలనుకొనుటకై బయలుదేరి వేడిపోతున్నవి.

అది చూచి ఈ పర్వతరాజు వాత్సల్యంతో విలపిస్తున్నాడేమో అన్నట్లుగా ఇక్కడి ఏడులు అతికరుణంగా ఆక్రోశిస్తున్నవి.

మధుపాలనే విటుల చుంబనాలను పొందనవి, కొమ్మలతో రెమ్మలతో వంగినవి అయిన అనేకవృక్ష వంక్తులీ కొండ అధిత్యకలపై ఒప్పారుతున్నవి ఇక్కడ లతలనుండి పుష్పాది అనవరతం రాలుతున్నది. పండి పత్రనైన లతలు రాలుతున్న అపుష్పరజంతో ఈ పర్వత నితంబం కపిశవర్ణ రంజితమై అలరారుతున్నది.

ఈ కొండ పైభాగం నుండి ఉపత్యకలపై నీరువచ్చి పడుతున్నది. అతి దీర్ఘమైన మత్తమాతంగ హస్తంలా ఆ ప్రవాహం పడుతున్నది. అందులో సిందూరాది వర్ణాలు కలగలసి ఆడేవో ఒక సింగారం సమకూరుతున్నది.

అనేక రత్నాలతో అనువిద్ధమైన ఆ ప్రవాహం, పైకి ప్రసరింపజేసిన కాంతిపుంజం ఇంద్ర ధనుస్సులా వెలుగొందుతున్నది.

ఈ నగాధిరాజు శిఖరములనే శిఖలలో విచిత్ర వర్ణ సమేతములు, వికసితములు అయిన కిల్పవృక్ష కుసుమములు గుంపితములైనట్లున్నవి.

పెద్దవై వ్రేలాడుతున్న నెమలి పురుల దండల నీ కొండతలలో ముడుచుకొన్నదా అనిపించు నవి.

ఇదొక భోగభూమి

అత్యుత్తమములు, మందరాద్రినుండి విచ్చేసిన అమరులతో సమానులు అతి రక్తి తామరస సమాన నేత్రులు, భోగులు అయిన ప్రేమికులు తమ భార్యలతోపాటుగా వచ్చి, అనురాగం పొంగిపోతుండగా ఈ కొండలో నవ రతి సుఖాలను జుబ్బన జూరలుగా అనుభవిస్తూ ఉంటారు.

ఈ కొండ ఉన్నదే ఆ దెన్ని భోగాలనో అనుభవిస్తున్నది సుమా! పువ్వుల తెరను తనపై కప్పుకొంటున్నది. ఆ తెరలో తిరుగుతున్న పావురాల కంఠశ్రేణి మించిన నవ నీరద పటలాలను చూడగా ఏమనిపించునో చెప్పనా! ఈ కొండ పూలవలువను పైన కప్పుకొని ఆగురు ధూపాన్ని తన అవయవాలన్నిటికి తాకునట్లుగా వేసుకుంటున్నదేమో అనిపించునుకదా!

ఔనుమరి! పూలన్నీ పూచి ఉండడంతో అదొక పూలబట్టను కప్పుకున్నట్టున్నదా! మరి నల్లని మబ్బులు ధూపధూమంలా పరివ్యాప్తులై ఉన్నవా!

ఆలాంటప్పుడు పై ఊహ పొడసూపడంతో అచ్చెరు వేమున్నది?

ఈ ధరాధరంపై రకరకాల మణులున్నవి. వాని రంగులు కూడా రకరకాలవే. ఆ రంగురంగుల వెలుగులన్నీ ఒకటితో నొకటి కలిసి చిత్ర విచిత్రకాంతులను వెదజల్లుతున్నవి.

ఈ నానావర్ణ రత్నప్రభలన్నీ ఆకసంపై పడి అద్భుతమైన వర్ణచిత్ర మొకటేదో ఏర్పడుతున్నది.

ఆ చిత్రాన్ని చూచిన గగన సంచారులైన దేవతలు, ఇదేమిటిది ఏ గోడా, ఏ ఆధారం లేకనే అంబరంపై ఇంత ఆశ్చర్యకరమైన చిత్రరచనను గీసినారేమిటి? ఎంతచిత్రం? అని అబ్బురపోతుంటారు.

మందమారుత ప్రసారంతో చల్లగానున్న ఈ నగశిఖరాలపై అతి సుఖవంతులైన పుణ్యాత్ములు క్రీడిస్తూ వుంటారు.

వారికేమో సిరు కురిసి వెల్లనై పోయిన మబ్బులు తెర వలె పట సంవ్యాపించి, ఎంతో సంతోషాన్ని చేకూర్చుతూ ఉంటాయి క్రీడాలాలసుల కీ మబ్బుతెర ముదావహ మగునుకదా!

ఇదొక యోగభూమి కూడా

అటని ఈ అద్రి కేవలం సుఖలాలసులైన వారికి భోగభూమి మాత్రమే అనుకొనవీలులేదు. ఇది మోక్షభూమికూడా అవును. నందికిశోరా!

మైత్రి, కరుణ, ముదిత, ఉపేక్ష అనే చిత్త పరికర్మలను తెలుసుకున్న యోగులిక్కడ అనేకు లున్నారు.

పుణ్యవంతులయెడ మైత్రి అర్తులయెడ కరుణ, సుఖులయెడ ముదిత – సంతోషం పాపులయెడ ఉపేక్ష – ఔదాసీన్యం అనే చిత్తవృత్తులతో తమ మనసులను శోధించుకున్నవారు ఆ యోగులు

అంతేకాక, చిత్తక్లేశాలను దూరీకృతం చేసుకున్నవారుకూడా, అశాశ్వతములైనవానిని శాశ్వతాలనుకోవడం, అనాత్మలైన దేహేంద్రియాదులలో ఆత్మబుద్ధి దీనినే అవిద్య అంటారు. అలాగే అస్మితమనే చిత్తక్లేశం, అహంకారమవుతుంది: రాగం అంటే విషయాపేక్ష. రోషం అనిష్ట వస్తువులపై క్రోధం; కార్యాకార్యాలయందు అభినివేశం-ఇవే అవిద్య, అస్మితం, రాగం ద్వేషం. అభినివేశం అనే పంచచిత్తక్లేశాలు వీనిని జయించిన వారాయోగులు.

వీటన్నింటివల్ల యోగధురులై ప్రకృతి పురుషుల విభిన్నతను యోగులు తెలుసుకుంటారు.

ఆ తర్వాత ఆ భిన్నత్వాన్ని కూడా నిరోధించి, స్వయంప్రకాశత్వ ఖ్యాతినందుటకై ఆ యోగు లిక్కడ ఎందరో సమాధిగతులై తపస్సు చేసుకుంటూ ఉంటారు వాసుదేవా? ఈ పర్వతమహిమ ఏమని చెప్పను!

సౌందర్య రమణీయతా హేల

తరు విట పాంతరాలనుండి సూర్యమయూఖాలు ఇక్కడి మరకత మణిమయ భూములపై పడుతున్నవి కదా? వానిలో ప్రకాశించే అణురేణుజాలం అవసితములైన మయూరముల కంఠశోభను వెలార్చుతూ వెలిగిపోతుండడం కనబడలేదా కృష్ణా!

ఈ కొండపై తుమ్మెదబారులు కనుగొనుము. ఆభ్రమర పంక్తి అతి శ్యామలమై, అతి చంచలమై కానవస్తున్నది - అదేమో కలమధుర వీణాస్వానం వలె ఝుమ్మని మ్రోగుతూ సంగీతం చేస్తున్నది.

ఇలాంటి సంగీతం తమ ముందు ఆరంభం కాగా, ఎంత మానవతి అయిన కాంత అయినా వెంటనే కరగిపోయి తన కాంతునికి లొంగిపోక తప్పదయ్యా స్వామీ! ఈ మధుప సంగీతమంత రాగోద్దీపకం మరి! అది విని ఏతన్వంగి తన చెలువుని చేరక కోపంతో దూరంగా ఉండిపోగలదు?

ఇక్కడి సానువు లేదో మహాప్రతాన్ని పరిపాలిస్తున్నట్టుగా ఉన్నవి ప్రభూ!

రాత్రులందేమో చంద్రకిరణహతాలై ఇక్కడి చంద్రకాంతశిలలు కరగి నీరై ప్రవహిస్తాయికదా! వానిలో ఈ సానువులు అభిషేకం పొందుతున్నవి.

మరి పగలేమో సూర్యకిర సంతానంతో ఉల్లసిల్లి సూర్యకాంతమణులు మంటలు చిమ్ముతుండగా ఆ అగ్నిలో అభిషిక్తము అవుతున్నవి.

అందువల్లనే ఇవి మహాతపస్సు నేదో నియమంతో ఆచరిస్తున్నవా అనిపించును—

ఇక్కడ ఎన్నెన్ని మహాసరస్సులు కలవు. వానిలో జలసమృద్ధి ఏమని చెప్పను? అవి పవన ప్రభూత వేగంతో సంక్షోభం చెందుతున్నవి. వానిలో హంస సారసాది పక్షులు నిత్యం విహరిస్తూ ఉంటున్నవి. అధిక కూల్చెనుకదా అన్న కోపంతో ఆ సర్పం పయశ్శ్రీ సముపేతములు గనుకా, పవనజ వేగ సముపనీతాలు గనుకా, రామలక్ష్మణ సహితాలు గనుకా ఇక్కడి ఆ సరస్సులు వాల్మీకి వాక్తుతో సాదృశ్యం పొందుతున్నవి.

(అధిక - పయ అని ఒకసారి, అధి-పయ అని ఒకసారి విభాగంతో శ్లేష; అలాగే రామ అంటే రమణుడని, లక్ష్మణ మలంటే సారస యువతులని అర్థశ్లేష.-వీనిలో వాల్మీకి వాక్కుతో సాధర్మ్యం)

ఈ మహీధరంపై మాతంగ కలభములు విన్నవిడిగా విహరిస్తూ ఆనందంతో ఉప్పొంగిపోతున్నవి. అందువల్లనే మధుర భీషణంగా పదే పదే అవి బృంహితము దానర్చుతున్నవి.

చమర్యాది మృగ సుమనోహరం

ఇందలి ఏ వనంలో చూచినా చమరీ మృగాలు గుంపులు కట్టుకొని తిరుగాడుతూ కానవస్తున్నవి. ఎటు చూచినా ఇక్కడి కనకరత్న భూముల కమనీయ కాంతులు నయనానందకరంగా ప్రసరిస్తున్నవి.

ఇక్కడి గాలి ఎంత కమ్మనిదని! వెదురు పొదలు కావలసినన్ని ఉన్నవి కదా ఇక్కడ! ఆ వెదుళ్ళలో దూరి వాని రంధ్రాలను పూరించి సువనోహర సంగీతం కల్పిస్తున్నదీ మారుతం. అంతేనా? లలితాతి లలితములైన కంబళమృగాల వున్నిపై తవిలి మృదుత్వం సంపాదించుకుంటున్నది.

అంతేకాదు, కస్తూరీ మృగాలతో ఒరసికొని పోతూ ఆ సుగంధాన్ని పుణికి పుచ్చుకుంటున్నది. ఈ విధంగా కమ్మని పాటలతో, మెత్తని మార్దవంతో, గుమ్మనే సువాసనలతో గుబాళిస్తూ ఇక్కడి గాలి రాగవంతుని వలె అధికాధిక విషయాసక్తిని వెలార్చుతున్నది సుమా?

ఇక్కడ మరొక విశేషమున్నది నిశాంపతీ! అవధరించు.

మబ్బుగుమ లిక్కడ ఎన్నెన్నిమాయలు చేస్తున్నవని!

ఈ పర్వత సానువులపై విహరించే యువతీ యువకుల ప్రీత్యర్థం ఈ మబ్బులు సూర్యుని పొడ కానరాకుండా అడ్డుపడుతున్నవి. పగటినే చిమ్మచీకటి క్రమ్ముకొనజేసి రాత్రిగా మార్చివేస్తున్నవి మరి వారంతట సురత క్రీడాలోలురు కాగా ఆ శ్రమతో పొడమిన అలసతను తొలగించి చల్లదనంతో వారికి సమ్మోదం చేకూరుస్తున్నవి కూడా!

ఇక్కడ జరిగే చిత్రాలెన్నని విన్నవించను!

చిత్రవిచిత్ర సముచ్చయం

బాగా పూతవట్టి విరగబూసిన చెట్టుపై ఒకపాము నివాస మేర్పరచుకున్నది. తన నివాస స్థానంగా వున్న ఆ చెట్టును మదధారలు స్రవిస్తున్న మత్తమాతగ మొకటి వచ్చి విజిచి వైచినది. తన కొంపను కూల్చెనుకదా అన్న కోపంతో ఆ సర్పం తీవ్ర విషాగ్నులను వెదల గ్రక్కుతున్నది కృష్ణా!

మంచుతో అతి శీతలంగా ఉండే హిమాలయంలో ఈశ్వరు నంతటివాడు మాంచి దట్టమైన ఏనుగుచర్మం కప్పుకొని గానీ పడుకొనలేక పోతున్నాడు. శివునంతటివాని కా హిమవంతంలో ఆ అవస్థ తప్పడం లేదు. మరి ఈ పర్వత రాజ మలాంటిది కాదు కేశవా! ఎందుకు వనికిరాని అకించనుడైనా సరే. సర్వర్తువులలోను సుఖవంతమై హాయిని చేకూర్చే ఈ అద్రిపై ఏమీ లేకనే నివసిస్తున్నాడు. అయినా అతనికి ఏ ద్వంద్వ దుఃఖమూ కలగడంలేదు

ఆ పరిమలకంబె ఈ మల మిన్న కదా మరి!

ఈ నగరాజు రూపం చూడవయ్యా వాసుదేవా?

నవ నవోన్మేషములైన వన వంక్తులలో మధ్యభాగంలో నలు పెక్కిన స్వచ్ఛస్ఫటిక కటక భూములతో ఈ పర్వతేంద్రుడు నాగభూషణముల పెట్టుకొని భస్మావలేపంతో తెల్లపడిపోయిన శూలపాణిని సరిపోలుతున్నాడు చూడు ప్రభూ!

ఇంత రమణీయ పర్వత సీమను చూచిమన సేనావార మెంత ఆనందిస్తున్నదో!

సేనావార విహారం

అటూ ఇటూ ఈ కొండ అరియలపై విరిసిన తామరలతో నిండిన నదములనుచూచి. వారందులో మునిగి జలక్రీడలాడి తమ ఆతపశ్రమను అపనయించుకుంటున్నారు. వెనువెంటనే స్నానానంతరం బంగరు తొడవులను పెట్టుకొని కళకళలాడుతున్నారు.

అంతే కాదు, మన యాదవులిక్కడి సరసమైన ఇక్షు రసమధువులను గ్రోలుతున్నారు అందులో కైపెక్కి సంభోగాసక్తులై రహస్య స్థలాలలో చేరి తమ ప్రియతమల వలువలను లాగివేస్తున్నారు మాధవా?

ఏదో చీకటిగా నుండును కదా అని ఆ రమణీ రమణులు సంభోగా కాంక్షులై కాంచన కందరాలలోనికి దూరిపోయినారు. అక్కడనేమో ఈ ప్రియులు తమ రమణుల వసనాలను దుల్చివేసినారు.

మరి సూర్యు డెదురుగా లేడు. కాని అతని కిరణజాలం ఆ కందరాల ముందున్న వెండిగోడలపై పడినది. అందులో ప్రతిఫలించి ఆ వెలుగులు గవులలోనికి దూరినవి. అక్కడున్నవి తిమిరచ్ఛటలను పూర్తిగా తొలగించివేసి పట్టపగలు చేసివైచినవి.

ఆ వెలుగున వలువలు గోల్పోయిన వెలదులు సిగ్గుపడిపోతున్నారయ్యా వెన్నదొంగా? ఎదుట లేకనే సూర్యుడు వారిని లజ్జావనత వదనులను చేస్తున్నాడయ్యా గోపకిశోరా!

ఇదిగో కృష్ణా! ఈ పర్వతేంద్రుడు నీవు వచ్చితివని ఎదురేగి వస్తున్నాడు చూడవయ్యా-

కొండ కొమ్ములనుబోని పెనుమబ్బులు-తీవ్ర మారుతో ద్ధూతాలై మన బలభద్రుని నీలవసనంతో సమానమైన ఈ మబ్బులు లీలా విలాసంగా ముందుకు వస్తున్నవి కదా. వానిని చూచినప్పుడు ఈ రైవతకాద్రి నిన్ను చూచి లేచి ఎదురేగి వస్తున్నట్టుగా లేదా మాధవా!"

అని దారుకుడు శ్రీ కృష్ణునికి రైవతకాద్రి నుద్ది చెప్పి మిన్నకున్నాడు.

ఇది చతుర్థ సర్గ.

"భారత రత్న"

శ్రీ విశ్వేశ్వరయ్య జీవిత విశేషాలు

కీర్తిశేషులు శ్రీ మోక్షగుండం విశ్వేశ్వరయ్య

శ్రీ మోక్షగుండం విశ్వేశ్వరయ్య కోలారు జిల్లాలోని ముడెనహళ్ళి గ్రామంలో 1861 వ సంవత్సరం సెప్టెంబర్ 15 వ తేదీన జన్మించారు. ఆయన చిన్ననాటి విద్యాభ్యాసం చిక్‌బల్‌పూర్‌లో జరిగింది. ఆ సమయంలో కూడా ఆయన క్రమబద్ధమైన జీవితాన్ని గడపడం, కష్టించి పనిచేయడం అలవరచుకున్నారు.

శ్రీ విశ్వేశ్వరయ్య జీవితాన్ని తీర్చిదిద్దడంలో ఆయన తల్లిచేసిన కృషి గణనీయమైనది. శ్రీ విశ్వేశ్వరయ్య తండ్రి ప్రముఖ పండితుడు ఆయన ఎప్పుడు ప్రాచీన గ్రంథాలను చదవడంలోను, దేశంలోని వివిధ ప్రాంతాలలోగల పవిత్ర స్థలాలను దర్శించడంలోను కాలం గడిపేవారు.

శ్రీ విశ్వేశ్వరయ్య 15 వ ఏటనే ఆయన తండ్రి స్వర్గస్తులయ్యారు.

తర్వాత 1875 వ సంవత్సరంలో శ్రీ విశ్వేశ్వరయ్య బెంగుళూరులో వున్నత విద్యాభ్యాసం ప్రారంభించి 1881 వ సంవత్సరంలో బి. ఏ. డిగ్రీ తీసుకున్నారు. అప్పటి కాయన గృహజీవనం సుఖప్రదంగా లేదు. వుండడానికి ఇల్లుగాని, జీవించడానికి అవసరమైన డబ్బుగాని ఆయనకు లేవు. అందువల్ల తప్పనిసరిగా ఆయన ఒక కూర్గి కుటుంబంలోని పిల్లలకు ప్రయివేటు చెబుతూ వారి ఇంట్లోనే వసతి ఏర్పరచుకొనవలసి వచ్చింది.

ఆ రోజులలో శ్రీ విశ్వేశ్వరయ్య తెల్లవాడుకూడానే లేని ఆ పిల్లలకు ప్రయివేటు చెప్పి అటుపిమ్మట తన మేనమామగారి యింటికి వెళ్ళి భోజనంచేసి కాలేజీకి వెళ్ళేవాడు.

విశ్వేశ్వరయ్య నడవడిక, శక్తిసామర్థ్యాలు అక్కడి కాలేజీ ప్రిన్సిపాల్‌ను బాగా ఆకర్షించినందున ఆయన విశ్వేశ్వరయ్య పట్ల చాలా అభిమానం చూపేవారు. ఈ అభిమానానికి చిహ్నంగా తనస్వంత డిక్షనరీ నొకదానిని ఆ ప్రిన్సిపాల్ విశ్వేశ్వరయ్యకు బహూకరించారు. ఈ రోజుకు కూడా ఆ పుస్తకం విశ్వేశ్వరయ్య బల్లపై వున్నది. ఆ ప్రిన్సిపాల్ బహూకరించిన రెండు స్వర్ణపతకాలు కూడా విశ్వేశ్వరయ్య గారి వద్ద భద్రంగా వున్నవి.

బి. ఏ. డిగ్రీ పూర్తి అయిన తర్వాత అప్పటి మైసూరు దివాన్ శ్రీ రంగాచార్యులు విశ్వేశ్వరయ్యకు స్కాలర్‌షిప్‌ను మంజూరు చేసి ఉన్నత విద్యాభ్యాసం నిమిత్తం ఆయనను పూనా పంపించారు, దానితో విశ్వేశ్వరయ్య పూనా సైన్సుకాలేజీలో చేరి 1883వ సంవత్సరంలో ఇంజనీరింగ్ డిగ్రీ తీసుకున్నారు ఈ పరీక్షలో ఆయన బొంబాయి రాష్ట్రంలో ప్రథమడుగా ఉత్తీర్ణు లయ్యారు.

తర్వాత విశ్వేశ్వరయ్య బొంబాయి ప్రభుత్వ పబ్లిక్ వర్క్సు శాఖలో అసిస్టెంట్ ఇంజనీరుగా జేరారు. అక్కడ చాలాకాలం పాటు పనిచేసిన తర్వాత తాను చేసే ఇంజనీర్ కాగల అవకాశం లేనందున 1908 వ సంవత్సరంలో సూపరింటెండింగ్ ఇంజనీర్‌గా ఆ సర్వీసునుంచి రిటైరయ్యారు.

బొంబాయిలో ఆయన ఉద్యోగం చేసిన 24 సంవత్సరాలకాలంలోను ఇంజనీరింగ్ రంగంలో గణనీయమైన సేవ చేశారు.

యంత్రాలు మొదలైనవాటిని ఆయనే స్వయంగా కనిపెట్టి రూపొందించేవారు. ఆయన కనిపెట్టిన ఆటోమాటిక్ గేట్ల విధానం మూలంగా పూనా నగరానికి సరిపడినంతగా మంచినీరు సప్లయిచేసే అవకాశం లభించింది.

సీటిపారుదల కార్యక్రమాలకు రొటేషన్ పద్ధతిపై పది రోజుల కొకసారి నీరు విడిచి పెట్టే విధానం అప్పటికి పూనాలో అమలులో వున్నది.

లోకమాన్య బాల గంగాధర తిలక్‌వంటి రాజకీయ వేత్తలతోసహా ఈ విధానాన్ని చాలామంది ప్రతిఘటించారు. అప్పుడు శ్రీ విశ్వేశ్వరయ్య ఈ సమస్యపట్ల ఆసక్తిగల వారందరితో ఒక సమావేశం ఏర్పాటు చేసి ఈ రేషనింగ్ పద్ధతిని వివరించడంద్వారా ఈ సమస్యను పరిష్కరించారు.

రైతులే ఈ విధానాన్ని కొనసాగించవలసినదని, అవసరమైన సహాయాన్ని ప్రభుత్వం అందచేయగలదని ఆయన ఆ సమావేశంలో చెప్పగా సమావేశంలో పాల్గొన్న వారంతా రేషనింగ్ పద్ధతికి అంగీకరించి ప్రభుత్వమే దానిని కొనసాగించా లన్నారు.

ఇండియాలో సీటి పారుదల సౌకర్యాలను అభివృద్ధి పరచడానికి తీసికొనెదగు చర్యలను సూచించేనిమిత్తం 1901 వ సంవత్సరంలో ఇండియా ప్రభుత్వం సర్ కోలిన్-సి-స్కాట్ మాంక్రిఫ్ అధ్యక్షతను ఒక కమిషన్‌ను నియమించింది.

ఈ కమిషన్ ఉపయోగార్థం బొంబాయి రాష్ట్రంలో సీటి పారుదలను గురించి విశ్వేశ్వరయ్యగారి రొక మెమొరాండంను సిద్ధపరచారు. ఆ కమిషన్ దానిని పరిశీలించి సీటి పారుదల పథకాన్ని మరింత పొదుపుగాను, లాభదాయకంగాను, ప్రజాదరణ పొందే విధంగాను రూపొందించవలసినదిగా విశ్వేశ్వరయ్యగారిని కోరింది.

మూడు మాసాల కాలంలో ఆయన 'సీటి పారుదలలో బ్లాక్ విధానం' అన్న పేరుతో ఒక పథకాన్ని సిద్ధం చేశారు. ఈ పథకం సమగ్రంగా వున్నదని ఆ కమిషన్ అభిప్రాయపడింది.

ఇంతేకాక ఈ పథకాన్ని అమలు జరిపించడానికి కూడా అది సిఫారసు చేసింది.

సీటి పారుదల ప్రయోజనాలను ఎక్కువ

[మిగతా 8 వ పేజీలో]

ఫరా, డ్రెయినేజి పథకాలను నిర్వహించే నిమిత్తం 1893 వ సంవత్సరంలో విశ్వేశ్వరయ్య గారిక్కడికి ఆహ్వానించబడ్డారు.

సీటిపారుదల కార్యక్రమాలకు రొటేషన్ పద్ధతిపై పది రోజుల కొకసారి నీరు విడిచి పెట్టే విధానం అప్పటికి పూనాలో అమలులో వున్నది.

లోకమాన్య బాల గంగాధర తిలక్‌వంటి రాజకీయ వేత్తలతోసహా ఈ విధానాన్ని చాలామంది ప్రతిఘటించారు. అప్పుడు శ్రీ విశ్వేశ్వరయ్య ఈ సమస్యపట్ల ఆసక్తిగల వారందరితో ఒక సమావేశం ఏర్పాటు చేసి ఈ రేషనింగ్ పద్ధతిని వివరించడంద్వారా ఈ సమస్యను పరిష్కరించారు.

రైతులే ఈ విధానాన్ని కొనసాగించవలసినదని, అవసరమైన సహాయాన్ని ప్రభుత్వం అందచేయగలదని ఆయన ఆ సమావేశంలో చెప్పగా సమావేశంలో పాల్గొన్న వారంతా రేషనింగ్ పద్ధతికి అంగీకరించి ప్రభుత్వమే దానిని కొనసాగించా లన్నారు.

ఇండియాలో సీటి పారుదల సౌకర్యాలను అభివృద్ధి పరచడానికి తీసికొనెదగు చర్యలను సూచించేనిమిత్తం 1901 వ సంవత్సరంలో ఇండియా ప్రభుత్వం సర్ కోలిన్-సి-స్కాట్ మాంక్రిఫ్ అధ్యక్షతను ఒక కమిషన్‌ను నియమించింది.

ఈ కమిషన్ ఉపయోగార్థం బొంబాయి రాష్ట్రంలో సీటి పారుదలను గురించి విశ్వేశ్వరయ్యగా రొక మెమొరాండంను సిద్ధపరచారు. ఆ కమిషన్ దానిని పరిశీలించి సీటి పారుదల పథకాన్ని మరింత పొదుపుగాను, లాభదాయకంగాను, ప్రజాదరణ పొందే విధంగాను రూపొందించవలసినదిగా విశ్వేశ్వరయ్యగారిని కోరింది.

మూడు మాసాల కాలంలో ఆయన 'సీటి పారుదలలో బ్లాక్ విధానం' అన్న పేరుతో ఒక పథకాన్ని సిద్ధం చేశారు. ఈ పథకం సమగ్రంగా వున్నదని ఆ కమిషన్ అభిప్రాయపడింది.

ఇంతేకాక ఈ పథకాన్ని అమలు జరిపించడానికి కూడా అది సిఫారసు చేసింది.

సీటి పారుదల ప్రయోజనాలను ఎక్కువ

[మిగతా 8 వ పేజీలో]

రాశిచక్రం

కు	బు ర శు		
గు			రా
	రాశిచక్రం		
శ కే			

15-4-62 మొదలు 21-4-62 వరకు

మేషం: (అశ్వని, భరణి, కృత్తిక 1 వ పా)

చాలారోజులనుంచి పరిష్కారానికి రాకుండా ఉంటున్న వ్యవహారాలు, ఈ సమయంలో తేలికగా పరిష్కారానికి వస్తవి; ఇందువల్ల మీకు అనుకూలత కలుగుతుంది; మనశ్శాంతి ఏర్పడుతుంది. ఆరోగ్యం విషయంలో జాగ్రత్తగా ఉండండి. స్థిరాస్తి మూలంగా పెద్ద మొత్తాలలో, చేతికి డబ్బు వస్తుంది. ధర్మ, పుణ్యకార్యాలు, మీ పెద్దరికం క్రింద నెరవేరుతవి. బంధు, మిత్రులు రాకలు పోకలు ఎక్కువగా జరగడంవల్ల ఖర్చులు పెరుగుతవి. ధనాదాయం పరిమితంగా ఉండడంవల్ల డబ్బు సర్దుబాటులో శ్రమ కనబడుతుంది, వృత్తిలో బాధ్యతలు, శ్రమ ఎక్కువ అవుతవి. యంత్రశాలల అభివృద్ధి ఆలోచనలు ఫలితానికి వస్తవి. 17, 18 తేదీలలో అగ్ని, ఆయుధాలు మొదలయిన వాటివల్ల గాయాలు; త్రిప్పలు; పుణ్యకార్యాలు.

వృషభం (కృత్తిక 2, 3, 4 పా; రోహిణి, మృగ 1,2 పా)

సంఘంలో, సాటివారిమధ్య గౌరవం పెరుగుతుంది. గౌరవాన్ని కాపాడుకోడానికి అనేక రకాలయిన బాధ్యతలను పైన వేసుకొని క్రమపడడం జరుగుతుంది. వేళకు ఆహారం, నిద్ర సరిగా అమరకపోవడంవల్ల దేహ దార్ఢ్యం తృప్తికరంగా ఉండదు. ప్రభుత్వంతో సంబంధం ఉన్న వ్యవహారాలలో ఖర్చులు. త్రిప్పట ఎక్కువ అవుతవి. ఈవారం దూరపు ప్రయాణాలు తప్పనిసరిగా చెయ్యవలసి వస్తుంది. చెవిలో నొప్పి, చీము మొదలయిన ఉపద్రవాలు కలుగుతవి. దనం, పట్టు గలవారిని కొందరిని భాగస్తులుగా చేర్చుకొని, యంత్రాశాలలుపెట్టి వ్యాపారాలు సాగిస్తాడు. ఈ వారం రెండవ సగంలో విందులు, వినోదాలు మొదలయిన ఎక్కువ. ఉద్యోగంలో చిన్న చిన్న పెరుగుదలలు కొన్ని కనబడుతవి, 15, 16 తేదీలలో విషకీటకాదులవల్ల బాధలు; తీరికలేని కార్యక్రమాలు; దొంగల ఉపద్రవాలు.

మిథునం (మృగ 3, 4 పా, ఆర్ద్ర, పునర్వసు 1,2, 3 పా.)

మీ కుటుంబంలోనివారు, మీ కార్యకలాపాలకు అడ్డువస్తూ ఉండడంవల్ల కొంత చికాకుగా ఉంటుంది. కాని. ముఖ్య గ్రహబలం బాగా అనుకూలంగా ఉండడంవల్ల, మీ కార్యక్రమాలకు భంగం ఏర్పడదు; మధ్యలో వస్తూవుండే, ఆటంకాలను దాటి ఒక ఒడ్డు పట్టుతవి, హోదా, గౌరవాల ప్రాబల్యం బాగుంటుంది, బుద్ధి, సహన బలాలవల్ల సర్కారు వ్యవహారపు బెదరలలో నుంచి బయట పడగలుగుతారు. వ్యవహార, వ్యాపార ప్రాధాన్యంగల విదేశ ప్రయాణాలవంటి దూరపు ప్రయాణాలు చేయడం జరుగుతుంది కొత్త వ్యాపారం ఆరంభించుతారు నూనెలు నూనెగింజల వ్యాపారాలలో ఎక్కువ లాభకరంగా ఉంటుంది. పాడి, వ్యవసాయ పశువుల క్రయ, విక్రయాలలో కొద్ది నష్టం వస్తుంది. కాబట్టి, వీలయినంతవరకు జాగ్రత్తగా ఉండండి. 20, 21 తేదీలలో విజయవార్తలు, ప్రయాణాలు.

కర్కాటకం: (పునర్వసు 4 వ పా; పుష్యమి, ఆశ్లేష.)

వ్యాపార ఉద్యోగాలలో బాగాప్రోత్సాహకరంగా ఉంటుంది. సుఖం, తృప్తి కనబడుతవి. డబ్బూ ఉండే పరిసరాలు చాలా అనుకూలంగా కనబడుతవి మీ విద్య, బుద్ధి బలాలవల్ల సాటివారిలో మాన్యత పొందుతారు, స్థిరాస్తి వృద్ధిచేసుకొనడానికి అవకాశం వస్తుంది, పంటలు, ఫలితాలు ఇచ్చే భూములను కొనగలుగుతారు, వాటిమీద, మీరు పెట్టుబడి పెట్టే డబ్బుకు తగినంత తిరుగు ఫలితం వస్తుంది ఈ వారం శుభకార్యాలను గురించి ప్రయాణాలు చేసి, పనులు సాధించుకొంటారు, వారం మధ్యకాలంలో తీర్థయాత్రలు దర్శిస్తారు. బండ్లు, యంత్రశాలలు మొదలయిన వాటిమీద అప్పు దప్పుడు కొన్ని దండగ ఖర్చులు పెటడం జరుగుతుంది. కోర్టు వ్యవహారాలు చిక్కులు తీరిపోతవి. 19, 20 తేదీలలో నౌకర్లవంటి వారితో వివాదాలు; చిన్న అనారోగ్యం, కుటుంబంలో పెద్ద ఖర్చులు.

సింహం: (మఘ, పుబ్బ, ఉత్తర 1 పా.)

ఈ వారం మీరు, మీ ఆరోగ్యం గురించి ఎక్కువ జాగ్రత్త పడవలసిన అవసరాలు వస్తవి. ఆహార దోషాలవల్ల చిక్కులు ఏర్పడుతవి. నిలకడ అయిన ఆలోచనలు లేకపోవడం వల్ల, దండుగలు కొన్ని నెత్తిన పడుతవి. స్థిరాస్తిని గురించిన వ్యవహారాలు వచ్చే అవకాశాలు ఉన్నవి. దగ్గర బంధువులు చిక్కులలో తలదూర్చి బాధ్యత పైన వేసుకొని డబ్బు ఖర్చుపెట్టడం, చిన్న చిన్న ప్రయాణాలు చెయ్యడం జరుగుతుంది శుభకార్యాల ప్రయత్నాలు అనుకూల మవుతవి. పెద్ద అధికార అంతస్తులలో ఉండే వారితో స్నేహం ఏర్పడుతుంది, వారం రెండవ సగంలో విలువగల నగలు హంగు సామానులు కొంటారు. ఈ వారం, ఉర్వం, దర్జా బాగానే సాగుతవి. ఖర్చులు ఎక్కువ అవుతవి, 17, 18 తేదీలలో మాట పొరపాటులవల్ల దండగలు, విరుద్ధ ఆహార విహారాలు.

కన్య: (ఉత్తర 2, 3, 4 పా: హస్త, చిత్త 1, 2 పా)

స్థిరాస్తి ఉమ్మడి వ్యాపారాలు- వీటిలో, చాలా రోజుల నుంచి తీరకుండా ఉంటున్న వ్యవహారపు చిక్కులు ఈ సమయంలో, మీ తెంపరితనం కారణంగా పరిష్కారం అవుతవి. ఈ సంబంధంలో, మీరు బుద్ధిపూర్వకంగా కొంత విలువగల ధనాన్ని వదలు కొనెదంకూడా జరుగుతుంది, చిక్కులు తీరిపోతవి. మనశ్శాంతి ఏర్పడుతుంది నిలకడగా ఉంటున్న ఆదాయాలను అభివృద్ధి చేసుకొనడానికి దారులు ఏర్పడుతవి. కుటుంబంలోని ఆప్తుల అనారోగ్యం, అభిప్రాయ భేదాలు మొదలయిన చికాకులు కొన్ని తలఎత్తినా, మీరు వాటికి ప్రాముఖ్యం ఇవ్వరు. నిశ్చింతగా. మీ నిర్ణయం ప్రకారం ముందుకు సాగిపోతూ ఉంటారు. శుభకార్యాల ఆలోచనల విషయంలో తొందర పడవద్దు. 20, 21 తేదీలలో ఉద్యోగ, వ్యాపారాలను గురించి ప్రయాణాలు, వివాదాలు, సంఘంలో గౌరవ మర్యాదలు, పరోపకార బాధ్యతలు.

తులా: (చిత్త 3, 4 పా; స్వాతి, విశాఖ 1, 2, 3 పా.)

మీరు తలపెట్టిన పనులు అందివచ్చే సూచనలు కనబడుతవి; అయితే, కలిసి వచ్చి, కార్యరూపం పొందడానికి మరికొంత ఆలస్యం అవుతుంది. దేహారోగ్యం విషయమై హుషారుగా ఉండాలి. వేడిచేసే పదార్థాలు తగ్గించడం మంచిది. అంతే గాకుండా. నీటిలో ఈత, వాహనాలపైన స్వారీవంటి సాహసాలలో చాలా జాగ్రత్తగా ఉండాలి. డబ్బును గురించి, తోటివారితో వివాదాలు రాకుండా చూచుకొనండి భూములమీద, ఇళ్ళమీద విశేషంగా డబ్బు ఖర్చు పెట్టారు; ప్రారంభించిన పనులు చాలా మందకొడిగా సాగుతవి. ఈ వారం రెండవ సగంలో, దైవ, పుణ్యకార్యాలను శ్రద్ధాసక్తులతో నిర్వర్తిస్తారు. సంఘంలో గౌరవ మర్యాదలు విశేషంగా లభిస్తవి. 15,16 తేదీలలో వృత్తి, వ్యాపారాలలో లాభ, గౌరవాలు; వ్యవహారాను కూలత.

వృశ్చికం: (విశాఖ 4 పా: అనూరాధ, జ్యే

ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం

శ్రీ సంజీవయ్య ప్రవేశావకాశాలు పెరిగినవట

— ఢిల్లీ కాంగ్రెస్ వర్గాల వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) న్యూఢిల్లీ, ఏప్రిల్ 13—

ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గంలో శ్రీ సంజీవయ్య చేరడానికి అవకాశాలు పెరిగినవని నేటి రాత్రి ఇక్కడ కాంగ్రెసు వర్గాల ద్వారా తెలియవచ్చింది.

కాంగ్రెసు అధిష్ఠానవర్గంతో శ్రీ సంజీవయ్య నిన్న, నేడు జరిపిన చర్చల ఫలితంగా కాంగ్రెసు వర్గాలవారు పై విధంగా ఊహిస్తున్నారు.

శ్రీయుతులు నెహ్రూ, లాల్‌బహదూర్ శాస్త్రి గార్లతో జరిపిన సంభాషణలలో తాను మంత్రివర్గంలో చేరడానికి శ్రీ సంజీవయ్య కొన్ని షరతులను పెట్టినట్టు తెలియవచ్చింది. అయితే, ఈ షరతులను ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ఎంతవరకు ఆమోదిస్తారో తెలియడం లేదు.

రాష్ట్ర మంత్రివర్గంలో తనవర్గానికి తగిన ప్రాతినిధ్య మివ్వవలెనని శ్రీ సంజీవయ్య కేంద్ర నాయకులతో చెప్పినట్లు తెలియవచ్చింది. తన సహచరులు కొంతమంది తోపాటు మంత్రివర్గంలో చేరడానికి శ్రీ సంజీవయ్య సుముఖంగా వున్నట్టు తెలుస్తున్నది.

తాను చెప్పినది శ్రీ నెహ్రూ సానుభూతితో విన్నారని మాజీ ముఖ్యమంత్రి అన్నారు.

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సంజీవ రెడ్డి రేపు కేంద్ర హోం మంత్రి శ్రీ శాస్త్రిని కలుసుకొంటారు.

తాను కేంద్ర మంత్రివర్గంలో చేరే విషయమై నిన్న ప్రధాని నెహ్రూతో సమావేశమైనప్పుడు చర్చింత లేదని శ్రీ సంజీవయ్య నేడొక ఇంటర్వ్యూలో చెప్పారు.

శ్రీ వీరేశలింగం జయంతి

15, 16 తేదీలలో రాజమండ్రిలో జన్మదినోత్సవాలు

రాజమండ్రి, ఏప్రిల్ 13—ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే నియమింపబడిన శ్రీ కందుకూరి వీరేశలింగం పంతులు స్మారకోత్సవ సంఘంవారి ఆధ్వర్యాన ఏర్పాటు చేయబడిన ఆంధ్ర వికాసోద్యమ నాయకులు శ్రీ వీరేశలింగం పంతులుగారి 114 వ జన్మదినోత్సవాలు రాజమహేంద్రవరంలో ఈనెల 15, 16 తేదీలలో జరుగుతాయి.

15 వ తేదీ ఉదయం 8 గంటలకు వీరేశలింగ వనంలో స్కూలు విద్యార్థుల, శరణాలయ సభ్యుల శ్రద్ధాంజలి, సాయంత్రం 5.30 గంటలకు శ్రీ దామోదరం సంజీవయ్య గారి అధ్యక్షతన వీరేశలింగం స్కూలులో "వీరేశలింగం - ఆయన కృషి" అనే విషయంపై గోష్ఠిజరుగుతుంది. ఈకార్యక్రమంలో శ్రీయుతులు యస్.టి.పి. పట్టాభి రామారావు, పి. సుందరయ్య, దేవులపల్లి వెంకట కృష్ణ శాస్త్రి, శ్రీమతి ఓటుకూరి లక్ష్మీకాంతమ్మ మున్నగు పలువురు పెద్దలు, రచయితలు, సంఘ సేవకులు పాల్గొంటారు.

16 వ తేదీ ఉదయం ఊరేగింపు, శ్రద్ధాంజలి సమర్పణ, సాయంత్రం 5-30గంటలకు మంత్రి శ్రీ ఎం. ఆర్. అప్పారావుగారి అధ్యక్షతన వీరేశలింగం హైస్కూలు ఆవరణలో బహిరంగ సభ, జరుగుతుంది. ఆంధ్రజ్యోతి సంపాదకులు శ్రీ నార్ల వెంకటేశ్వరరావుగారు (ఎం. ఏ) మొదలగు పలువురు పెద్దలు ఉపన్యసిస్తారు.

నెహ్రూకు చౌ-ఎన్-లై అభినందనలు

లండన్, ఏప్రిల్ 13—శ్రీ నెహ్రూ తిరిగి ఇండియా ప్రధానిగా ఎన్నికైనందుకు అభినందిస్తూ చైనా పీపుల్స్ రిపబ్లిక్ ప్రధాని చౌ - ఎన్ - లై పంపిన్లు నవచైనా వార్తాసంస్థ ప్రకటించింది.

[6 వ కాలం తరువాయి]

కార్యకర్తలు భాస్కరరావుపేటకు వెళ్ళి యింటింట ఓట్లు అభ్యర్థిస్తున్న సమయంలో చలసాని వెంకటరత్నం, గుడ్డూరి నాగేశ్వరరావు ఆధ్వర్యాన కమ్యూనిస్టులు బ్యాండు మేళాలతో నినాదాలు యిచ్చుకుంటూ వూరేగింపుగా వచ్చి అడ్డుతగిలారు.

"కాంగ్రెస్ కార్యకర్తలకు యిద్దరు ముగ్గురుకు రాళ్ళు దెబ్బలు కూడా తగిలాయి. ప్రశాంత పరిస్థితులు నెలకొల్పి, శాంతియుత వాతావరణాన్ని కల్పించేందుకుగాను ప్రయత్నించాము. ఆఖరుకు హెడ్ కానిస్టేబుల్‌తో చెప్పాను. అతను ఏమీ చేయలేని నిస్సహాయస్థితిలో వున్నాడు. కాళికా దేవాలయం దాటి బందరు కాలువ దగ్గరకు మేము వచ్చునప్పటికి అడనపు రిజర్వుతో సర్కిల్ ఇన్‌స్పెక్టరు వచ్చారు అప్పటి వరకు మమ్ము వెంటాడుతూ రెచ్చగొట్టుతూ అసభ్యంగా ప్రవర్తించుతూ వున్న కమ్యూనిస్టులు భయపెట్టారో లేక. కాంగ్రెసువారు భయపెట్టారో ఈ ఘటన వివరిస్తుంది.

"కాంగ్రెసు అభ్యర్థిని గెలిపించండి"

విజయవాడ పౌరులకు శ్రీ బ్రహ్మయ్య, డాక్టర్ కె. ఎల్. రావు గార్ల విజ్ఞప్తి

విజయవాడ, ఏప్రిల్ 13— శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య, ఎం.ఎల్.సి; డాక్టర్ కె. ఎల్. రావు, ఎం పి. గార్లు ఇలా ప్రకటిస్తున్నారు:

"గత ఫిబ్రవరి నెలలో జరిగిన ఎన్నికలలో ఆనేకు హిమాచల పర్యంతం ఆబాలగోపాలం కాంగ్రెసు అభ్యర్థులను ఆశీర్వదించిన ఫలితంగా అన్ని రాష్ట్రాలలో కాంగ్రెస్ ప్రభుత్వాలు యేర్పడడం, మన ప్రియతమ నాయకుడు శ్రీ నీలం సంజీవరెడ్డి గారు తిరిగి ముఖ్యమంత్రి అయి ప్రజా సమస్యలను పరిష్కరించి ఆంధ్రప్రదేశ్ సౌభాగ్యాన్ని సర్వతోముఖంగా తీర్చి దిద్దడానికి కృత నిశ్చయులై కార్యోన్ముఖులు కావడం సువిదితం.

"విజయవాడ దక్షిణనియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్‌సంస్థయెడనసహజసిద్ధంగావున్న భక్తి ప్రేమలతో గత ఎన్నికలలో ఆంధ్ర భీష్ములైన పూజ్యులు శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు పంతులుగారి దిగ్విజయానికి తోడ్పడినందుకు యావద్భారతవర్షం హర్షించింది

"దురదృష్టవశాత్తు శ్రీ కాళేశ్వరరావు పంతులుగారు కీర్తిశేషులై నందున ఈ నెల 15 వ తేదిన జరుగనున్న ఉపఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థిగా ఉత్సాహవంతుడు, యువకుడు అయిన డాక్టర్ టి. వి. ఎస్. బలపతిరావుగారు మీ ఓట్లను అభ్యర్థిస్తున్నారు. వారికి మీ వోట్లనిచ్చి కాంగ్రెసు సంస్థవట్ల మీకుగల ప్రేమను చెల్లడించి కాంగ్రెసు సంస్థను బలపర్చవలసిందిగా ప్రార్థించుచున్నాము."

"గ్రామ సీమల సేవకు వెంటనే తరలండి"

వైద్య పట్టభద్రులకు ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ ఎస్. ఆర్. వై. శివరామ ప్రసాద్ విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) విజయవాడ, ఏప్రిల్ 13—

గ్రామీణ ప్రాంతాలలో వైద్య సేవకు డాక్టర్లు ముందుకు రాకపోవడం శోచనీయమని. ఈ లోపాన్ని తొలగించడానికి యువకులైన డాక్టర్లు ముందుకు రావాలని ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ ఎస్. ఆర్. వై. శివరామ ప్రసాద్ నేడిక్కడ విజ్ఞప్తి చేశారు.

నేషనల్ మెడికల్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ శాఖవారు ఆరోగ్య శాఖ మంత్రికి నేటి సాయంత్రం సన్మానంచేశారు.

అసోసియేషన్ కార్యదర్శి డాక్టర్ ఎన్. హనుమంతరావు మంత్రికి సన్మాన పత్రం సమర్పించారు.

అధ్యక్షుడు శ్రీ కళా వెంకట సుబ్రహ్మణ్యం స్వాగతం చెబుతూ, ఎల్.ఐ.ఎమ్. జి. సి. ఐ. ఎమ్., వైద్యులకు సమానమైన వేతనాలు లేవన్నారు. రాష్ట్రంలో ఎనిమిది అలోపతి వైద్య కళాశాలలు కలవని హైదరాబాద్ ఇంటిగ్రేటెడ్ కాలేజి వంటిది విజయవాడలోకూడా ఒకటి స్థాపించాలని కోరారు.

ఆరోగ్య శాఖామంత్రి సమాధానం చెబుతూ, ఈ సమస్య లన్నింటిని తాను ఇంకా పూర్తిగా పరిశీలించలేదని. త్వరలో వీటి విషయంలో ఒక నిర్ణయానికి రాగలనని చెప్పారు.

గ్రామాలలో వైద్యసేవ చేయడానికి డాక్టర్లు ముందుకురావడం లేదని, కాంపౌండర్లుమాత్రం గ్రామాలలో ప్రయోజన పూర్వకమైన వైద్య పట్టభద్రులు గ్రామాలలో సేవకు ముందుకు రావాలని ఆయన ఉద్బోధించారు.

బందరులో మెడికల్ కాలేజి స్థాపించడానికి యత్నింపగలనని తానుఅన్నట్టవచ్చిన వార్తలు సరికావని, అలా అనలేదని ఆరోగ్య శాఖ మంత్రి చెప్పారు

డాక్టర్ సుబ్బరాయశాస్త్రి అభినందనాలతో సభ ముగిసింది.

ప్రధాని నెహ్రూ ఆరోగ్యం

డాక్టర్ బి. సి. రాయ్ పరీక్ష

న్యూఢిల్లీ, ఏప్రిల్ 13—రేపు ఇక్కడ ప్రారంభం కానున్న కాంగ్రెసు వర్కింగ్ కమిటీ సమావేశంలో పాల్గొనడానికి నేడిక్కడకు వచ్చిన డాక్టర్ బి. సి. రాయ్ ప్రధాని నెహ్రూ ఆరోగ్య స్థితిని పరీక్షించారు.

ప్రధాని నెహ్రూ ఆరోగ్య పరిస్థితి చాలా సంతృప్తికరంగా వుందని, ఈ విషయమై ప్రకటన చేయవలసిన అవసరం లేదని ఆయన తెలియజేశారు.

అణ్వస్త్రదాడినుంచి ప్రెసిడెంట్ కెనెడీ రక్షణకు ఏర్పాట్లు

వాషింగ్టన్, ఏప్రిల్ 13—హఠాత్తుగా అణ్వస్త్ర దాడి జరిగితే ప్రెసిడెంట్ కెనెడీ తదితర అగ్రనాయకులను కాపాడడానికి అమెరికా టర్బోజెట్ విమానాన్ని తయారు చేసింది. అది ఇక్కడను సమీపంలోని విమానాశ్రయంలో వుంటుందని అమెరికన్ పత్రికలు నేడు తెలియజేసినవి

అటువంటి విమానాలు మూడు వున్నవని కూడా ఆ పత్రికలు వెల్లడించాయి.

మధ్య ఆసియాలో కమ్యూనిస్టుల బలం

తగ్గుతున్నదని చెస్టర్ బౌల్స్ ప్రకటన

న్యూయార్క్, ఏప్రిల్ 13—మధ్య ఆసియాలో కమ్యూనిజం తన బలాన్ని కోల్పోతున్నదని ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా రాజ్యాలపై ప్రెసిడెంట్ కెనెడీ సలహాదారు బెస్టర్ బౌల్స్ గత రాత్రి ఇక్కడ చెప్పారు.

అమెరికాయూదీయ మహాసభలో ప్రసంగిస్తూ కమ్యూనిస్టుల బలహీనత ఆ ప్రాంతంలో ఉద్రిక్తత సడలడానికి దారి తీయగలదని కూడా ఆయన ఉద్ఘాటించారు.

మధ్య ఆసియాలోని రాజ్యాలు రష్యాను "ఆధునిక జారిస్టు రష్యా"గా పరిగణిస్తున్నాయని, రష్యా పెట్రోల్ ఉత్పత్తి ప్రాంతాలకు ప్రతికక్షి అని బౌల్స్ చెప్పారు.

మధ్య ఆసియాలోని దేశాలతో అమెరికాకు మంచి సంబంధాలు వున్నవని ఆయన అన్నారు.

తాము అంతర్జాతీయంగా అభివృద్ధి చెందవలెనని మధ్య ఆసియా రాజ్యాలు వాంఛిస్తున్నట్టు బౌల్స్ తెలియజేశారు.

రోదసిలో దూర ప్రాంతాలకు యాత్రలు

మేజర్ గగారిన్ వివరణ

మాస్కో, ఏప్రిల్ 13—

గతంలో వలె స్వయంచాలక యంత్రాల ద్వారా మాత్రమే కాకుండా ప్రత్యక్షంగా మానవునిద్వారా కూడా రోదసిని పరిశోధించడం యీనాడు సుసాధ్యమయిందని ప్రథమ అంతరిక్ష యాత్రికుడు యూరీ గగారిన్ ఇటీవల ఒక "టాస్" విలేకరితో మాట్లాడుతూ అన్నారు (గగారిన్ అంతరిక్ష యాత్ర తొలి వార్షికోత్సవం ఏప్రిల్ 12 న జరిగింది).

"మనిషి తన ఆరోగ్యానికి హాని కలుగకుండా రోదసిలో అయిదు రోజులా, పదిరోజులా, ఎంతకాలం ప్రయాణించగలడన్నది నిర్ణయించడం అవసరం. తంద్రలోక యాత్ర మొదలైన క్లిష్టమైన ప్రయాణాలు జరపడానికిగాని కక్ష్యలో స్థావరాలు, అంతర్గ్రిహ కేంద్రాలు నెలకొల్పడానికిగాని తలపెట్టేముందు చేయవలసిన ముఖ్యమైన పనులలో యిదొకటి.

"మానవుడు అంతరిక్షంలో సుదీర్ఘ ప్రయాణాలుచేసి పరిశోధనలు జరిపే అవకాశాన్ని నిర్ధారణ చేయడానికి బహుశా భూమి చుట్టూ కక్ష్యలో మరికొన్ని మానవప్రయాణాలు జరగవచ్చు" అని గగారిన్ అన్నారు

రోదసీ యాత్రలో మానవునికి గల ప్రత్యేక పాత్రను గగారిన్ నొక్కిచెప్పారు. "యంత్ర పరికరాలెన్నడూ మానవుని స్థానాన్ని ఆక్రమించుకో జాలవు, ఉదాహరణకు, శుక్రగ్రహానికి వెళ్ళడానికి రోదసీ నౌకను నడపడంలో మానవుడు పాల్గొనకపోయినట్లయితే పని జరగదు. రోదసీ నౌక సరిగ్గా దిగడానికి అవసరమైన నిర్దిష్ట కార్యక్రమాన్ని నౌకా చోదకులు ప్రయాణంలో సరిదిద్దవచ్చు. రోదసీ నౌకలను నడిపే వారిదే భవిష్యత్తు." అన్నారాయన.

అంతరిక్షాన్ని జయించడం వల్ల సకల ప్రజలకు ఖచ్చితమైన మేలు కలుగుతుందని ఆయనన్నారు. ఈ విషయం నికితా క్రుశ్చెవ్, అమెరికన్ అధ్యక్షుడు జాన్ కెనెడీకి వ్రాసిన లేఖలో స్పష్టం చేశారు. "మేము, అమెరికన్లు కూడా చెప్పుకోదగిన విజయాలు సాధించాము. అలాంటప్పుడు ఉభయులం, సమిష్టిగా కృషి చేస్తే యింకా ఎక్కువ ప్రగతిని సాధించవచ్చు" అన్నారాయన.

ఐక్యరాజ్యసమితి ప్రత్యేక సంఘానికి అమెరికన్లు గ్లెన్ అంతరిక్ష యాత్రకు సంబంధించిన సమాచారం యివ్వకుండా వుండేందుకు ప్రయత్నిస్తున్న విషయాన్ని గూర్చి వ్యాఖ్యానిస్తూ గగారిన్ యిలా అన్నారు: "అంతరిక్షాన్ని గురించి అత్యుత్తమమైన సమాచారం సోవియట్ దేశంలో సేకరించబడింది. అమెరికన్ల అనుభవంవల్ల మేము లాభం పొందేకంటె మా అనుభవంవల్లనే వారెక్కువ లాభం పొందగలరు. కాని అమెరికాలో కొందరికి వైజ్ఞానికి సమాచారం యిచ్చి పుచ్చుకోవడం ఏమంత యిష్టం లేదు.

"అంతరిక్ష విజయాలవల్ల ప్రజలకు ప్రత్యక్షంగా లాభం కలిగేసమయం వస్తుంది. (ఉదాహరణకు, టెలివిజన్ కార్యక్రమాల విస్తృత ప్రచారాలు, అంతర్జాతీయ వాతావరణ సమాచార సౌకర్యాలు మొదలైనవి) సోవియెట్ దేశంఅంతరిక్షంలో సహకారానికే కృషి చేస్తున్నదికాని అక్కడ పెత్తనం సంపాదించడానికి కాదు" అని గగారిన్ తెలియచేశారు.

మన సంస్కృతిలోని నైతిక, ఆధ్యాత్మిక విలువలు

సాధుసమాజ్ వార్షికసభలో శ్రీ నందా ప్రసంగం

హరిద్వార్, ఏప్రిల్ 13—భారతీయ సాధు సమాజ్ వార్షిక సమావేశానికి కేంద్ర కార్మికమంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా నిన్న ఇక్కడ ప్రారంభోత్సవం చేశారు.

శ్రీ నందా ప్రారంభోత్సవం చేసిన సందర్భంలో ప్రసంగిస్తూ, భారతీయ సంస్కృతిలో గల నైతిక, ఆధ్యాత్మిక విలువలకు ప్రోది చేయగల విధంగా మన దేశంలో గల సాధువులు కృషిచేయాని కోరారు.

భారతప్రభుత్వం ప్రజల ఆర్థికస్థాయిని పెంపొందించడానికై తన శాయశక్తులా కృషి చేస్తున్నదని. అదేవిధంగా ప్రజలలో నైతిక, ఆధ్యాత్మిక విలువలను కూడా పెంపొందించడం అవసరమని శ్రీ నందా వాక్రుచ్చారు. ఈ విషయంలో సాధువులు ప్రధానమైన పాత్ర వహించగలరని తాను భావిస్తున్నానన్నారు.

భారత సాధుసమాజ్ కేంద్ర సలహా సంఘానికి శ్రీ నందా అధ్యక్షులు.

ఈ వార్షిక సమావేశానికి వందలాది సాధువులు విచ్చేశారు.

నేటి సమావేశంలో సామాన్యమానవుని నైతిక ప్రవర్తన అన్న అంశంపై చర్చింపగలరని, గోవధ నిషేధంపై ఒక తీర్మానాన్ని పరిశీలించ గలరని తెలియ వచ్చింది.

అగ్రావద్ద బస్సుకు అగ్నిప్రమాదం

ముగ్గురి దుర్మరణం

ఆగ్రా, ఏప్రిల్ 13— నేడిక్కడ ఒక బస్సుకు నిప్పు అంటుకొనగా, అందులోని ప్రయాణీకులలో ముగ్గురు మరణించారని, పదిమంది గాయపడినారని తెలియవచ్చింది.

బస్సులో మొత్తం 33 మంది ప్రయాణం చేస్తున్నారని, అందులో ఎక్కువమంది స్త్రీలే గలరని తెలుస్తున్నది.

బస్సు ఇక్కడకు సమీపంలోగల మథురలో జరుగుతున్న దేవీ ఉత్సవాలకు వెడుతున్నది.

ఒక ప్రయాణీకుడు వెలిగించిన నిప్పు పుల్ల జార విడువగా, పెట్రోలపై ఐది బస్సు తగులబడిందట.

గాయపడిన పదముగ్గురిని ఆసుపత్రిలో చేర్చగా, ఇద్దరు స్త్రీలు, ఒక ఎనిపాప మరణించారు.

కేరళలోని గురువాయూర్ కృష్ణస్వామి ఆలయం గర్భగుడికి ఒంగారు రేకు తాపడం వేయడానికి దేవాదాయాల కమిషనర్ 3 25,000 రూపాయలు మంజూరు చేసినట్లు దేవినూన్యబోర్డు వ్రధమ సభ్యుడు శ్రీ యస్. గోవిందమీనన్ ఈ నెల 12 వ తేదీన త్రివేంద్రంలో చెప్పాడు.

17 సంవత్సరాలు పయనించిన పోస్టుకార్డు

కోయంబత్తూర్ ఏప్రిల్ 13—పోస్టుకార్డ్ 17 సంవత్సరాలు ప్రయాణంచేసి తిరిగి పోస్టు చేసిన వ్యక్తికే చేరిన విచిత్రోదంతం నేడిక్కడకు తెలియవచ్చింది.

1945 మార్చిలో ఈ కార్డును ఇక్కడవున్న ఒక కంపెనీ అమృత్‌సర్‌లోని మరొక కంపెనీకి పోస్టు చేసింది. ఈ కార్డు దేశంలోని వివిధ ప్రాంతాలు సందర్శించి 17 సంవత్సరాల తర్వాత "చిరునామాదారు కనబడలేదు" అన్న రిమార్క్‌తో గడచిన మార్చిలో కోయంబత్తూర్ కంపెనీకి చేరింది.

ఈ లోపుగా ఇక్కడవున్న వ్యాపారి తన వ్యాపారాన్ని మరొక ప్రదేశానికి తరలించాడు.

పెకింగ్‌కు రష్యా వాణిజ్య ప్రతినిధివర్గం ఆగమనం

మాస్కో, ఏప్రిల్ 13— సోవియెట్ వాణిజ్య ప్రతినిధివర్గం చైనాలో సంప్రతింపులు ముగించడానికి, నేడు పెకింగ్ చేరిందని "టాస్" విలేకరి పెకింగ్‌నుంచి తెలియజేశాడు.

వాణిజ్య విషయాలపై మాస్కోలో ప్రారంభమైన సంప్రతింపులను ముగించడానికి రష్యా ప్రతినిధివర్గం పెకింగ్ వచ్చింది.

సోవియెట్ ప్రతినిధివర్గానికి రష్యా విదేశ వాణిజ్యమంత్రి ఎన్. ఎస్. పాలోలిచెవ్ నాయకత్వం వహించారు.

ఈ ప్రతినిధివర్గానికి పెకింగ్ విమానాశ్రయంలో చైనా విదేశ వాణిజ్య మంత్రి, విదేశాంగశాఖ ఉపమంత్రి, పెకింగ్‌లోని రష్యా రాయబారి స్వాగతం చెప్పారు.

విజయవాడలో కమ్యూనిస్టుల అరెస్టు

తనపై ఆరోపణలకు శ్రీ కాకాని జవాబు

విజయవాడ, ఏప్రిల్ 13— శ్రీ కాకాని వెంకటరత్నం ఈ క్రింది ప్రకటన చేస్తున్నారు:

"కమ్యూనిస్టుల అరెస్టు, కాకానికుట్ర అనే శీర్షికతో ఒక స్థానిక దిన పత్రిక నేడు ఒక వార్త ప్రచురించింది. ప్రజలముందు యథార్థ పరిస్థితులు పెట్టడానికి ఈ ప్రకటన చేస్తున్నాను.

"కృష్ణలంకలో కొంతధాగం, భ్రమరాంబపురం, భాస్కరరావు పేటలలో రౌడీయిజం జరుగుతున్నది. కాంగ్రెస్ కార్యకర్తలు కూడా దౌర్జన్యాలు, నిరంకుశత్వాలు చూచి భీతిల్లుతున్నారు అంటే ఆశ్చర్యం లేదు.

"కృష్ణలంకలో ఈ నెల 10, 11 తేదీలలో నేను, మరికొందరు కాంగ్రెస్ కార్యకర్తలతో ప్రతి యింటికి వెళ్ళి, కాంగ్రెస్‌కు ఓట్లు అర్థించుతున్నాను. 10 వ తేది రాత్రి మా వ్యాన్, బందరు కాలువ గట్టుమీదవున్న కాంగ్రెస్ ఆఫీసు ముందు వుండగా, మా వ్యాన్ డ్రైవర్ అప్పలస్వామిమీదకు కొందరు కమ్యూనిస్టుకార్యకర్తలువచ్చినారు. ఆ వార్త తెలిసి, ఇద్దరు కార్యకర్తలను అక్కడకు పంపుట జరిగింది. ఇంతలోనే, అక్కడకు పోలీసు రిజర్వుదాగా, దుండగులు పారిపోయినారు.

"12 వ తేదీ ఉదయం 10 గంటలకు భ్రమరాంబపురంలో తిరుగుతున్నప్పుడు శ్రీ గుజ్జారి నాగేశ్వరరావు వగైరాలు వచ్చి, డోరు పోస్టర్లు మా వాలంటీరు చించారనే నెపం కల్పించుకొని తగాదాకు దిగారు. అంతేకాదు. ఎవరు మీరు? ఇక్కడికి కెందుకు వచ్చారు? అనికూడా ప్రశ్నించారు. ఈ విధంగా కయ్యానికి కాలుదువ్వి, రెచ్చగొడుతూ ఘర్షణకు తలపడ్డారు.

"అదే రోజు సాయంత్రం నేను, డాక్టర్ కామేశ్వరరావు, మరికొందరు కాంగ్రెసు

[మిగతా 1 వ కాలంలో]

"కళకాని కళ చలనచిత్ర కళ"

నైతిక స్థాయికి భంగం లేనివిధంగా వినోద ప్రచారం దాని ప్రయోజనమని వివరణ

విజయవాడలో దర్శకుడు శ్రీ ఆదుర్తికి సన్మానం

విజయవాడ, ఏప్రిల్ 13—ప్రసిద్ధ చలనచిత్ర దర్శకుడు శ్రీ ఆదుర్తి సుబ్బారావు ప్రతిభా విశేషాలను నేడిక్కడ జరిగిన ఒక సన్మాన సభలో పలువురు ప్రముఖులు ఉగ్గడించారు.

బాబూ మువీస్‌వారి "మంచి మనసులు" చిత్రం నిన్న ఆంధ్రప్రదేశ్‌లో విడుదలయిన సందర్భంలో ఆ చిత్రం నిర్మాత, దర్శకుడు అయిన శ్రీ ఆదుర్తి సుబ్బారావును సన్మానించడానికి ఆంధ్ర ఫిలిం వాణిజ్య మండలివారు మండలి భవనంలో సభ ఏర్పాటు చేశారు. పూర్ణాపిక్చర్స్ అధినేత శ్రీ జి కామరాజు సభకు అధ్యక్షత వహించారు. పట్టణంలోని సినిమా ప్రముఖులు, పుర ప్రముఖులు పలువురు ఈ సభకు హాజరయ్యారు.

అల్పాహార విందు అనంతరం అలంకార్ టాకీస్ తరపున శ్రీ పి. పావయ్య, మారుతీ టాకీస్ తరపున శ్రీ బెనర్జీ, నవయుగ ఫిలిమ్స్ తరపున శ్రీ కె. శ్రీనివాసరావుగార్లు శ్రీ ఆదుర్తి సుబ్బారావుకు పూలమాలలు వేశారు. శ్రీ ఆదుర్తి దర్శకత్వ ప్రతిభను ప్రశంసిస్తూ ఆంధ్ర ఫిలిమ్ వాణిజ్య మండలి తరపున కార్యదర్శి శ్రీ సుబ్బారావు, శ్రీఫిలిమ్స్ తరపున శ్రీ కె. నరసయ్య, మారుతీ టాకీస్‌వారు సన్మాన పత్రాలు సమర్పించారు.

ఆ తరవాత "ఆంధ్రజ్యోతి" ఎడిటర్ శ్రీ నార్ల వెంకటేశ్వరరావుగారు మాట్లాడుతూ, "మంచి మనసులు" చిత్రాన్ని తామింకా చూడలేదని, కాని వరసగా శతదినోత్సవాలు జరుపుకుంటున్న చిత్రాలనే కాక రాష్ట్రపతి బహుమతులను, ఇతర విధాలుగా ప్రశంసలను అత్యధికంగా చూరగొంటున్న చిత్రాలను కూడా తీసిన శ్రీ ఆదుర్తి సుబ్బారావుగారి ఏ కొత్త చిత్రాన్ని అయినా చూడకుండానే బాగుంటుందని నిస్సందేహంగా చెప్పవచ్చునని అన్నారు. పైగా, తమిళంలో తీసిన "కుముదం" రాష్ట్రపతి యోగ్యతా పత్రాన్ని పొంది విజయపతంగా నడిచింది కనుక అదే కథతో తీసిన ఈ తెలుగు చిత్రం కూడా బాగుండి వుంటుందనడంలో సందేహంలేదని ఆయన అన్నారు. తెలుగులోనే కాక తమిళంలోకూడా మంచి దర్శకుడుగా పేరుపొందిన 'శ్రీ ఆదుర్తి" త్వరలో హిందీ రంగంలోకూడా అడుగుపెట్టి సత్యజిత్‌రాయ్‌వలె జాతీయ, అంతర్జాతీయ ఖ్యాతిని అర్జించాలని ఆశీర్వదిస్తున్నానని కూడా ఆయన అన్నారు.

ఎస్ ఆర్. ఆర్ అండ్ సి. వి. ఆర్. ప్రభుత్వ కళాశాల లెక్చరర్ శ్రీ మాధవపెద్ది కోటేశ్వరరావుగారు మాట్లాడుతూ, తాను అన్నారు. "మంచి మనసులు" చిత్రం చూశానని, అది ఉత్తమ స్థాయికి చెందిన చిత్రమని ప్రశంసించారు. విభిన్న మనస్తత్వాలు, విభిన్న దర్శాలు, ఆశయాలు గల వివిధ పాత్రల మధ్య సంఘర్షణను దర్శకుడు ప్రతిభావంతంగా చిత్రించారని ఆయన అన్నారు

నేటి "ఆంధ్రజ్యోతి" సినిమా శీర్షికలో శ్రీ ఆదుర్తి సుబ్బారావుతో ఆ పత్రిక విలేకరి జరిపిన ఇంటర్వ్యూను తాను చదివానని, ఇంత మంచి చిత్రాన్ని తీసిన దర్శకుడు సినిమా కళ కాదని, కేవలం వ్యాపారమేనని దాని ప్రయోజనం ఎంటర్‌టెయిన్‌మెంటేనని ఎలా అనగలిగారో తనకు అర్థంకావడం లేదని, ఆ చిత్రం చూస్తే శ్రీ ఆదుర్తి భావుకుడు, మంచి అభిరుచిగలవాడు అని స్పష్టమవుతుందని ఆయన అన్నారు.

ఆ తరవాత. "మంచి మనసులు"లో నటించిన శ్రీ నాగిభూషణం ప్రసంగిస్తూ, శ్రీ ఆదుర్తితో తమకుగల పరిచయాన్ని, ఆయన దర్శకత్వంలో తాను పొందిన అనుభవాలను వివరించారు. శ్రీ కాట్రగడ్డనరసయ్య మాట్లాడుతూ, ఒక అంతర్జాతీయ (శాన్ సెబాస్టియన్) చలన చిత్రోత్సవంలో పాల్గొన్న ఒకే ఒక తెలుగుచిత్రం "నమ్మిన బంటు" కావడమే శ్రీ ఆదుర్తి ప్రజ్ఞకు నిదర్శన మన్నారు.

అధ్యక్షుడు శ్రీ జి. కామరాజు ప్రసంగిస్తూ, శ్రీ ఆదుర్తి తీసిన చిత్రాలేవీ తామింతవరకు డిస్ట్రిబ్యూట్ చేసే అవకాశం తమకు కలగ లేదని ఇకముందు కలిగే సూచనలున్నాయని. ఇందుకు తాము సంతోషిస్తున్నామని అన్నారు.

శ్రీ ఆదుర్తి తనకు జరిగిన ఘన సన్మానానికి కృతజ్ఞత తెలుపుతూ ఇలా అన్నారు: "1954లో నా మొదటి చిత్రం 'అమర సందేశం' నాటినుంచి నేటివరకు నవయుగ ఫిలిమ్స్ అధిపతులైన శ్రీ శ్రీనివాసరావుగారి ప్రోత్సాహం, అండదండలు నాకు లభించాయి. నేను సినిమా రంగంలో ప్రవేశించడానికి పైకి రావడానికి ఆయనే కారణం వారికి నా కృతజ్ఞత తెలుపుతున్నాను."

"ఆంధ్రజ్యోతి" విలేకరితో తాను జరిపిన ఇంటర్వ్యూను ప్రస్తావించి "నేనిమాకళ అవునా కాదా అనేది ఎప్పటికి తేలని సమస్య. దానిమీద భిన్నాభిప్రాయాలకు అవకాశం వుంది. నా వుద్దేశంలో అది కళ కాని కళ. ప్రధానంగా వ్యాపార కళ. ప్రజల నైతికస్థాయికి అపకారం చేకూరకుండా, శుభ్రమైన వినోదం అందివ్వడమే దాని ప్రయోజనం. ప్రజలకు ఆదర్శాలు బోధించి, వారిని బాగుపరచబోవడం దాని పని కాదు. నేను పొరబడి వుండవచ్చుగాని, నానమ్మకం అదే" అని శ్రీ ఆదుర్తి అన్నారు.

చిన్నపిల్లల ప్రశ్నోత్తరాలు

1. ఏ బండమును నల్లబండమని పిలుతురు?
2. ఏ చుట్టబరిన మిఠాయిలు రుచికరంగా ఉంటాయి?

[illegible]

నైజామ్ సుగర్ ఫ్యాక్టరీ లిమిటెడ్,
హైదరాబాదు (ఎ.పి.)

NSZ 1311 TG

ఆకాశవాణి

సోమవారం, ఏప్రిల్ 16

(శక 1884 చైత్ర 26)

విజయవాడ

357.1 మీ (840 కిలో సై)

ఉ॥ 6-30 సుభోదయం, 6-35 భక్తి రంజని (హైదరాబాద్‌నుంచి రిలే), 6-55 ప్రసార విశేషాలు, 7-00 తెలుగులో వార్తలు, 7-15 సంగీత శిక్షణ, 7-30 హైదరాబాద్ ఎ వరె, 8-00 ఆంగ్లమున వార్తలు మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం, 1-00 ఎమ్. కామేశ్వరరావు: వయొలిన్, 1-30 విశ్వవిద్యాలయాలకు (హైదరాబాద్ నుంచి రిలే). 1-50 తెలుగులో వార్తలు, సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తెలుగులో వార్తలు, 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 సులోచనా మహాదేవన్, డి పాండురంగరాజు: వయొలిన్, యెల్లా సోమన్న: మృదంగం, 9-00 ఆంగ్లమున వార్తలు, 10-15 రసమయి సాహిత్య కార్యక్రమం, కందుకూరి వీరేశలింగంగారి రచనలు సమీక్ష అమరేంద్ర, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలో సై)

ఉ॥ 6-30

సోమశిల ప్రాజెక్టు

పెన్నలోనికి కృష్ణా-గోదావరి జలాలను మళ్ళించిన వెంటనే సిద్ధించగలదని మంత్రి శ్రీ సుబ్బారెడ్డిగారి హామీ

("ఆంధ్రజ్యోతి" విలేకరి) నెల్లూరు, ఏప్రిల్ 14— కృష్ణా, గోదావరి నదీ జలాలను పెన్నానదిలోనికి మళ్ళించిన మరుక్షణంలో నెల్లూరు జిల్లా ప్రజలు సోమశిల ప్రాజెక్టును పొందిగలరని రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి మొన్న హామీ యిచ్చారు.

శ్రీ సుబ్బారెడ్డి ఈనెల 12 వ తేదీ నుంచి జిల్లాలోని కోర్కెలన్నిటిని నెరవేర్చాలంటే తన నియోజకవర్గమైన రాపూరు అయిదేండ్లలో రాష్ట్రానికి వచ్చిన ఆదాయం ప్రాంతంలో పర్యటించారు. ఆయన దొరువు చాలదని ప్రజలలోని ఒక వర్గంవారు ఒక పాడు రాగానే పడగర్లతో కూడిన భారీ ప్రాజెక్టును కోరితే మరొకవర్గం వారు దానిని వర్షం కురిసింది. నిరాకరిస్తున్నారని ఆయన చెప్పారు.

కుల, మత ప్రాతిపదికపై ఇతర పార్టీల వారు చేసిన విజ్ఞప్తులను లెక్కచేయక తనను శాసనసభకు తమ ప్రతినిధిగా ఎన్నుకొన్నందుకు శ్రీ సుబ్బారెడ్డి రాపూరు నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞత తెలియజేశారు.

ప్రతి ఏర్కాటు, ప్రతి తాలూకాలలోని ప్రజలు తమకు తామే సంఘాలను ఏర్పాటు చేసుకొని తమ సమస్యలను కూలంకషంగా చర్చించి వాటిని గురించి ఏవైనా ప్రతిపాదనలను తనకు సూచించవలసినదిని ఆయన విజ్ఞప్తి చేశారు.

రాపూరు తాలూకాలో చౌక డిపోలను పారంభించవలసిందిగా తాను జిల్లా కలెక్టర్‌కు సూచించగలనని ఆయన హామీ ఇచ్చారు.

ప్రజలు తనకు సమర్పించిన వినతి పత్రాలు

విజయవాడ బార్ అసోసియేషన్ ఈ నెల 9 వ తేదీన జరిపిన సన్మానానికి సమాధానమిస్తున్న ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి

మద్రాసు నగరానికి కృష్ణానదీజలాలు

గుల్హాతి కమిషన్‌కు విజ్ఞప్తి

మద్రాసు, ఏప్రిల్ 14 — కృష్ణా, గోదావరి జలాల పరిశీలనకు నియమింపబడిన గుల్హాతి కమిషన్‌కు మద్రాసు కార్పొరేషన్ నిన్న ఒక మెమొరాండం సమర్పిస్తూ నగరంలో నీటి సరఫరాను వృద్ధిచేయవలసిన అవసరం ఎంతైనా వున్నదని పేర్కొన్నది.

మద్రాసు నగరంలో మంచి నీటి సరఫరా అభివృద్ధికి కృష్ణానదీ జలాలను ఉపయోగించాలన్న విషయం చాలా కాలంగా ఆలోచనలో వుండడం అన్న స్థాయిలోను అంగీకరించబడడం జరిగినట్టు ఈ మెమొరాండం పేర్కొన్నది.

ఆంధ్ర రాష్ట్ర విభజన జరగకుండా వుంటే మద్రాసు నగరానికి కృష్ణా జలాలు లభించి వుండేవని ఇది తెలిసింది. కార్పొరేషన్ మేయర్ శ్రీ జి. కుచేలర్ ఈమెమొరాండంను గుల్హాతి కమిషన్‌కు సమర్పిస్తూ కృష్ణానదినుంచి కొద్దిగా నీరు సరఫరా చేస్తే మద్రాసుకు నీటి ఎద్దడి తగ్గిపోగలదన్నారు

కాంపౌండర్ల పరీక్షా ఫలితాలు

హైదరాబాద్, ఏప్రిల్ 14 — గత మార్చిలో ఆంధ్ర ప్రాంతంలో జరిగిన ప్రభుత్వం కాంపౌండర్ల (సబ్‌సెటల్) పరీక్షలలో ఈ క్రింది నెంబర్లుగల విద్యార్థులు ఉత్తీర్ణులైనట్టు ప్రకటించారు.

1 నుంచి 10, 12 నుంచి 15 17, 18, 19, 23 నుంచి 28, 30, 32, నుంచి 40 43 44, 46 నుంచి 53.

ఆంధ్రా సిమెంట్ కంపెనీ లిమిటెడ్,

విజయవాడ.

ప్రకటన

విజయవాడలోని ఆంధ్రా సిమెంట్ కంపెనీకి ఈ క్రింద తెలిపినవి సరఫరా చేసే నిమిత్తం టెండర్లను కోరుతూ 18 3.1962 వ తేదీ పత్రికలో చేసిన ప్రకటనలో నిగడువు తేదీ ది 23-4.1962 వరకు పొడిగించడమైనది. టెండరుదారులు తమ టెండర్లను ఈ కొత్త తేదీనాటి వరకు అందచేయవచ్చును.

(1) సమీపమున గల క్వారీల నుంచి లైమ్ కంకరను విజయవాడలోని ఆంధ్రా సిమెంట్ కంపెనీకి సరఫరా చేయుట.

(2) గుంటూరు జిల్లాలోని చింతపల్లి నుంచి విజయవాడలోని ఆంధ్రా సిమెంట్ కంపెనీకి నున్నపురాయిని సరఫరా చేయుట/ లారీలలో రవాణా చేయుట:

(3) విజయవాడలోని ఆంధ్రా సిమెంట్ కంపెనీ ఫ్యాక్టరీ నుంచి వివిధ ప్రాంతాలకు సిమెంట్‌ను లారీల ద్వారా సరఫరా చేయుట.

క్షేమము సుఖమూయగు
మోటారు ప్రయాణానికి
జై స్ప్రింగులను వాడండి



జయ్ ఆటో ఇండస్ట్రీస్

ది భారతలక్ష్మి బ్యాంకు లిమిటెడ్

స్థాపితం : 1929 చెల్యూస్డు : 1946

సెంట్రలు ఆఫీసు :
20, గోవిందప్పనాయకి వీధి,
మద్రాసు-1.

రిజిష్టర్డు ఆఫీసు :
22/77, డాక్టరు పట్టాభి రోడ్డు,
మచిలీపట్టణము.

మద్రాసు బ్రాంచి : 6, గోవిందప్పనాయకి వీధి.

బ్రాంచీలు : బొబ్బిలి, గవర్నరుపేట (విజయవాడ), గుడివాడ, గూడూరు, హైదరాబాదు, కాకినాడ, కావలి, కొత్తపేట, మచిలీపట్టణము, నర్సాపురం, నూజివీడు, రామారావుపేట (కాకినాడ), రాజోలు, విజయవాడ, విశాఖపట్టణం

అన్ని రకములయిన బ్యాంకింగు వ్యాపారములు చేయబడును.

వివరములకు : మద్రాసు బ్రాంచికిగాని, యితర బ్రాంచీలకుగాని వ్రాయగోర్తాము.

పి. వి. రాఘవరెడ్డి M.L.C. — డైరెక్టర్ల బోర్డు అధ్యక్షులు.

వి. వి. రమణయ్య, — కార్యదర్శి.

శుభవార్త

మా అభిమానులకు ఎల్లవేళల అందుబాటులో నుండుటకుగాను మా బ్రాంచి ఒకటి విజయవాడ-2 ఏలూరు రోడ్డులో కాంగ్రెసు ఆఫీసువద్ద ఏర్పాటు చేసినట్లు తెలియజేయుటకు సంతసించుచున్నాము

ఆంధ్రా సేఫ్ కంపెనీ,
సరస్వతీ టాకీస్ రోడ్డు,
విజయవాడ-1.

బ్రాంచి: మెయిన్‌రోడ్డు - చీరాల



Phone: H. O. 1441. Phone: B. O. 2002.

"భారత భీష్ముడు"

[6 వ పేజీ తరువాయి]

గ్రామాలకు విస్తరింపజేయడం, నిర్ణీత యూనిట్లకు చెందిన బ్లాకులలోని ప్రతి గ్రామంలోను నీటి పారుదలపట్ల శ్రద్ధ వహించడం ఈ పథకం లక్ష్యం.

శ్రీ విశ్వేశ్వరయ్య కనిపెట్టిన మరొక గణనీయమైన విషయం ఆటోమాటిక్ గేట్ల ఏర్పాటు

పూనా నగరానికి ఒక సరస్సు నుంచి నీరు వచ్చేది. ఆ సరస్సు కొన్ని నెలలలో పొంగుతుంది విశ్వేశ్వరయ్యగారు ఈ ఆటోమాటిక్ గేట్ల ఏర్పాటుద్వారా నీరును నిల్వచేసే అవకాశం కల్పించారు. నిర్ణీత పరిమట్టందాటి నీరు వున్నట్టయితే ఆ గేట్లను విడిచిపెట్టి నీటిని బయటకు పంపివేయవచ్చు.

ఇది దానే స్వయంగా కనిపెట్టినదైనప్పటికి తాను ప్రభుత్వ సర్వీసులోవుండగా దీనిని రూపొందించినందున ప్రభుత్వం నుంచి ఇందుకు ప్రతిఫలం తీసికొనడానికాయన అంగీకరించలేదు.

1891 వ సంవత్సరంలో శ్రీ విశ్వేశ్వరయ్య హీరాబాగ్ గ్లేట్‌ను స్థాపించారు. పూనాలో నివసించిన 14 సంవత్సరాల కాలంలోను ఆయనకు మహాదేవ గోవింద రెణాడే గోపాలకృష్ణ గోఖలే, బాల గంగాధర తిలక్ వంటి మహామహులతో సన్నిహితత్వం ఏర్పడింది.

బొంబాయిలో ఉద్యోగానికి రాజీనామా ఇచ్చిన తర్వాత రెండు సంవత్సరాలపాటు శ్రీ విశ్వేశ్వరయ్య విదేశాలలో పర్యటించి అక్కడ జరిగే పరిణామాలను తెలుసుకున్నారు.

తిరిగి వచ్చిన తర్వాత ఆయన హైదరాబాద్‌లో వచ్చే వరదల నివారణకై విజ్ఞాంత ప్రత్యేక సలహా ఇంజనీరుగా నియమితులైనారు వరదలనుంచి హైదరాబాద్ నగరాన్ని పరిపాలించడానికొక పథకాన్ని, నగరంలో డ్రైయినేజి సౌకర్యానికి మరొక పథకాన్ని ఆయన సిద్ధం చేశారు.

ఒక సంవత్సరం తర్వాత ఆయన ఈ పదవిని విడిచిపెట్టి మైసూరు ప్రభుత్వంలో చీఫ్ ఇంజనీరుగా చేరారు.

ఇక మైసూరు రాష్ట్రానికి విశ్వేశ్వరయ్య చేసిన సేవ మరపురానిది అక్కడి ప్రభుత్వ సర్వీసులో ఆయన క్రమశిక్షణపట్ల, నిర్విరామ కృషిపట్ల చూపిన పట్టుదల ఆయనకు ప్రజల అపారాదరాభిమానాలను తెచ్చిపెట్టినవి.

[illegible]

[illegible] ప్యాక్టరీని నిర్మించడానికి బ్రిటిషు ప్రభుత్వం అంగీకరించింది.

మైసూరు దివాన్‌గా వుండగా ఆయన ప్రవేశపెట్టిన తనిఖీ వర్యటనల విధానం మంచి ఫలితాలనిచ్చింది.

ఇన్ని సంవత్సరాల సేవా జీవితంలోను నిజాయితీకి, సత్ప్రవర్తనకు ఆదర్శప్రాయుడుగా శ్రీ విశ్వేశ్వరయ్య పేరెన్నిక గన్నారు.

ఆయన కర్మయోగి అని పేర్కొనవచ్చు. ఆయన కనిన కలలు చాలావరకు ఫలించినట్టు మైసూరులో కానవచ్చే పెక్కు విషయాల ద్వారా తెలుసుకొనవచ్చు. ఆయన నిజంగా భారత రత్నమే.

గర్భ నిరోధక ఔషధాల పంపిణీ

ప్రత్యేక సంస్థ ఏర్పాటుకు ఢిల్లీ గోష్ఠి సిఫారసు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 14 — ప్రజలలో గర్భ నిరోధక ఔషధాలను పంపిణీ చేయడం కోసం సమర్థవంతమైన ఒక సంస్థను ఏర్పాటు చేయడం అత్యవసరమని సంతానోత్పత్తి పరిశోధనపై ఇక్కడ జరిగిన గోష్ఠిలో అభిప్రాయపడ్డారు

ఆరోగ్య మంత్రిత్వశాఖ, భారతీయ వైద్య పరిశోధనా సమితి సంయుక్తంగా నిర్వహించిన ఈ గోష్ఠి నిన్నటితో ముగిసింది.

కుటుంబ నియంత్రణ కార్యక్రమం అమలు విషయంలో ఇండియా గణనీయమైన పురోగతిని సాధించినదని కూడా గోష్ఠి వ్రకటించింది.

పంచాయతి సంస్థల ఎన్నికలు

రాజకీయపక్షాల జోక్యం తగదని శ్రీ జయప్రకాశ్ వివరణ

ముస్సోరీ, ఏప్రిల్ 14 — సర్వోదయ సమాజాన్ని స్థాపించాలంటే పంచాయతీ రాజ్ సంస్థల ఎన్నికలలో రాజకీయ పక్షాల జోక్యం కలిగించుకొనకూడదని సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ మొన్న ఇక్కడి చెప్పారు.

పంచాయతీ రాజ్ పరిపాలనపై ఇక్కడ జరిగిన గోష్ఠిలో శ్రీ జయప్రకాశ్ నారాయణ్ మాట్లాడుతూ పల్లె ప్రాంతాలలో పార్టీ మెంటరీ ప్రజాస్వామ్యాన్ని ప్రవేశపెట్టి చేయడానికి పంచాయతీ రాజ్ సాధన మన్న అభిప్రాయంతో తాను ఏకీభవింపజాలనని, తన దృష్టిలో అది గ్రామ సభనుంచి లోక సభకు, లోకసభనుంచి గ్రామసభకు సంబంధ బాంధవ్యాలను నెరపే సంస్థ అని చెప్పారు

పంచాయతీరాజ్ వ్యవహారాలలో రాజకీయ పక్షాలు జోక్యం కలిగించుకొన్న పక్షంలో వివాదాలు, కలతలు ఉత్పన్న మవగలవని ఆయన అన్నారు.

కేంద్ర సమాజాభివృద్ధిశాఖ మంత్రి శ్రీ ఎస్. కె. డే మాట్లాడుతూ గ్రామ స్థాయిలో జరిగే ఎన్నికలలో తాము పాల్గొనకూడదని ప్రధాన రాజకీయ పక్షాలు చేసుకొన్న ఒప్పందంపట్ల హర్షాన్ని వెలిబుచ్చుతూ, ఈ పంచాయతీరాజ్‌లోని ఉన్నత స్థాయిలకు కూడా వర్తింపచేయడానికి ప్రయత్నించాలని విజ్ఞప్తిచేశారు.

జనరల్ బడ్జెట్

23 వ తేదీన లోకసభలో ప్రతిపాదన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 14— కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ మురార్జీదేశాయ్ ఈ నెల 23 వ తేదీన కొత్త లోకసభకు జనరల్ బడ్జెట్‌ను సమర్పిస్తారు.

ఈసారి లోగడవలె రెండుభాగాలుగా కాక బడ్జెట్ అంతా ఒకే భాగంగా వుంటుంది.

గత నెలలో ఇంతకుముందు లోకసభకు బడ్జెట్ అంచనాలను అందజేసినప్పుడు దేశంలోని ఆర్థిక పరిస్థితిపై సమగ్ర సమీక్షను ఆర్థికమంత్రి అందజేసిన కారణంగా ఈసారి ఇలా జరుగుతున్నది.

[illegible] శ్రీ దేశాయ్ ఎన్నికల [illegible] చేయగలరని తెలుస్తున్నది.

అలహాబాద్, ఏప్రిల్ 14 ఉత్తర [illegible] శ్రీ [illegible] జిల్లాలోని కుంబన్‌పూర్ తహశీల్‌లో ప్రమాదం పాలయింది. అదృష్టవశాత్తు మంత్రి మాత్రం ప్రమాదంనుంచి తప్పించుకొనగలిగారు.

పెద్దపల్లి స్టేషన్‌వద్ద గూడ్సు ప్రమాదం

ఖాజీపేట-బల్హార్‌షా సెక్షన్‌లో జరిగిన సంఘటనలో ముగ్గురికి గాయాలు

హైదరాబాద్ ఏప్రిల్ 14— ఖాజీపేట-బల్హార్ షా సెక్షన్‌లోని పెద్దపల్లి స్టేషన్‌వద్ద రెండు గూడ్సు రైళ్ళు గతరాత్రి ఢీకొన్న ఫలితంగా ముగ్గురు రైల్వే ఉద్యోగులు గాయపడ్డారు. గూడ్సురైళ్ళ ఇంజన్‌లు, ఏడు వ్యాగన్లు పట్టాలు తప్పినవి.

సెంట్రల్ రైల్వేలోని ఖాజీపేట-బల్హార్‌షా సెక్షన్‌లో గూడ్సుబండి కొకదానికి ప్రమాదం జరిగిన ఫలితంగా, ఆ సెక్షన్‌లో రైళ్ళ రాకపోకలకు ఆటంకం కలిగినదని విజయవాడలోని దక్షిణరైల్వే డివిజనల్ కార్యాలయానికి చేరినవార్తలు తెలియజేస్తున్నవి.

ఈ ప్రమాదం ఫలితంగా 15, 16 నంబర్‌ల గ్రాండ్‌ట్రంక్ ఎక్స్‌ప్రెస్ రైళ్ళలోని ప్రయాణీకులను ప్రమాద స్థలం వద్ద అటునిటు మార్పిడి చేశారని కూడా తెలియవచ్చింది.

నేటి ఉదయం నాలుగు గంటలకు ఇక్కడకు రావలసిన మద్రాసుబోయే గ్రాండ్‌ట్రంక్ ఎక్స్‌ప్రెస్ 12 గంటల లేటుగా వస్తుందని తెలుస్తున్నది. నేటి ఉదయం విజయవాడ నుంచి బయల్దేరిన డీలక్స్ ఎక్స్‌ప్రెస్‌ను ఖాజీపేట నికిందరాబాద్, వాడి మన్మాడ్‌ల మీదుగా మళ్ళించారు.

సూరంపల్లి కేసు విచారణ

తాత్కాలికంగా నిలుపుదలచేస్తూ హైకోర్టు ఉత్తర్వు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 14—గన్నవరం తాలూకా సూరంపల్లి గ్రామంలో గత సెప్టెంబరు నెలలో జరిగిన దొమ్మి, హత్యల తాలూకు కేసు విచారణ విజయవాడలో రెండవ అదనపు మునిసిఫ్ మేజస్ట్రేటు ముందు జరుగుతున్నది.

ఈ సందర్భంలో శ్రీ కె. నారాయణరావు దాఖలుచేసిన దరఖాస్తును పురస్కరించుకుని తాత్కాలికంగా ఈ విచారణను నిలుపుదల చేస్తూ నేడు హైకోర్టు న్యాయమూర్తి శ్రీ అనంతనారాయణ అయ్యార్ స్టే ఆర్డరు ఇచ్చారు

గత సెప్టెంబర్ నెలలో సూరంపల్లి లో పూస్వామికి, కూలీలకు మధ్య నీటి తగాదా ఏర్పడింది. దాని ఫలితంగా పూకామందులు దువాకి ప్రేల్చినట్టును దానివల్ల ముగ్గురు మరణించి నట్టును ఆరోపణవుంది. దానిపై పోలీసులు కేసు పెట్టారు.

హత్యలు, దాడులు ఆరోపిస్తూ పూస్వామిలపైన నారాయణరావుపైన ఒక కేసు, కిమ్యూనిస్టులపై దాడిని ఆరోపిస్తూ మరొక కేసు పెట్టారు.

కమ్యూనిస్టులపై హత్యా ప్రయత్నం నేరం మోపకుండా కేవలం దొమ్మి నిమాత్రమే ఆరోపిస్తూ పోలీసులు కేసు పెట్టారని చెబుతూ నారాయణరావు వేరే ప్రయివేటుగా ఒక ఫిర్యాదు దాఖలు చేశారు

పోలీసులు పెట్టిన కేసులను మేజస్ట్రేటు ముందుగా విచారిస్తే చట్ట సంబంధమైన కొన్ని చిక్కు లేర్పడగలవని అందువల్ల తాను ప్రయివేటుగా అందజేసిన ఫిర్యాదును మొదట విచారించాలని నారాయణరావు కోరారు.

న్యాయమూర్తి ఈ దరఖాస్తును అంగీకరించి మేజస్ట్రేటు విచారణపై తాత్కాలికంగా స్టే ఆర్డరు మంజూరుచేశారు.

ఏప్రిల్ 21 వ తేదీన పూనాలో పెట్రోలియం స్టోరేజి డిపోను ఇండియన్ ఆయిల్ కంపెనీవారు ప్రారంభించనున్నట్టు బొంబాయి వార్త.

కృష్ణాజిల్లాలో ఒకేరోజున రెండు లారీ ప్రమాదాలు

ఒక బాలిక, ఒక యువకుని దుర్మరణం

కానుమోలువద్ద ప్రమాదంలో ఎడ్లజత చావు కూడా

("ఆంధ్రజ్యోతి" విలేకరి) హనుమాన్‌జంక్షన్ ఏప్రిల్ 14— కానుమోలు హరిజన వాడవద్ద నిన్న ఉదయం రెండెడ్లబండిలో లారీ ఢీకొనడం మూలంగా ఒక యువకుడు మరణించాడు. ఆ బండియెడు కూడా చచ్చిపోయాయి. నిన్ననే బందరు-తిరువూరు రోడ్డుపై ఆరుగొలనుకు రెండుమైళ్ల దూరంలో లారీక్రిందపడి ఒక బాలిక మరణించింది.

నిన్న ఉదయం కానుమోలు హరిజనవాడ వద్ద ఒక లారీ రెండెడ్ల బండి ఢీకొనడం మూలంగా బండిపైనవున్న ఒక యువకుడు వెంటనే మరణించాడు. రెండు ఎడ్లు దుర్మరణం చెందినవి.

బందరు-తిరువూరు రోడ్డుపై ఇదేరోజున మరో లారీ ప్రమాదం జరిగింది. ఆరుగొలనుకు రెండుమైళ్ళ దూరంలోగల శివయ్య పాకలవద్ద లారీక్రిందపడి రొమ్మిది సంవత్సరాల బాలిక వెంటనే చనిపోయింది

పై రెండు ప్రమాదాలు ఒకేరోజున జరిగినవి గ్రాండ్‌ట్రంకు రోడ్డుపైన గల ఆంపాపురం గ్రామంవద్ద ఒక లారీ బోల్తాపడింది. వీరవల్లి పోలీసు సబ్‌ఇన్‌స్పెక్టర్ శ్రీ రామారావు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

శ్రీ నరసింహస్వామి ఆలయగోపురం

మంత్రి సుబ్బారెడ్డిచే శంకుస్థాపన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నెల్లూరు, ఏప్రిల్ 14—ఇక్కడకు 40 మైళ్ళ దూరంలోని కొండపైనున్న శ్రీపెంచల నరసింహస్వామి గోపురానికి రాష్ట్ర విద్యుచ్ఛక్తి, నీటిపారుదల శాఖ మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి నిన్న శంకుస్థాపన చేశారు.

నెల్లూరు జిల్లాపరిషత్ ఉపాధ్యక్షులు శ్రీ పి. ఎస్. చంద్రశేఖరరెడ్డి దేవాలయ సత్రపభవనాలకు శంకుస్థాపన చేశారు.

దేవాదాయ, ధర్మాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ శ్రీ డి. నందగోపాల్‌రెడ్డి మంత్రి ప్రభృతులకు స్వాగతం చెబుతూ, దేవాలయం శిథిలావస్థలో వున్నదని తెలియజేశారు. విద్యుచ్ఛక్తిని దేవాలయ ప్రాంతానికి కూడా విస్తరింప జేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

శ్రీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ, గుండవోలు, గోనుపల్లి గ్రామాల మధ్య (ఈ ప్రాంతంలోనే దేవాలయం వున్నది) రెండు సున్నలక్షల రూపాయల వ్యయంతో విద్యుదీకరణ చేయగలరని చెప్పగలరని తెలిపారు.

దేవాలయానికి వచ్చే రోడ్డు హీనస్థితిలో వున్నదని చెప్పగా, ఆ విషయాన్ని సమితి పరిశీలించ గలదని తాను ఆశిస్తున్నానని మంత్రి చెప్పారు.

మంత్రి వెంట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ ఆనం సంజీవరెడ్డి, శాసన సభ్యుడు శ్రీ పి. సిద్ధయ్యనాయుడు, ప్రభృతులు వున్నారు.

శ్రీ నరసింహస్వామి దేవాలయ పునరుద్ధరణ నిమిత్తం, దేవుగోపాలస్వామి, ధర్మరాజులు దేవస్థానాలవారు వరుసగా 30 వేలు, 12 వేల రూపాయలను విరాళంగా ఇచ్చారు

శ్రీశైలం ఆలయ పునరుద్ధరణకు నాలుగు లక్షల రూపాయలను సేకరించినందుకు శ్రీ నందగోపాల్‌రెడ్డిని మంత్రి సుబ్బారెడ్డి అభినందించారు.

శ్రీమతి సదాలక్ష్మి

భద్రాచలం రామాలయ సందర్శన

భద్రాచలం, ఏప్రిల్ 14—శ్రీరామనవమి సందర్భంలో మొన్నసాయంకాలం ఇక్కడకు వచ్చిన దేవాలయ ధర్మాదాయ శాఖ మంత్రిణి శ్రీమతి సదాలక్ష్మికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.

ఆ తర్వాత జరిగిన సభలో మంత్రిణి ప్రసంగిస్తూ తాను ఇదివరకు డిప్యూటీ స్పీకర్‌గా ఉన్నప్పుడు ఒకసారి బడ్జెట్ సమావేశానికి స్పీకర్‌గా ఉండవలసి వచ్చినదని, ఆ సమయంలో ప్రతిరోజూ తాను 101 పార్లు యత్రి జపాన్ని జపించే దానిని, తత్ఫలితంగా శాసనసభ కార్యక్రమాలను తాను విజయవంతంగా నిర్వహించ గలిగ ననీ చెప్పాను.

అంతకుముందు రామాలయోద్ధరణ కమిటీ అధ్యక్షుడు శ్రీ చంద్రమౌళి, కమిషనర్ శ్రీ పైడి లక్ష్మయ్య, శ్రీ టి. జి వరదాచారిగార్లు జరుగుతున్న కార్యక్రమాన్ని గురించి వివరించారు.

నెల్లూరుజిల్లా కాంగ్రెస్ కార్యకర్తల శిక్షణ శిబిరం

నెల్లూరు, ఏప్రిల్ 14-నెల్లూరు కాంగ్రెస్ కార్యకర్తల శిక్షణ శిబిరం మొదటి ఈనెల 21 వ తేదీనుంచి రెండురోజులపాటు ఇక్కడ జరుగుతుంది. శ్రీ జి. సి. కొండయ్య అధ్యక్షత నడచే ఈ శిబిరానికి శ్రీ అనం సంజీవరెడ్డి ప్రారంభోత్సవం చేస్తారు. వివరాలు కావలసినవారు నవయుగం ప్రెస్‌లో ఆడిగి తెలుసుకొన వచ్చును.

శ్రీరామనవమి ఉత్సవంలో "సతీసక్కుబాయి" నాటకం

విజయవాడ, ఏప్రిల్ 14—శ్రీరామనవమి ఉత్సవాల సందర్భంగా విజయవాడ మిషనరీ మర్చంట్సు అసోసియేషన్‌వారి ఆధ్వర్యాన శ్రీకృష్ణవిలాస నాట్యమండలి (విజయవాడ) వారు "సతీసక్కుబాయి" అను పౌరాణిక నాటకాన్ని ప్రదర్శించారు.

ఇందులో సక్కుబాయిగా శ్రీ బి. సుబ్రహ్మణ్యశాస్త్రి, అత్తగా శ్రీ ఎనుమర్తి లక్ష్మీనారాయణగార్లు నటించారు.

ఈ నాటకం చక్కగా ప్రదర్శించబడి అందరిమన్ననలను పొందింది.

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd. Vijayawada-2. Editor: Narla Venkateswara Rao.